ప్రతిపక్షం
www.prathipaksham.in

మంగళవారం 02.12.2025 | Published from: Hyderabad | సంపుటి: 18 సంచిక: 252 పేజీలు:12 వెల రూ. 5/-

@prathipaksham | prathipaksham tv telugu


ఫిట్‌నెస్ టెస్టుకు శుభ్‌మన్ గిల్ 12





ప్రతీ పేదవాడికి విద్య అందించాలని విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చామని, ప్రతీ నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తున్నామని సీఎం తెలిపారు పార్టీల గురించి ఆలోచన చేయలేదని, జెండాలు ఎజెండాలు చూడలేదని, పాలమూరు అభివృద్ధి లక్ష్యంగా జిల్లాలో 14 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తున్నామని తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలోనూ, ప్రత్యేక తెలంగాణలోనూ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నిర్లక్ష్యానికి గురైందని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ హయాంలో పట్టించుకోలేదని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పాలనలో జిల్లాకు తీరని అన్యాయం చేశారని ధ్వజమెత్తారు.

పాలమూరు ప్రేమిస్తే ప్రాణమిస్తది

మోసం చేస్తే పాతాళానికి తొక్కుతది

- ఇక్కడి ప్రజలు మరోసారి నిరూపించారు
- 12 మంది ఎమ్మెల్యేలను ఇచ్చి ఆశీర్వదించారు
- మీ ఆశీర్వాదంతో సీఎంగా మీ ముందు నిలబడ్డా
- ఊరు కాకపోయినా కేసీఆర్ ను ఆదరించిన గడ్డ
- పదేండ్లలో సీఎంగా ఉండి చేసిందేమీ లేదు
- ప్రజా ప్రభుత్వం వచ్చాక అభివృద్ధి వేగవంతం
- పంచాయతీలలో ప్రభుత్వ వ్యతిరేకులను గెలిపించొద్దు
- ప్రభుత్వానికి అండగా ఉండే వారిని గెలిపించండి
- పాలమూరు బిడ్డగా అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా
- ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు అడుగులు వేస్తున్నాం
- నారాయణపేట సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

నారాయణపేట నుంచి
ప్రతిపక్షం ప్రత్యేక ప్రతినిధి

డిసెంబర్ 1: 'పాలమూరు గడ్డ ప్రేమిస్తే ప్రాణమిస్తుంది, మోసం చేస్తే పాతాళానికి తొక్కుతుంది' అని జిల్లా ప్రజలు నిరూపించారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. 'జిల్లాలో 12 మంది ఎమ్మెల్యేలను అందించి నిండు మనసుతో ఆశీర్వదించారని, మీ ఆశీర్వాదంతో తెలంగాణ రాష్ట్రానికి రెండో ముఖ్యమంత్రిగా మీ బిడ్డ మీ ముందు నిలిచాడని తెలిపారు. ఆనాడు పాలమూరులో ఊరు లేకపోయినా కెసీఆర్ ను ఈ గడ్డ ఆదరించిందని, కానీ, పదేండ్లు ముఖ్యమంత్రిగా ఉండి సంగం బండను పగలగొట్టేందుకు రూ. 12 కోట్లు కూడా ఇవ్వలేదంటూ ధ్వజమెత్తారు. పాలమూరు ప్రాజెక్టులను పూర్తి చేయలేదన్నారు. నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణ కేంద్రంలో సోమవారం నాడు నిర్వహించిన ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడారు. పదేండ్లలో 'నారాయణపేట్ - కొడంగల్' ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేయాలనే ఆలోచన కూడా లేదని విమర్శించారు. 'గత పాలకుల నిర్లక్ష్యానికి బలైన మక్తల్ నుంచి ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని

..:: మిగతా 2లో

రసకందాయంలో 'స్థానికం'

క్రమక్రమంగా వేడెక్కిన పల్లెలు



- ఏకగ్రీవం చేస్తే గ్రామానికి రూ.50 లక్షలు
- దేవాలయాలకు విరాళాల ప్రకటన
- యువతను అకర్షించేందుకు ప్రయత్నాలు
- ఖర్చు ఎంతైనా పోటీకి 'సై' అంటున్న 'యువత'
- బరిలో దిగడానికి కొత్త అభ్యర్థుల ఉత్సాహం
- ప్రధాన పార్టీల ఆశీర్వాదం కోసం పోటాపోటీ
- స్వతంత్రంగానైనా పోటీకి సిద్ధమని సవాల్
- ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కాంగ్రెస్, బీఆర్ఎస్ బీజేపీ

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో

హైదరాబాద్, డిసెంబర్ 1: స్థానిక ఎన్నికలకు గడువు సమీపిస్తున్న కొద్దీ గ్రామాలలో రాజకీయాలు రసవత్తరంగా మారుతున్నాయి. ఇప్పటికే మొదటి దఫా నామినేషన్ల గడువు ముగిసి అభ్యర్థులు జోరుగా ప్రచారంలో పాల్గొంటున్నారు. యువతరం నుంచి పోటీ చేసే అభ్యర్థులు తాము దేనికైనా రెడీ అంటూ సామాజిక మాధ్యమాల ద్వారా

..:: మిగతా 2లో



నాణ్యతా ప్రమాణాలు పాటించండి

- నిర్దేశిత సమయంలో పనులు పూర్తి చేయండి
- డిసెంబర్ 30 వరకు అంతా సిద్ధం కావాలి
- ఆచార, సంప్రదాయాలను పాటించాలి
- 'మేడారం' సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో

హైదరాబాద్, డిసెంబర్ 1: మేడారం అభివృద్ధి పనులలో నాణ్యతాప్రమాణాలు పాటించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అధికారులు, ఇంజినీర్లు క్షేత్ర స్థాయిలో ఉండి పనులను ప్రత్యక్షంగా పర్యవేక్షించాలని, ఏ మాత్రం పొరపాట్లు దొర్లినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మేడారం అభివృద్ధి పనుల మీద సోమవారం ఆయన తన నివాసంలో సమీక్ష నిర్వహించారు. రాతి పనులు, రహదారులు, విద్యుత్ స్తంభాల ఏర్పాటు, గద్దెల చుట్టూరా భక్తుల రాకపోకలకు సంబంధించిన మార్గాలు, భక్తులు వేచి చూసే ప్రదేశాలు ఇలా ప్రతి ఒక్క అంశంపైనా ముఖ్యమంత్రి అధికారులకు సూచనలు చేశారు. పనులు సాగుతున్న తీరు గురించి పవర్ పాయింట్

..:: మిగతా 2లో



బీజేపీకి బీసీల మీద ప్రేమ లేదు

- 42 శాతం కోటాకు సహకరించడం లేదు
- ప్రజా ప్రభుత్వం మాత్రం చిత్తశుద్ధితో ఉంది
- పార్లమెంట్ సమావేశాలలో లేవనెత్తుతాం
- సీఎం రేవంత్ రెడ్డి ఎంపీలకు సూచించారు
- కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి
- గ్రామాలను పెద్ద ఎత్తున అభివృద్ధి చేసుకుందాం

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో

హైదరాబాద్, డిసెంబర్ 1 : బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలన్న ప్రేమ దేశాన్ని పరిపాలిస్తున్న బీజేపీకీ లేదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం సాయంత్రం ఆయన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కులగణన చేపడతామని రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు దేశంలో ఎక్కడా లేని విధంగా సర్వే నిర్వహించామన్నారు అసెంబ్లీలో బిల్లు పెట్టి ఏకగ్రీవంగా ఆమోదించి గవర్నర్ కు

..:: మిగతా 2లో



'ఈశ్వరీబాయి' అవార్డుతో బాధ్యత పెరిగింది

- ఆమె చూపిన మార్గం సమాజానికి ఆదర్శం
- మాలాంటివారికి రాజ్యాంగమే సర్వస్వం
- 'ఈశ్వరీబాయి' జయంతి సభలో మంత్రి సీతక్క
- సీతక్కకు అవార్డును అందజేసిన స్పీకర్ ప్రసాద్ కుమార్

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో

హైదరాబాద్, డిసెంబర్ 1: ప్రముఖ సంఘసేవకురాలు, మాజీ ఎమ్మెల్యే ఈశ్వరీబాయి 107వ జయంతిని సోమవారం నాడు రవీంద్రభారతిలో తెలంగాణ భాషా-సాంస్కృతిక శాఖ, ఈశ్వరీబాయి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా సాధికారత, గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్

..:: మిగతా 2లో

కాంగ్రెస్ థర్మల్ స్కాం వల్ల 25 ఏళ్లకు ₹82 వేల కోట్ల భారం

కొత్త థర్మల్ పవర్ ప్లాంట్ల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం భారీ అవినీతి పథకం నడుపుతోందని, ఎన్టీపీసీ తక్కువ ధరకే విద్యుత్తు ఇవ్వగలిగితేనూ ఆ ప్రాజెక్టులను వదిలేసి ప్రజలపై అదనంగా ₹82 వేల కోట్ల భారం మోపే నిర్ణయాలు తీసుకుంటోందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు.



..:: 2లో



శ్రీలంకకు భారత్ భారీ సాయం

ఇటీవల సంభవించిన దిత్వా తుఫాన్ కారణంగా భారీగా ఆస్తి, ప్రాణ నష్టం చవిచూసిన శ్రీలంకకు భారత ప్రభుత్వం ఆపన్నహస్తం అందిస్తోంది. ఇప్పటికే సహాయక బృందాలను పంపిన భారత్ పొరుగు దేశానికి మరింత సాయం చేసేందుకు సిద్ధమైంది.

11



మరో కేసులో షేక్ హసీనాకు ఐదేళ్ల జైలు

బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాకు మరో అవినీతి కేసులో ఎదురుదెబ్బ తగిలింది. పూర్బాచల్ న్యూ టౌన్ ప్రాజెక్టు భూముల కేటాయింపులో అక్రమాలకు పాల్పడ్డారన్న ఆరోపణలపై ఢాకాలోని ప్రత్యేక కోర్టు ఆమెకు ఐదేళ్ల జైలు శిక్ష విధించింది.

11



రైతులను నిందించడం సరికాదు

ఢిల్లీతో పాటు పరిసర ప్రాంతాల్లో వాయు కాలుష్యం తీవ్రస్థాయిలో ఉంటోంది. ఈ నేపథ్యంలో సోమవారం ఢిల్లీ వాయు కాలుష్యంపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఈ సందర్భంగా సర్వోన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది.

11



సమస్యలపై చర్చ కోరితే డ్రామా అంటారా?

చట్టసభల్లో డ్రామాలు ఆడవద్దని, టిప్స్ ఇస్తానని ప్రధాని నరేంద్ర మోదీ విసిరిన వ్యంగ్యాస్త్రాలపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకాగాంధీ వాద్రా స్పందించారు. తీవ్రమైన అంశాలను లేవనెత్తడం డ్రామా ఎలా అవుతుందని ఆమె ప్రశ్నించారు.

11

రాజకీయం

ప్రభుత్వ నిర్ణయాలను గుడ్డిగా వ్యతిరేకించడమే బీజేపీ పని

- మంత్రి శ్రీధర్ బాబు మండిపాటు



ప్రతిపక్షం, స్టేట్‌బ్యూరో, హైదరాబాద్, డిసెంబర్ 1 : ప్రభుత్వ నిర్ణయాలను గుడ్డిగా వ్యతిరేకించడమే బీజేపీ పనిగా పెట్టుకుందని మంత్రి శ్రీధర్‌బాబు ఆరోపించారు. 2022లో బీఆర్ఎస్ ప్రభుత్వం లీజ్ లాండ్ ను ఫ్రీ హోల్డ్ చేస్తే బీజేపీ ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నించారు. బీజేపీ, బీఆర్ఎస్ కలసి ఆడుతున్న నాటకం అంటూ ఆయన మండిపడ్డారు. ఢిల్లీలో కాలుష్యం పెరిగి పాఠశాలలకు సెలవులు ఇస్తున్న పరిస్థితి వచ్చిందని, ఢిల్లీ పరిస్థితి హైదరాబాద్ కు రావొద్దనే మా ప్రయత్నం అని తెలిపారు. ఢిల్లీ కాలుష్య పరిస్థితి హైదరాబాద్ లో రావాలని బీజేపీ, బీఆర్ఎస్ కోరుకుంటున్నాయంటూ ఆరోపించారు. హిల్ట్ పాలసీ జీవో సొంత భూముల పై కన్జర్వేషన్ ఫీజు విధించామని తెలిపారు. ప్రభుత్వ భూములను దారాదత్తం చేసిందే బీఆర్ఎస్ అని తెలిపారు. నిరూపయోగంగా ఉన్న పరిశ్రమల భూములను ఉపయోగంలోకి తెచ్చే ప్రయత్నం చేస్తున్నాని వివరించారు. సిరీస్ అనే ఫార్మా కంపెనీ కి సంబంధించిన వంద ఎకరాల ల్యాండ్ ను బీఆర్ఎస్ ప్రభుత్వం కన్జర్వేషన్ చేసిందని తెలిపారు. అప్పుడు బీఆర్ఎస్‌కు నిబంధనలు గుర్తుకురాలేదా? అని ప్రశ్నించారు. బిఆర్ఎస్ తెచ్చిన గ్రిడ్ పాలసీ లో 30% ఎస్ ఆర్వో పెడితే పరిశ్రమలు ముందుకు రాలేదన్నారు. అందుకే మేము ఒక అడుగు ముందుకు వేసి ప్రయత్నం చేస్తున్నామన్నారు. ప్రభుత్వ భూముల విషయంలో ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకోలేదని తెలిపారు. ఇండస్ట్రీల వద్ద ఉన్న భూముల గురించే పాలసీ రూపొందించామని, మా ప్రభుత్వం తెచ్చిన పాలసీ పై నాచారం ఇండస్ట్రియల్ అసోసియేషన్ మద్దతు తెలిపిందని తెలిపారు. ఎన్నికలు గ్రామీణ ప్రాంతాల్లో జరుగుతున్నాయని, పట్టణాల్లో కాదని, ఎన్నికల కోడ్ లేని దగ్గర అభివృద్ధి కార్యక్రమాలు చేస్తే తప్పేంటిఅని ప్రశ్నించారు. హరీష్‌రావు రూల్స్ తెలిసే విమర్శలు చేస్తున్నారని శ్రీధర్‌బాబు మండిపడ్డారు.

పాలమూరు ప్రేమిస్తే ప్రాణమిస్తది

మొదటిపేజీ తరువాయి



అన్నారు. ప్రజా ప్రభుత్వంలో పాలమూరు ప్రాజెక్టులు పూర్తి చేసుకునేందుకు అడుగులు వేస్తున్నామని తెలిపారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే పనులు మొదలు పెట్టాలని ప్రయత్నిస్తే కోర్టులో కేసులు వేసి బీఆర్ఎస్ యేడాదిన్నర పనులు జరగకుండా ఆపిందని ఆరోపించారు. ఏ రైతుకు నష్టం జరగవద్దని మంత్రి వాకిటి శ్రీహరి ఎకరానికి రూ. 20 లక్షలు ఇచ్చి 96 శాతం రైతులను ఒప్పించి భూసేకరణ చేశామన్నారు. ఇది తన జీవితంలో చాలా సంతోషకరమైన విషయమని, 'రెండు సంవత్సరాలలో ఈ ప్రాజెక్టును పూర్తి చేస్తాం,. ఈ ప్రాజెక్టుకు ఎవరైనా అడ్డుపడితే ఊరుకోం' అని సీఎం రేవంత్‌రెడ్డి హెచ్చరించారు.

ప్రతీ పేదవాడికి విద్య అందించాలని

ప్రతీ పేదవాడికి విద్య అందించాలని విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చామని, ప్రతీ నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తున్నామని సీఎం తెలిపారు పార్టీల గురించి ఆలోచన చేయలేదని, జెండాలు ఎజెండాలు చూడలేదని, పాలమూరు అభివృద్ధి లక్ష్యంగా జిల్లాలో 14 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తున్నామని తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలోనూ, ప్రత్యేక తెలంగాణలోనూ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నిర్లక్ష్యానికి గురైందని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ హయాంలో పట్టించుకోలేదని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పాలనలో జిల్లాకు తీరని అన్యాయం చేశారని ధ్వజమెత్తారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తే, ఆటోడ్రైవర్లను మాజీ మంత్రి కేటీఆర్ అండ్ కో రెచ్చగొట్టి తమ మీదకు పంపుతున్నారని ధ్వజమెత్తారు. తమ ప్రభుత్వంలో పేదలకు కూడా సన్నబియ్యం ఇస్తున్నామని గుర్తుచేశారు. మహిళలను వ్యాపార వేత్తలుగా మార్చేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు. దేశానికి, రాష్ట్రానికి పాలమూరును ఆదర్శంగా మారుస్తామన్నారు. ఎన్ని నిధులు కావాలన్నా ఇచ్చేందుకు సిద్ధమని చెప్పారు. తమ ప్రభుత్వంలో ఇరిగేషన్‌తో పాటు ఎడ్యుకేషన్‌కు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ప్రతి పేద బిడ్డకు చదువు అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అన్ని నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా స్కూళ్లు ప్రారంభించామని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు.

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

నారాయణపేట, వనపర్తి జిల్లాల పర్యటనలో భాగంగా ముందుగా మక్తల్‌లో రూ.200 కోట్లతో నిర్మించే ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి సీఎం శంకుస్థాపన చేశారు. మక్తల్ నారాయణపేట మధ్య నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణానికి, మక్తల్‌లో క్రీడాభవనం, ఇతర అభివృద్ధి పనులకు మంత్రులతో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. వనపర్తి జిల్లాలో రూ.151.92 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు, జూరాల దిగువన రూ.121.92 కోట్లతో హైలెవెల్ వంతెన నిర్మాణానికి, ఆత్మకూరు మున్సిపాలిటీలో 50 పడకల ఆస్పత్రి నిర్మాణానికి కూడా ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమాలలో మంత్రులు రాజనర్సింహా, వాకిటి శ్రీహరి, జూపల్లి కృష్ణారావు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎమ్మెల్యేలు వీర్లపల్లి శంకర్, అనిరుధ్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, యెన్నం శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కొత్తకోట సీతా దయాకర్ రెడ్డి, కార్పొరేషన్ చైర్మన్‌లు ఒబెదుల్లా కొత్వాల్, ఇంద్రసేనారెడ్డి, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

'ఈశ్వరీబాయి' అవార్డుతో బాధ్యత పెరిగింది

మొదటిపేజీ తరువాయి

రంగాలలో విశిష్ట సేవలందించిన మంత్రి సీతక్కకు 'ఈశ్వరీబాయి మెమోరియల్ అవార్డును స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చేతుల మీదుగా ప్రదానం చేశారు. అవార్డుతోపాటు శాలువా తో మంత్రి సీతక్కను ఘనంగా సన్మానించారు. వేడుకలకు మంత్రి వివేక్, మాజీ మంత్రి గీతా రెడ్డి, కంటోన్మెంట్ ఎమ్మెల్యే గణేష్, టీజీఐఐసీ చైర్పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, సంగీత నాట్య అకాడమీ అధ్యక్షురాలు అలేఖ్య పుంజాల, కార్పొరేటర్ విజయ రెడ్డి తదితరులు హాజరయ్యారు. అవార్డు స్వీకరించిన అనంతరం సభలో మంత్రి సీతక్క మాట్లాడుతూ ఈశ్వరీబాయి అవార్డు తనకు ఇవ్వడం ద్వారా మరింత బాధ్యతను అప్పగించినట్టే అని చెప్పారు. ఈ అవార్డు తన పని తీరు మరింత మెరుగుపర్చడానికి ప్రేరణ ఇస్తుందన్నారు. ఈశ్వరీబాయి చూపిన మార్గం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని, వాటిని కొనసాగించడమే నిజమైన నివాళి అని అన్నారు. 'ఈ దేశానికి నాలెడ్జ్ ఇచ్చిన అంబేడ్కర్ ఉన్నందువల్లే మాలాంటి వారం చట్టసభలలో అడుగు పెట్టగలిగాం. రాజ్యాంగమే మాకు వరం. రాజ్యాంగం వల్లే మేము ఎమ్మెల్యేలు, మంత్రులు అయ్యాం. అంబేడ్కర్ చూపిన మార్గంలో ఈశ్వరీబాయి నడిచినట్లే, మేము కూడా ప్రజల కోసం అదే నిబద్ధతతో పనిచేస్తాము' అని తెలిపారు. ఆదివాసీ గుడాల నుంచి వచ్చిన మాలాంటి వారికి రాజ్యాంగం ఇచ్చిన అవకాశాన్ని సంరక్షించడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు.

ఆమె చేసిన సేవలు సమాజానికి ఆదర్శం

సభకు అధ్యక్షత వహించిన మాజీ మంత్రి గీతారెడ్డి మాట్లాడుతూ ఈశ్వరీబాయి జీవితాన్ని స్మరించుకున్నారు. ఆమె చేసిన సేవలు నేటికీ సమాజానికి ప్రేరణనిస్తాయన్నారు. ఆమె చూపిన మార్గంలోనే ట్రస్ట్ సేవా కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ ఈశ్వరీబాయి ధైర్యానికి ప్రతిరూపమని చెప్పారు. తాను చెప్పాలనుకున్న విషయాలను సూటిగా, నిర్భయంగా చెప్పిన నాయకురాలిగా ఆమె నిలిచిపోయారని పేర్కొన్నారు. కాగా, మహిళలు రాజకీయ రంగంలోకి రావడానికి ఈశ్వరి బాయి గొప్ప ప్రేరణగా నిలిచారని, దళితుల-మహిళల ఉద్ధరణ కోసం ఆమె తన జీవితాన్నిధారపోశారని అన్నారు. గతంలో ఈశ్వరీబాయి ఫైర్ బ్రాండ్ నాయకురాలైతే నేడు అదే ధైర్యాన్ని సీతక్క ముందుకు తీసుకెళ్తున్నారని మంత్రి వివేక్,అన్నారు. గీతారెడ్డి సమాజానికి అందిస్తున్న సేవలు, ఆమె రాజకీయ జీవితంలో ఉన్ననిష్కళంకతను ఆయన ప్రత్యేకంగా కొనియాడారు.

నాణ్యతా ప్రమాణాలు పాటించండి

మొదటిపేజీ తరువాయి

ప్రజంటేషన్‌ను తిలకించిన ముఖ్యమంత్రి పలు ప్రాంతాలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించారు. ఆర్ అండ్ బీ, విద్యుత్ శాఖ, దేవాదాయ శాఖ, అటవీ శాఖ, స్థపతి శివనాగిరెడ్డి సమన్వయంతో సాగాలని సూచించారు. అభివృద్ధి పనులలో ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలు, ఆచారాలకు పెద్ద పీట వేయాలని సీఎం తెలిపారు. నిర్దేశిత సమయంలోనే అభివృద్ధి పనులు పూర్తి కావాలని ఆదేశించారు. సమీక్షలో దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర షెడ్యూల్ కులాల అభివృద్ధి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎం ముఖ్య కార్యదర్శి కేఎస్. శ్రీనివాసరాజు, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, దేవాదాయ శాఖ కమిషనర్ హరీష్, ఆర్ అండ్ బీ ఈఎన్సీ మోహన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీకి బీసీల మీద ప్రేమ లేదు

మొదటిపేజీ తరువాయి

పంపామని, బిల్లు అక్కడి నుంచి ఢిల్లీకి వెళ్లి, రాష్ట్రపతి దగ్గర ఆగిపోయిందని తెలిపారు. బిల్లును ఆమోదింపచేయాలని పీసీసీ అధ్యక్షుడు మహేశ్ గౌడ్ ఆధ్వర్యంలో ఢిల్లీకి వెళ్లి ధర్నా చేశామని, ప్రధానమంత్రిని కలిసి విజ్ఞప్తి చేసే ప్రయత్నం చేశామని వివరించారు. ఎన్నికలు నిర్వహించాలని కోర్టులు ఆదేశిస్తుండడంతో గ్రామ పంచాయతీ ఎన్నికలకు వెళ్లామన్నారు. బలహీన వర్గాలకు పార్టీపరంగా కావలసిన అన్ని ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. పార్లమెంటు సమావేశాలలో బీసీ రిజర్వేషన్ బిల్లును లేవనెత్తాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంపీలందరికీ విజ్ఞప్తి చేశారని తెలిపారు. ఏం చేయకుండానే అన్నీ చేశామని మాటలు తప్ప బీఆర్ఎస్ నేతలు చేసింది ఏమీ లేదని అన్నారు, దేశంలో ఎక్కడా లేని పూర్తిస్థాయి ఎర్త్ సైన్స్ వర్సిటీని కొత్తగూడెంలో మంగళవారం సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించబోతున్నామన్నారు. ఆర్థిక సంస్కరణలతో ఈ దేశాన్ని ప్రపంచ పటంలో ముందుంచిన కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పేరిట యూనివర్సిటీని నెలకొల్పామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం తలెత్తుకొని నిలబడేలా రూపొందించిన విజన్ డాక్యుమెంట్ చూసేందుకు ఈనెల 10 నుంచి 13 వరకు పెద్ద ఎత్తున రాష్ట్ర ప్రజలు వచ్చి పాలుపంచుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కూడా

'పది సంవత్సరాలపాటు పరిపాలించిన బీఆర్ఎస్ నేతలు రాష్ట్రంలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కూడా ఇవ్వలేదు, పేదలు ఇల్లు అని అరిచి గీ పెట్టినా పట్టించుకోలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఒక్కో ఇంటికి ఐదు లక్షల చొప్పున ఖర్చు చేసి ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తున్నామని' తెలిపారు. మొదటి సంవత్సరం నియోజకవర్గానికి 3500 ఇళ్ల చొప్పున, రాష్ట్రవ్యాప్తంగా 22 వేల కోట్లు ఖర్చు చేసి నాలుగున్నర లక్షల ఇండ్లు నిర్మిస్తున్నామని వివరించారు. ఐదు లక్షలతో ఇల్లు నిర్మించడం ఇతర పాలకులతో సాధ్యం కాదని, కేవలం కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండబట్టే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం జరుగుతుందని అన్నారు. రాష్ట్రంలో 93 లక్షల కుటుంబాలకు సన్న బియ్యం ఇస్తున్నాం దేశంలోనే ఈ పథకం ఎక్కడ అమలు కావడం లేదు, ప్రతినెలా ఒక్కో మనిషికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం హిందూ గాను ప్రభుత్వ ఖజానాపై 13,500 కోట్ల భారం పడుతుంది అయినా పేదల కోసం ప్రజా ప్రభుత్వం వెనక్కి తగ్గదు అని తెలిపారు.



బీసీ జనసేన దూసుకుపోవాలి

- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

ప్రతిపక్షం, షాద్‌నగర్, డిసెంబర్ 1 : జనాల్లోకి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి బీసీ జనసేన అంకిత భావంతో దూసుకుపోవాలని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ పిలుపునిచ్చారు. సోమవారం షాద్ నగర్ లో బీసీ జనసేన జాతీయ అధ్యక్షులు కత్తి చంద్రశేఖర ఆధ్వర్యంలో సంఘం నాయకులు పెద్ద ఎత్తున స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తదితరులను కలుసుకొని నూతన సంఘం ఏర్పాటు ఆవశ్యకతను వారికి వివరించారు. ఆర్ కృష్ణయ్య ఉద్యమ ప్రస్థానానికి సంబంధించిన 'ఉద్యమ ఉజ్వల' పుస్తకాన్ని ఎమ్మెల్యేకు అందజేశారు. ఈ సందర్భంగా బీసీ జనసేన జాతీయ అధ్యక్షులు కత్తి చంద్రశేఖర అప్ప సంఘం ప్రధాన నాయకులు జక్కుల జలజ భాగ్యలక్ష్మి గౌడ్, స్రవంతి, రాజ్, మేకల వెంకటేష్, చందులాల్, జమాల్పూర్, గడ్డమీద రమేష్, పుష్పమ్మ, అరుణ, రాములు గౌడ్ భావన శివ తదితరులు ఎమ్మెల్యేలు ఘనంగా సన్మానించారు. అనంతరం వారిని ఉద్దేశించి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ బీసీ జనసేన బీసీలకు అండగా నిలబడాలని, ఆర్థిక సామాజిక ఉపాధి న్యాయ రంగాలలో వారికి చేదోడు వాదోడుగా నిలవాలని ఎమ్మెల్యే సూచించారు. బీసీ జనసేన ఏర్పాటు ఆవశ్యకత ఎంతో ఉందని జనసేనకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళల అందిస్తానని అన్నారు. త్వరలోనే బీసీ జనసేనతో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఓ సమావేశాన్ని ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తన అనుచరులకు ఆదేశించారు. బీసీల ఆత్మగౌరవం కోసం అభ్యున్నతి కోసం పనిచేస్తున్న జనసేన నాయకులతో కలిసి తాను కూడా పనిచేసేందుకు ఆయన సుముఖత వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పలువురు జన సేన నాయకులను అదేవిధంగా మహిళ నాయకురాలను ఆయన శాలువాలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీసీ నేతలతో పాటు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్, రఘునాయక్, మహమ్మద్ ఇబ్రహీం, ముబారక్ అలీఖాన్, రాజు నాయక్ తదితరులు ఉన్నారు.

రసకందాయంలో 'స్థానికం'

మొదటిపేజీ తరువాయి

ప్రత్యర్థులకు సవాల్ విసురుతున్నారు. తమ గెలుపు కోసం గ్రామంలో పరిస్థితుల ఆధారంగా, ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్తున్నారు. ఓటర్లను సంప్రదిస్తూ మద్దతు కూడగట్టుకునేందుకు శ్రమిస్తున్నారు. ఒక్క అవకాశమిస్తే గ్రామ సమస్యలను పరిష్కరించి, అభివృద్ధి చేసి చూపిస్తామంటున్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్, కొత్తూరు, నందిగామ, ఫరూఖ్ నగర్ మండలంతో పాటు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం, రాజేంద్రనగర్, చేవెళ్ల, మొయినాబాద్, శంకర్ పల్లి, ఉమ్మడి సంగారెడ్డి జిల్లా పలు మండలాలలో రియల్ ఎస్టేట్, పరిశ్రమలు, ఇతర వ్యాపారాలు జోరుగా సాగుతున్నాయి. దీంతో అక్కడ ఎక్కువ మంది ప్రజలు తమకూ అవకాశమిస్తే గ్రామాభివృద్ధికి పాటుపాడతామని కోరుతున్నారు. ఇలా అక్కడ ఎక్కువ మంది అభ్యర్థులు పోటీలో పాల్గొనే అవకాశం ఉంది. దీని వల్ల ఒకే పార్టీలో ఆశావహుల సంఖ్య గణనీయంగా పెరిగింది. ఇలా ఎక్కువ మంది ఉన్నచోట ఉత్కంఠ భరితంగా మారుతోంది. అందరూ జనాలలోకి వెళ్తున్నా, చివరికి అధిష్ఠానం ఇచ్చే ఆదేశాలు ఎలా ఉంటాయోనని ఆందోళన చెందుతున్నారు.

ఎలాగైనా గెలవాలని

జనరల్ కేటగిరీలో ఎక్కువ మంది పోటీలో నిలిచే అవకాశం ఉంది. రిజర్వేషన్ ఆధారంగా అవకాశం లేని వారు, వారి మాతృమూర్తులను బరిలో దింపుతున్నారు. ఎలాగైనా పోటీ చేసి గెలిచి తీరాలనే కాంక్షతో అన్ని అవకాశాలను విన్నియోగించుకుని తమకూ ఓ అవకాశమివ్వాలని ప్రజలను కోరుతున్నారు. గ్రామాలలో స్థానిక ఎన్నికల సమయంలో సామాజిక వర్గాలు కీలక పాత్ర పోషిస్తాయి. వీటి మద్దతును కూడగట్టుకునేందుకు పలువురు అభ్యర్థులు వ్యూహాలు రచిస్తున్నారు. తమను గెలిపిస్తే, దేవాలయాలకు లక్షలలో విరాళాలిస్తామని బాహాటంగానే ప్రకటిస్తున్నారు. వార్డు సభ్యులు కూడా ఎంత ఖర్చయినా వెచ్చిస్తామని, ఒక్కో ఓటుకు రూ. ఐదు వేలు అయినా ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. పోటీలో యువత ఉండి కూడా, వారూ ఓటుకు రూ. ఐదు వేలు ఇస్తామని ప్రకటించడం చర్చనీయాంశంగా మారుతోంది. ఏకగ్రీవంగా ఎన్నుకుంటే, గ్రామానికి రూ. 50 లక్షలు, యువకులను ఆకట్టుకునేలా క్రీడాభివృద్ధికి మరో రూ ఐదు లక్షలు ఇస్తామని చెబుతున్నారు. పలువురు ఈ విషయాలను సోషల్ మీడియాలో ప్రకటనల ద్వారా తెలియజేస్తూ వారికి ఒక్క అవకాశం ఇవ్వాలని కోరడం గమనార్హం!

అధికార పార్టీనుంచే ఎక్కువగా

ఈ ఎన్నికలు పార్టీలకతీతంగా జరిగేవే అయినా కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ వీటిని ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి. ఇప్పటికే తమ అభ్యర్థులను ఖరారు చేసి, ప్రచారంలోనూ పాల్గొంటున్నాయి. తమ పార్టీలో రిజర్వేషన్ అభ్యర్థులు లేని పక్షంలో ఇతర పార్టీల నుంచి ఆహ్వానించి మరీ పోటీలో నిలిపేందుకు మరీ ప్రణాళికలు రూపొందిస్తున్నాయి. ఈ ఎన్నికలలో అధికార పార్టీ నుంచి సగటున సుమారు ఆరుగురు పోటీపడుతున్నారు. టికెట్టు దక్కకపోతే, స్వతంత్రంగానైనా పోటీచేస్తామంటున్నారు. మాజీ సర్పంచులు పోటీకి దూరంగా ఉన్నారు. కానీ, మాజీ ప్రజాప్రతినిధులు, యువకులు, కొత్తవారు బరిలో నిలిచేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు. యువ అభ్యర్థులు సామాజిక మాధ్యమాల ద్వారా తమదైన శైలిలో ప్రచారం చేస్తూ ముందుకెళ్తున్నారు. ఇప్పటికే గ్రామాన్ని పాలించిన ప్రతినిధులు ఊరిలో చేసిన అభివృద్ధి పనులను గుర్తుచేస్తూ ప్రజలలోకి వెళ్తున్నారు.





మెడికో పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ ఎన్నిక

- అధ్యక్షుడిగా సత్యనారాయణ చారి, ప్రధాన కార్యదర్శిగా బీరెల్లి కమలాకర్‌రావు

ప్రతిపక్షం, స్టేట్‌బ్యూరో, హైదరాబాద్ : వైద్య విద్యార్థుల హక్కుల పరిరక్షణ, కళాశాలల్లో ర్యాగింగ్ నివారణే ప్రధాన అజెండాగా 'తెలంగాణ రాష్ట్ర మెడికో పేరెంట్స్ అసోసియేషన్' నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సోమవారం నాగోల్‌లోని పల్లవి ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన రాష్ట్రస్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగామెడికో పేరెంట్స్ అసోసియేషన్ కొత్త కమిటీని ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షుడిగా మల్లోజు సత్యనారాయణ చారి, ప్రధాన కార్యదర్శిగా బీరెల్లి కమలాకర్ రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాష్ట్ర ఉపాధ్యక్షులుగా పొడిశెట్టి రమేష్‌కుమార్, బొడ్డుపల్లి అంజయ్య, సుజాత, సంయుక్త కార్యదర్శులుగా టి. రత్న ప్రసాద్, గునుగుంట్ల శ్రీనివాస్ గౌడ్, నాగేందర్, యాదగిరి ఎన్నికయ్యారు. కోశాధికారిగా రవికుమార్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా కె. శ్రీధర్ రావు, ప్రచార కార్యదర్శిగా కె. వెంకట్రావు, కార్యదర్శిగా గడ్డం స్వప్న ఎన్నికయ్యారు. ముఖ్య సలహాదారులుగా జైపాల్ లాండే, పి. శ్రీనివాస రావు, న్యాయ సలహాదారుగా చెష్టి, ఈసీ సభ్యులుగా రవీందర్ రెడ్డి, నరహరి, దయానంద్, రవికుమార్ తదితరులను ఎన్నుకున్నారు.

కాంగ్రెస్ థర్మల్ స్కాం వల్ల 25 ఏళ్లకు ₹82 వేల కోట్ల భారం

- మాజీ మంత్రి హరీశ్ రావు ఫైర్



ప్రతిపక్షం స్టేట్ బ్యూరో, హైదరాబాద్, డిసెంబర్ 1: కొత్త థర్మల్ పవర్ ప్లాంట్ల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం భారీ అవినీతి పథకం నడుపుతోందని, ఎన్టీపీసీ తక్కువ ధరకే విద్యుత్తు ఇవ్వగలిగితేనూ ఆ ప్రాజెక్టులను వదిలేసి ప్రజలపై అదనంగా ₹82 వేల కోట్ల భారం మోపే నిర్ణయాలు తీసుకుంటోందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. తెలంగాణ విద్యుత్ శాఖను ఆంధ్ర అధికారుల ఆధీనంలో పెట్టి, అవినీతి-కమిషన్ల పాలన కొనసాగిస్తోందని ఆరోపిస్తూ, ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై కూడా కాంగ్రెస్ ప్రభుత్వానిపై ఆయన తీవ్రంగా విరుచుకుపడ్డారు. తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రి హరీశ్ రావు మీడియా సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కరెంట్ స్కాం, అవినీతి, పరిపాలన లోపాలపై తీవ్రంగా ఆక్షేపించారు. కొత్తగా ప్రతిపాదిస్తున్న థర్మల్ విద్యుత్ కేంద్రాల వెనుక ₹50 వేల కోట్ల భారీ అవినీతి ఉందని బీఆర్ఎస్ పార్టీ వెల్లడించగా, దీనిపై స్పందించకుండా తమపై వ్యక్తిగత దూషణలు చేస్తున్నారని ఆయన భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబులపై అసహనం వ్యక్తం చేశారు. రాజకీయాలకు తాను అన్‌ఫిట్ అని భట్టి చేసిన వ్యాఖ్యలు తమ స్థాయికి తగ్గవని, వారిలా 20-30% కమిషన్లు తీసుకోలేనందుకే తాను అన్‌ఫిట్ అవుతానని వ్యంగ్యంగా హరీశ్ రావు వ్యాఖ్యానించారు. ఎన్టీపీసీ ఇప్పటికే తెలంగాణకు నిర్మించిన 4,000 మెగావాట్ల ప్లాంట్‌లో 2,400 మెగావాట్లకు మూడు సార్లు పత్రాలు రాసి, సీఎండి హైదరాబాద్‌కి వచ్చి, ముఖ్యమంత్రి, భట్టి విక్రమార్కలను కలిసి విద్యుత్తు తీసుకోమని కోరినా, ప్రభుత్వం 800 మెగావాట్లు మాత్రమే అవసరమని చెప్పి మిగిలిన వాటిని నిరాకరించడం ప్రజల ప్రయోజనాలకు విరుద్ధమని ఆయన విమర్శించారు. యూనిట్‌కు ₹4.12కే ఎన్టీపీసీ విద్యుత్తు ఇచ్చేందుకు సిద్ధంగా ఉండగా, రాష్ట్ర ప్రభుత్వం కట్టబోయే ప్లాంట్లలో యూనిట్‌కు ₹7.70 ఖర్చవుతుందని జెన్కో డిపిఆర్‌లో స్పష్టంగా ఉందని, ఈ నిర్ణయం వల్ల 25 సంవత్సరాల్లో రాష్ట్ర ప్రజలపై అదనంగా ₹82 వేల కోట్ల భారం పడుతుందని హరీశ్ రావు వివరించారు. అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్న వ్యక్తులను చీఫ్ ఎలక్ట్రికల్ ఇన్స్పెక్టర్‌గా పెట్టడం కూడా ప్రజా పరిపాలన దెబ్బతినే విధానమని అన్నారు. గ్రీన్ ఎనర్జీ అప్లికేషన్ల పేరుతో ప్రభుత్వం 600 కోట్లు వసూలు చేసి, మెగావాట్‌కు ₹20-30 లక్షల లంచాలు అడుగుతూ ఒక్క అనుమతి కూడా ఇవ్వలేదని ఆయన ఆరోపించారు.

కౌలురైతు ఆత్మహత్య దురదృష్టకరం

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలానికి చెందిన కౌలు రైతు బానోతు వీరన్న ఆత్మహత్యపై తెలంగాణ మాజీ మంత్రి హరీష్ రావు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. పండించిన పంటకు ధర రాక, అప్పులు పెరగడంతో పురుగుమందు తాగి వీరన్న ఆత్మహత్య చేసుకోవడం దురదృష్టకరమని ఆయన అన్నారు. ఆత్మహత్యకు ముందు రైతు తీసుకున్న సెల్ఫీ వీడియోలో చేసిన వ్యాఖ్యలు ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని బయటపెడుతున్నాయని హరీష్‌రావు ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేపు ఖమ్మం పర్యటనలో భాగంగా బానోతు వీరన్న కుటుంబాన్ని పరామర్శించాలని, ఆ కుటుంబానికి ప్రభుత్వం వెంటనే ఎక్స్‌గ్రేషియా అందించాలని హరీష్ రావు డిమాండ్ చేశారు. రైతులు ఆత్మవిశ్వాసం కోల్పోకుండా, ఆత్మహత్యల వంటి తీవ్ర నిర్ణయాలకు దూరంగా ఉండాలని విజ్ఞప్తి చేస్తూ, రైతుల సమస్యలపై పోరాటం కొనసాగించే విషయంలో బీఆర్ఎస్ రైతాంగానికి అండగా ఉంటుందని హరీష్‌రావు తెలిపారు.



ఇటీవల జరిగిన ఢిల్లీలో విమాన సర్వీసుల రద్దుకు జీపీఎస్‌స్పూఫింగ్ కారణం. హైదరబాద్, ముంబై, బెంగళూరు, కోల్‌కతా, అమృత్‌సర్, చెన్నైల విమానాశ్రయాలకూ ఫేక్ సిగ్నల్స్ వచ్చాయి. శాటిలైట్ నావిగేషన్‌లో ఇలా జరగడంతో వెంటనే గ్రౌండ్ నావిగేషన్, సర్వైలెన్స్ యాక్టివేట్ చేశాం. ఈ సిగ్నల్స్ సోర్స్ గుర్తించే పనిలో కేంద్ర ప్రభుత్వం ఉంది.

- పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన నాయుడు

రాజకీయం

తక్కువ వడ్డీతో రుణాలు మంజూరు చేయండి

- హడ్కో ఛైర్మన్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులపై చర్చ



ప్రతిపక్షం స్టేట్‌బ్యూరో, హైదరాబాద్, డిసెంబర్ 1: తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి ప్రాజెక్టులకు తక్కువ వడ్డీ రేటుతో రుణాలు ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హడ్కో ఛైర్మన్ సంజయ్ కులశ్రేష్ఠను కోరారు. హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కులశ్రేష్ఠ సోమవారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న భారత్ ఫ్యూచర్ సిటీ, హైదరాబాద్ మెట్రో విస్తరణ, ఆర్ఆర్ఆర్, రేడియల్ రోడ్ల నిర్మాణాలకు తక్కువ వడ్డీ రేటుతో రుణాలు ఇవ్వాలని సీఎం హడ్కో ఛైర్మన్‌కు విజ్ఞప్తి చేశారు. భారత్ ఫ్యూచర్ సిటీ నుంచి బెంగళూర్, అమరావతి మీదుగా చెన్నై వరకు గ్రీన్ ఫీల్డ్ రహదారులు, బందరు పోర్ట్ వరకు నిర్మించనున్న గ్రీన్‌ఫీల్డ్ రహదారి, బుల్లెట్ ట్రైన్ నిర్మాణాలపై ముఖ్యమంత్రి... హడ్కో ఛైర్మన్‌ల మధ్య చర్చ సాగింది. గతంలో అత్యధిక వడ్డీ రేటుతో ఇచ్చిన రుణాలకు సంబంధించి రుణ పునర్వ్యవస్థీకరణ అంశాన్ని సీఎం హడ్కో ఛైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ అంశంపై హడ్కో ఛైర్మన్ సానుకూలంగా స్పందించారు. సానుకూల వృద్ధి రేటుతో ఉన్న తెలంగాణలో ప్రాజెక్టులకు తక్కువ వడ్డీరేటుతో దీర్ఘ కాల రుణాలు ఇవ్వాలని సీఎం కోరారు. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి ఇప్పటికే రుణాలు మంజూరు చేశామని హడ్కో ఛైర్మన్ సీఎం రేవంత్ రెడ్డికి తెలియజేశారు. మరో 10 లక్షల ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి రుణాలు వేగంగా మంజూరు చేయాలని సీఎం కోరగా ఛైర్మన్ కులశ్రేష్ఠ సానుకూలంగా స్పందించారు. ఈ నెల 8, 9 తేదీల్లో భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్వహించనున్న తెలంగాణ రైజింగ్ 2047 సమ్మిట్‌కు హాజరుకావాలని హడ్కో ఛైర్మన్‌ను సీఎం ఆహ్వానించారు. ఈ సమావేశంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, సీఎం ముఖ్య కార్యదర్శి కే.ఎస్.శ్రీనివాసరాజు, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, గృహ నిర్మాణ శాఖ ఎండీ గౌతమ్, హడ్కో రీజినల్ చీఫ్ పి.సుభాష్ రెడ్డి, హడ్కో జాయింట్ జనరల్ మేనేజర్లు ఆశీష్ గుండాల, సయ్యద్ రహీముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

జీహెచ్ఎంసీ విస్తరణకు గవర్నర్ ఆమోదం

ప్రతిపక్షం స్టేట్‌బ్యూరో, హైదరాబాద్, డిసెంబర్ 1: జీహెచ్ఎంసీ విస్తరణ ఆర్డినెన్స్‌లకు గవర్నర్ ఆమోదం తెలిపారు. జీహెచ్ఎంసీలో 27 మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల విలీనానికి గవర్నర్ ఆమోదం తెలుపుతూ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. జీహెచ్ఎంసీ, మున్సిపాలిటీల చట్టాల సవరణ ఆర్డినెన్సులకు ఆమోద ముద్ర వేశారు. 27 మున్సిపాలిటీలను జీహెచ్ఎంసీలో విలీనం చేయాలని ఇటీవల తెలంగాణ క్యాబినెట్ నిర్ణయించిన విషయం తెలిసిందే. దీంతో ఆయా ఆర్డినెన్సులకు జిష్ణుదేవ్ వర్మ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. జీహెచ్ఎంసీలో 27 పట్టణ స్థానిక సంస్థల విలీనం తరువాత వాటికి సంబంధించిన ఆఫీస్‌ల ద్వారానే పరిపాలన కొనసాగుతుందని అధికారులు అంటున్నారు. ఆయా మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను సర్కిళ్లుగా పేర్కొని, ప్రస్తుతం ఉన్న 6 జోనల్ ఆఫీస్‌లకు అనుసంధానిస్తారని అన్నారు. అంటే ప్రస్తుతం ఉన్న 30, నూతనంగా చేరే 27 సర్కిళ్లు కలిపి మొత్తం 57 సర్కిళ్లు, 6 జోనల్ కార్యాలయాల కిందే పని చేస్తాయి. 2 నెలల తరువాత జోన్ల సంఖ్యను పెంచడంపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంటుందని అధికారులు అంటున్నారు.



గవర్నర్ ను కలిసిన ఎమ్మెల్సీ అంజిరెడ్డి

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో, హైదరాబాద్, డిసెంబర్ 1: గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను ఎమ్మెల్సీ అంజిరెడ్డి కలిశారు. ఇవాళ రాజ్ భవన్ లో గవర్నర్ ను బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాం చంద్రరావు, బీజేపీ శాసనసభ పక్ష నేత మహేశ్వర్ రెడ్డితో కలిసి పలు అంశాలపై వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హిల్ట్ పాలీసి ని రద్దు చేయాలని, జీహెచ్ఎంసీలో పట్టణాలను విలీనం చేసే నిర్ణయంను వెంటనే విరమించుకోవాలని కోరారు. ఈ అంశాలపై గవర్నర్ సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు.

కౌలురైతుది ఆత్మహత్య కాదు..

కాంగ్రెస్ చేసిన హత్య

- బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



ప్రతిపక్షం స్టేట్ బ్యూరో, హైదరాబాద్, డిసెంబర్ 1: ఖమ్మం జిల్లా నేలకొండపల్లిలోని శంకరగిరి తండాకు చెందిన కౌలురైతు వీరన్న బలవన్మరణానికి పూర్తి బాధ్యత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిదేనని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కౌలు రైతులకు కూడా ఏటా రూ. 15,000 రైతు భరోసా ఇస్తామని మాటిచ్చి ముఖ్యమంత్రి మోసం చేయడం వల్లే ఈ రైతన్న నిండు ప్రాణాలు గాలిలో కలిసిపోయాయని అన్నారు. పెట్టుబడి సాయం మాట దేవుడెరుగు, కనీసం ఇటీవలి తుఫాను వల్ల నష్టపోయిన పంటకు పరిహారం చెల్లించినా ఈ కౌలు రైతు కుటుంబం రోడ్డున పడేది కాదని, ఓవైపు 700 మందికిపైగా రైతుల ఆత్మహత్యలతో రాష్ట్రంలో మరణమృదంగం మోగుతుంటే రేవంత్ సర్కారు విజయోత్సవాల పేరిట డ్రామాలు చేయడం సిగ్గుచేటన్నారు. రియల్ ఎస్టేట్ దందాలు, కుంభకోణాలు తప్ప కర్షకుల కష్టాల గురించి కనీస అవగాహన లేని వ్యక్తి ముఖ్యమంత్రి కావడం వల్లే వ్యవసాయం పూర్తిగా సంక్షోభంలో కూరుకుపోయిందని, కౌలు రైతు వీరన్న సెల్ఫీ వీడియో చూసిన తర్వాతైనా రేవంత్ ప్రభుత్వం గత రెండేళ్ల పాలనలో అన్నదాతలకు చేసిన మోసాలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రామాల్లో మోగుతున్న ఈ చావుడప్పును ఇకనైనా ఆపకపోతే కాంగ్రెస్ సర్కారుకు లక్షలాది మంది రైతులే సమాధి కడతారు. ఆత్మహత్య చేసుకున్న వీరన్న కుటుంబానికి కనీసం 25 లక్షల పరిహారం అందించి, కష్టాల కడలి నుంచి ఆ కుటుంబాన్ని గట్టెక్కించాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉందని కేటీఆర్‌అన్నారు.



లేబర్ కోడ్‌లను అమలు చేయొద్దు

- మంత్రి వివేక్‌ను కోరిన టీడబ్ల్యూజేఎఫ్

ప్రతిపక్షం, స్టేట్‌బ్యూరో, హైదరాబాద్, డిసెంబర్ 1 : వర్కింగ్ జర్నలిస్ట్ చట్టాలను రద్దు చేసి కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్లను అమలు చేయవద్దని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి బి. బసవపున్నయ్య, ఉపాధ్యక్షులు బి. రాజశేఖర్, గుడిగ రఘు, పి. రాధిక, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సి. మణిమాల, మేకల కృష్ణ తదితరులు సోమవారం హైదరాబాద్లో కార్మిక, ఉపాధి కల్పన శాఖా మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిని కలిశారు. లేబర్ కోడ్లను వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం తీర్మానం చేయాలని మంత్రిని కోరారు. ఈ మేరకు టీడబ్ల్యూజేఎఫ్ బృందం మంత్రికి వినతిపత్రం అందజేసింది. మంత్రి స్పందిస్తూ, త్వరలో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించి నిర్ణయం తీసుకుంటామన్నారు. కార్మిక శాఖ పరిధిలోని జర్నలిస్టుల సమస్యలను పరిష్కరిస్తామని మంత్రి వివేక హామీ ఇచ్చారు.



రెండు నెలల్లో ఏఐ యూనివర్సిటీ ప్రారంభం

- ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో, హైదరాబాద్, డిసెంబర్ 1 : ప్రపంచంలో అత్యుత్తమ యూనివర్సిటీల సాంకేతిక సహకారంతో మరో రెండు నెలల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యూనివర్సిటీని ప్రారంభిస్తున్నట్టు ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. సాఫ్ట్‌వేర్ రంగంలో పనిచేస్తున్న ఇంజనీర్లు, చదువులు పూర్తి చేస్తున్న విద్యార్థులకు దీని ద్వారా నూతన నైపుణ్యాల్లో శిక్షణ అందిస్తామని తెలిపారు. సోమవారం ఆయన కోవాసెంట్ ఏఐ ఇన్నోవేషన్ సెంటర్ ను ప్రారంభించిన సందర్భంగా ప్రసంగించారు. ప్రస్తుతం 500 మంది ఇంజనీర్లు పనిచేస్తున్న కోవాసెంట్ మరో రెండేళ్లలో 3000 మంది ప్రతిభావంతులను ఉద్యోగావకాశాలు కల్పిస్తుందని శ్రీధర్ బాబు చెప్పారు. ఏఐ సాంకేతిక దూకుడుతో కోడింగ్ లో ఉన్నవారు ఇతర ప్లాట్ ఫారాల్లో పనిచేస్తున్న వారు నైపుణ్యాలను పెంచుకోక తప్పని పరిస్థితి ఏర్పడిందని ఆయన అన్నారు. వారందరికి ఏఐ యూనివర్సిటీ ద్వారా రీస్కిల్, అప్ స్కిల్స్ అందిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా కోవాసెంట్ ఛైర్మన్ సి.వి. సుబ్రమణ్యంను ప్రత్యేకంగా ప్రశంసించారు. 18 మంది ఉద్యోగులతో దశాబ్దాల క్రితం సిగ్నిటీ పేరుతో సాఫ్ట్ వేర్ కంపెనీని ప్రారంభించిన ఆయన ఇవ్వాళ వేల మంది సిబ్బందితో ప్రపంచస్థాయి సంస్థగా కోవాసెంట్ ను తీర్చిదిద్దారని శ్రీధర్ బాబు చెప్పారు. టెక్నాలజీ అంటే సిలికాన్ వ్యాలీ, ప్రపంచ ప్రొడక్షన్ సెంటర్ గా చైనాలోని షెంజెన్, క్రమశిక్షణ, సుపరిపాలన కలిగిన దేశంగా సింగపూర్ ల గురించి చెబ్తారని, ఈ మూడు లక్షణాలు కలగలిసిన నగరంగా హైదరాబాద్ రూపొందుతోందని తెలిపారు. ఇక్కడ ఉన్న అనుకూల పర్యావరణం దేశంలో మరెక్కడా లేదని పేర్కొన్నారు. సమావేశంలో కోవాసెంట్ ఛైర్మన్ సుబ్రమణ్యం, ఐటీ, ఇండస్ట్రీస్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సంజయ్ కుమార్, ప్రభుత్వ ఐటీ సలహాదారు సాయికృష్ణ, యుకె డిప్యూటీ హై కమిషనర్ గ్యారెత్ వయన్ ఓవేన్ లు పాల్గొన్నారు.



ఘనంగా సమ్మిట్ ఏర్పాట్లుండాలి

- అధికారులకు సీఎస్ ఆదేశం
- ఏర్పాట్లపై వీడియో కాన్ఫరెన్స్

ప్రతిపక్షం స్టేట్‌బ్యూరో, హైదరాబాద్, డిసెంబర్ 1 : రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్లోబల్ సమ్మిట్ నిర్వహణ ఏర్పాట్లపై సంబంధిత ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు జయేష్ రంజన్, సబ్యసాచి ఘోష్, సంజయ్ కుమార్, సి.ఎం. ఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి తదితర ఉన్నతాధికారులు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎస్ రామకృష్ణా రావు మాట్లాడుతూ, ఈ సమ్మిట్లో పాల్గొనే ప్రముఖులకు, దేశ, విదేశీ అతిథులకు ఆహ్వానాలు పంపించడం జరుగుతోందని, ఈ సమ్మిట్ కు హాజరయ్యే వారికి పూర్తి స్థాయిలో ఏర్పాట్లను చేయాలని అన్నారు. ఈ సమ్మిట్ ఏర్పాట్లపై ప్రత్యేకంగా ప్రజా భావన్ లో వార్ రూమ్ ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని వివరించారు. రాష్ట్రంలో నిర్వహిచే అతిపెద్ద సమ్మిట్ లో రాష్ట్రానికి చెందిన అన్నిశాఖలు తమ పురోగతిని షో కేస్ చేయాలన్నారు. ఈ తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ లో పెద్ద ఎత్తున ఒప్పందాలు కుదుర్చుకునే అవకాశం ఉన్నాయని పేర్కొన్నారు. డిసెంబర్ 13 తేదీ వరకు ఈ సమ్మిట్ కొనసాగుతుందని, 13 న ఉప్పల్ స్టేడియంలో ఫుట్ బాల్ మ్యాచ్ తో ముగుస్తుందని వెల్లడించారు.



జిన్నింగ్ మిల్లులలో

కొనుగోళ్లకు మార్గం సుగమం

ప్రతిపక్షం, స్టేట్ బ్యూరో, హైదరాబాద్, డిసెంబర్1 : రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక చొరవతో పత్తి కొనుగోళ్లలో నెలకొన్న ప్రతిష్టంభన తొలగిపోయింది. సీసీఐ (కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) విధించిన కొత్త నిబంధనల కారణంగా కొనుగోళ్లకు అనుమతులు లభించని జిన్నింగ్ మిల్లులలో కొనుగోళ్లు ప్రారంభించేందుకు మంత్రి తుమ్మల జరిపిన చర్చలు ఫలించాయి. దీని ఫలితంగా రాష్ట్రవ్యాప్తంగా సీసీఐ నోటిఫై చేసిన మొత్తం 330 జిన్నింగ్ మిల్లుల్లో డిసెంబర్ 1, 2025 నుంచి పత్తి కొనుగోళ్లు చురుగ్గా కొనసాగుతున్నాయి.

కేటీఆర్ చిల్లర మాటలు మానుకోవాలి

- ఫిషరీష్ ఛైర్మన్ మెట్టు సాయి



ప్రతిపక్షం, స్టేట్‌బ్యూరో, హైదరాబాద్, డిసెంబర్ 1 : కేటీఆర్ మతి తప్పి చిల్లరగా మాట్లాడుతున్నారని, ఆయన చిల్లర మాటలు మానుకోవాలని రాష్ట్ర ఫిషరీష్ ఛైర్మన్ మెట్టు సాయి కుమార్ హితవు పలికారు. సోమవారం మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు బీఆర్ఎస్ పార్టీని బొందపెట్టారన్నారు. 2014 తర్వాత ఉద్యమ కారులను, కళాకారులను మోసం చేసిన చరిత్ర బీఆర్ఎస్ పార్టీదని ధ్వజమెత్తారు. టీఆర్ఎస్, బీఆర్ఎస్ ఎందుకు అయ్యిందో ప్రజలకు వివరించాలన్నారు. డిసెంబర్ 3 దుర్మార్గ పాలన, దొర పాలనకు సమాధి కట్టిన రోజన్నారు. తెలంగాణ ద్రోహులు గంగుల కమలాకర్, తలసాని శ్రీనివాస్ యాదవ్ ను వేదిక పక్కన కూర్చొ పెట్టుకొని దొకా దివాస్ పేరిట చిల్లర మాటలు మాట్లాడుతుంటే బాధవేస్తుందన్నారు. కేటీఆర్ గత పదేళ్ల బిఆర్ఎస్ అరాచక పాలనను ప్రజలు మరిచిపోలేదని తెలిపారు. అమర వీరులు స్థూపం దగ్గర కేటీఆర్‌ముక్కు నేలకు రాసి, క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

పాలమూరులో తట్ట మన్ను తీయలే

- రేవంత్ రెడ్డి మాటలు కోటలు దాటుతున్నాయి కానీ చేతలు గడప దాటడం లేదు
- శంకుస్థాపనలు తప్ప రెండేళ్లలో ఇంటిగ్రేటెడ్ పాఠశాలలకు ఒక్క ఇటుక కూడా వేయలేదు
- చిత్తశుద్ధి ఉంటే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పనులు పూర్తి చేసి సాగునీళ్లు ఇవ్వాలి
- బోనస్ అని బోగస్ మాటలు చెప్పారు బ్రోకర్ల అవతారం ఎత్తారు
- మక్తల్ బహిరంగ సభలో రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై స్పందించిన మాజీ మంత్రి. సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



ప్రతిపక్షం, వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 1: సీఎం.రేవంత్ రెడ్డి మాటలు కోటలు దాటుతున్నాయి.. కానీ చేతలు గడప దాటడం లేదని మాజీ మంత్రి. సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి విమర్శించారు.మక్తల్ బహిరంగ సభలో రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై మాజీ మంత్రి.సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి స్పందించారు.ఈ సందర్భంగా మాజి మంత్రి. నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ చూసుకోని మురవ్వ .. చెప్పుకుని ఏడ్వ అన్నట్లుంది ఉమ్మడి పాలమూరు జిల్లా పరిస్థితి,పాలమూరు బిడ్డనని చెప్పుకోవడం తప్ప రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా చేసింది ఏమీ లేదని వ్యాఖ్యనించారు.శంకుస్థాపలు చేయడం తప్పా.. రెండేళ్లలో ఇంటిగ్రేటెడ్ ఇంటర్నేషనల్ పాఠశాలలకు ఒక్క ఇటుక కూడా వేయలేదన్నారు.అప్పుల గురించి అబద్ధాలు చెప్పడానికి రేవంత్ రెడ్డికి కొంచెం అయినా సిగ్గు ఉండాలని ,పదేళ్ల కేసీఆర్ హయాంలో చేసిన అప్పు కేవలం రూ.3.48 లక్షల కోట్లు .. చేసిన అభివృద్ధి, గణాంకాలు కండ్ల ముందు ఉన్నాయని అన్నారు.కేవలం రెండేళ్ల కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో కార్పోరేషన్ రుణాలు కాకుండానే రూ.2.50 లక్షల కోట్లు అప్పుచేశారని మండిపడ్డారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఎగ్గొట్టారు.. అభివృద్ధి పనులు పక్కన పెట్టారని అన్నారు.అన్నం పెట్టే రైతన్నలను గాలికి,పంటలను వాటి కర్మానికి వదిలేశారని...బోనస్ అని బోగస్ మాటలు చెబుతూ..బ్రోకర్ల అవతారం ఎత్తారని విమర్శించారు. తెలంగాణ రైజింగ్ అంటూ అప్పులు తెస్తుండడం కాంగ్రెస్ ప్రభుత్వానికే చెల్లిందన్నారు.కరోనా లాంటి కష్టకాలంలోనూ తెలంగాణ రెవెన్యూ 25 శాతం వరకు పెరిగిందని, కాంగ్రెస్ పాలన పుణ్యాన ఈ ఏడాది 0.76 % శాతానికి పడిపోయిందని పేర్కొన్నారు.అడ్డగోలు అప్పులు చేసి అభివృద్ధిని తిరోగమనం వైపు నడిపిస్తూ..రైజింగ్ అంటూ పొంకనాలు కొట్టడం కాంగ్రెస్ మోసపూరిత వైఖరికి నిదర్శనమని నిరంజన్ రెడ్డి వ్యాఖ్యనించారు.కూట్ల రాయి తీయలేనోడు?ఏట్ల రాయి తీస్తా అన్నాడట..కొడంగల్ సభలో రేవంత్ రెడ్డి 2034 నాటికి ట్రిలియన్, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ అని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు.పంచాయతీలను రెండేళ్ల పాలనతో భ్రష్టు పట్టించిన రేవంత్ రెడ్డి? అభివృద్ధి గురించి మాట్లాడటం దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందన్నారు.ఇక విద్యా వ్యవస్థనయితే అస్తవ్యస్తం చేశారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పాలమూరు ప్రాజెక్టులను గాలికి వదిలేశారని,రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పనులు పూర్తి చేసి సాగునీళ్లు ఇవ్వాలని డిమాండ చేశారు.





కలెక్టర్, జీహెచ్ఎంసీ కమిషనర్ ను కలిసిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్

ప్రతిపక్షం, సిటి బ్యూరో , డిసెంబర్ 1: హైదరాబాద్ జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి నూతన ఎమ్మెల్యే గా ఎన్నికైన సందర్భంగా ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ఆమెను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా కలెక్టర్ నవీన్ యాదవ్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన నవీన్ యాదవ్ ను జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి కర్ణన్ అభినందించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ సమస్యలను కమిషనర్ కు వివరించి పలు కీలక అంశాలు ఎమ్మెల్యే చర్చించారు. జూబ్లీహిల్స్ పరిధిలో పాడైపోయిన రోడ్ల మరమ్మత్తులు.సీసీ రోడ్ల నిర్మాణం. అలాగే భారీ వర్షాల సమయంలో నీరు చేరే ప్రాంతాల్లో కొత్త డ్రైనేజ్ లైన్లు ఏర్పాటు చేయాల్సిన అవసరాన్ని అలాగే మౌలిక వసతుల పట్ల అభివృద్ధి శానిటేషన్ పారిశుద్ధ్య పనులపై బహిరంగ ప్రదేశాలలో చెత్త వేయడంపై (జివిపి) జూబ్లీహిల్స్ ప్రగతి గురించి కమిషనర్ కు ఎమ్మెల్యే వివరించారు. దీనిపై స్పందించిన కమిషనర్ సంబంధిత అధికారులతో సమన్వయం చేసి జూబ్లీహిల్స్ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.



వ్యవసాయం కుప్పకూలిపోతుంటే సీఎం చంద్రబాబు రైతులను వారి విధికి వదిలేసి చోద్యం చూస్తున్నారు. హలో ఇండియా! ఏపీ వైపు చూడండి. అక్కడ కేసీ అరటి ₹0.50 మాత్రమే. ఇది నిజం. రైతుల దుస్థితికిది నిదర్శనం. రాష్ట్రంలో ఏ పంటకూ గిట్టుబాటు ధర లభించడం లేదు. మా హయాంలో టన్ను అరటికి 25వేలు ఇచ్చాం. రైతులు నష్టపోకుండా ఢిల్లీకి రైళ్లు ఏర్పాటుచేశాం. కోల్డ్ స్టోరేజీలు పెట్టాం.
- ఎక్స్‌లో వైసీపీ చీఫ్ జగన్

ఓపెన్ వాయిస్

న్యూక్లియర్ ఎనర్జీ: కొత్త ప్రణాళిక

న్యూక్లియర్ ఎనర్జీ, వినియోగించే తీరుపై దీని పవర్ ఆధారపడి ఉంటుంది. విధ్వంసానికి వాడితే ప్రపంచం నాశనం అవుతుంది. సద్వినియోగం చేసుకుంటే అనేక దేశాలు అభివృద్ధి చెందుతాయి. యురేనియంతో ఉత్పత్తి చేసే పవర్‌తో విద్యుత్ ధరలు చాలా వరకు తగ్గుతాయి. ఈ క్రమంలో ప్రధాని మోడీ ఇటీవల ప్రైవేటు సంస్థలుకు న్యూక్లియర్ విద్యుత్ ఉత్పత్తిలో భాగస్వామ్యం అందించే నిర్ణయం తీసుకున్నారు. ప్రస్తుతం 8-10 గిగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేస్తున్న భారత్ రాబోయే కాలంలో 100 గిగావాట్ల ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించేందుకు సన్నాహాలు చేస్తోంది. ఇది విద్యుత్ బిల్లులు 5,000 నుంచి 500 రూపాయల వరకు తగ్గే అవకాశాన్ని కలిగిస్తుంది. ప్రపంచంలో న్యూక్లియర్ విద్యుత్ ఉత్పత్తిలో చైనా మొదటి, అమెరికా రెండో స్థానంలో ఉండగా, భారత్ మూడో స్థానంలో నిలిచింది. యురేనియం సమృద్ధితో, భారత్ ప్రైవేటు సంస్థల భాగస్వామ్యంతో ఈ శక్తిని మరింత విశాలపరిచే అవకాశాలు ఉన్నాయి. అమెరికా, కెనడా వంటి దేశాల సంస్థలు భారత్‌లో పెట్టుబడులు పెడితే స్థాయి మరింత పెరుగుతుందని భావిస్తున్నాయి. కానీ, ప్రైవేటీకరణతో న్యూక్లియర్ ఉత్పత్తి పెరిగితే విద్యుత్ తీవ్రంగా సరఫరా అవ్వడం వల్ల పాకిస్తాన్‌కు భయాందోళనలు ఏర్పడతాయని నిపుణులు భావిస్తున్నారు. అణు విద్యుత్తుకు అవసరమైన యురేనియం ను తవ్వడానికి, దిగుమతి చేసుకోవడానికి, ప్రాసెస్ చేయడానికి ప్రైవేట్ సంస్థలను అనుమతించాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. 2047 నాటికి అణు విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని 12 రెట్లు పెంచాలని యోచిస్తోంది. అలా జరిగితే భారతదేశ మొత్తం విద్యుత్ అవసరాలలో 5 శాతం అణు విద్యుత్తు ద్వారా తీరుతుంది. అణు విద్యుత్ ప్లాంట్లకు అవసరమైన నియంత్రణ వ్యవస్థ పరికరాలను సరఫరా చేయడానికి ప్రైవేట్ సంస్థలకు అవకాశం కల్పిస్తారట. ప్రభుత్వ డేటా ప్రకారం. భారతదేశంలో 76, వేల టన్నుల యురేనియం ఉందని అంచనా. ఇది 30 సంవత్సరాల పాటు 10 వేల మెగావాట్ల అణు విద్యుత్తుకు ఇంధనంగా సరిపోతుంది. ఈ నేపథ్యంలో భారతదేశం తన ప్రాసెసింగ్ సామర్థ్యాన్ని పెంచుకోవాల్సి ఉంటుంది. ఇంధన విషయంలో దేశం ఎంతో ప్రగతి సాధించాలి. సోలార్, గ్రీన్ హైడ్రోజన్ వైపు నడవాల్సి ఉంది. అణు ఇంధనంపై కూడా దృష్టి సారించి వేగంగా అడుగులు వేయాలి. అణు విద్యుత్తులో ప్రైవేట్ పెట్టుబడులను ఆహ్వానిస్తాం. పెట్రోల్, డీజిల్ దిగుమతుల కోసం లక్షల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నాం. కొత్త ఇంధనాల సహాయంతో దిగుమతులను తగ్గించుకోవచ్చు. ఆ దిగుమతులు తగ్గితే స్వయం సమృద్ధి సాధ్యమవుతుంది. నేడు ప్రపంచమంతా ఖనిజాల గురించే ఆలోచిస్తోంది' అని తాజాగా ప్రధాని వ్యాఖ్యానించారు. బడ్జెట్‌లో ఎక్కువ భాగం ఇప్పటికీ పెట్రోల్, డీజిల్, గ్యాస్ దిగుమతి చేసుకోవడానికే పోతున్నాయని మోడీ అన్నారు. సౌర, హైడ్రోజన్, జల, అణుశక్తిలో ప్రధాన విస్తరణలతో పాటు సముద్ర వనరులను ఉపయోగించుకునేందుకు నేషనల్ డీప్ వాటర్ ఎక్స్‌ప్లోరేషన్ మిషన్ ప్రారంభించనట్లు ఆయన ప్రకటించారు. భారత్‌లో అణు విద్యుత్, ఇతర న్యూక్లియర్ పరిశోధనలు పూర్తిగా ప్రభుత్వరంగంలో కొనసాగుతున్నాయి. 'అటామిక్ ఎనర్జీ యాక్ట్ 1962' ద్వారా ఈ రంగంలో ప్రైవేటు సంస్థల భాగస్వామ్యాన్ని పూర్తిగా నిషేధించారు. ఈ చట్టం స్థానంలో మోడీ సర్కారు కొత్త చట్టం తీసుకొచ్చి ప్రైవేటు రంగానికి అవకాశం కల్పించాలని నిర్ణయించింది. అందుకోసం డిసెంబర్ ఒకటి నుంచి ప్రారంభమయ్యే పార్లమెంటు శీతాకాల సమావేశాలలో 'ది అటామిక్ ఎనర్జీ బిల్ 2025' ప్రవేశపెట్టబోతోంది. అణు విద్యుత్ విభాగంలో ప్రైవేటు రంగానికి అవకాశం కల్పించేలా 2025-26 వార్షిక బడ్జెట్‌లోనే నిర్ణయం తీసుకున్నట్లు గత ఆగస్టులో అణు ఇంధన విభాగం వెల్లడించింది. 'సివిల్ లయబిలిటీ ఫర్ న్యూక్లియర్ డ్యామేజ్ యాక్ట్ 2010' (సీఎల్ఎన్‌డీ)కి కూడా సవరణలు చేయనున్నారు. ప్రస్తుతం మనదేశంలో ప్రస్తుతం అణువిద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 8,880 మెగావాట్లు ఉంది. దీనిని 2031-32 నాటికి 22,480 మెగావాట్లకు పెంచాలని నిర్ణయించారు. ఇంతకుముందు న్యూక్లియర్ భూగర్భ సాంకేతికతపై భారత్ పెరిగిన అసలు శక్తిని చూసి చైనా కూడా ఈ వ్యూహంతో ఇబ్బంది పడుతుందని అంచనా. ఈ కొత్త ప్రణాళిక భారత్‌కు భద్రత, ఆర్థిక వృద్ధికి విప్లవాత్మక మార్గదర్శకంగా నిలుస్తుంది.

ప్రతిపక్షం

హైదరాబాద్

మంగళవారం

02.12.2025

భారత ఆర్థిక వ్యవస్థ: గంభీర సవాళ్లు

విదేశీ నిలువల స్థితి కూడా భయపెట్టేలా ఉంది. 2024 సెప్టెంబర్లో 705 బిలియన్ డాలర్లుగా ఉన్న విదేశీ మారకం విలువ 2025 మే 23 నాటికి 693 బిలియన్ డాలర్లకు పడిపోయింది. ఆర్బీఐ చెల్లింపుల స్థితి కూడా ఆశాజనకంగా లేదు - ఈ సంవత్సరం ఏప్రిల్ నాటికి 73 బిలియన్ డాలర్ల చెల్లింపులు చేయాల్సి ఉంది. ఇది 2025 ఫిబ్రవరిలో చేసిన 88.8 బిలియన్ డాలర్ల చెల్లింపులకు తగ్గింది. ఈ తగ్గుదల ఆర్థిక కార్యకలాపాలలో మందగింపును సూచిస్తుంది. ఈ పరిస్థితులలో, కంపెనీలు తమ రోజువారీ ఖర్చులు తగ్గించుకోవడానికి ప్రయత్నిస్తున్నాయి, కానీ, లాభాల రేటు పతనాన్ని నిలువరించలేకపోతున్నాయి. ఇటీవలే చాలా కంపెనీలు తమ సిబ్బందిపై వేటు వేస్తున్నాయి, ఐటీ రంగంలో నియామకాలు ఆశాజనకంగా లేవు.



డా. కోలాహలం రామ్ కిశోర్
9849328496


భారతీయ ఆర్థిక వ్యవస్థ ప్రస్తుతం బహుముఖ సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. కార్పొరేట్ రంగం నుండి కరెన్సీ విలువ వరకు, ఎగుమతులు నుండి ఉపాధి అవకాశాల వరకు ప్రతి సూచిక ఆర్థిక సవాళ్లను సూచిస్తున్నాయి. 2024-25 ఆర్థిక సంవత్సరంలో భారత కార్పొరేట్ కంపెనీల లాభాలు 9.9 శాతానికి పడిపోయిన విధానం ఆర్థిక వ్యవస్థ పేలవమైన పనితీరుకు నిదర్శనంగా నిలుస్తుంది. గత నాలుగేళ్లలో ఇదే అత్యధిక లాభాల పతనంగా నమోదైంది, ఇది ఆర్థిక వ్యవస్థలోని ప్రాథమిక బలహీనతలను బహిర్గతం చేస్తుంది. కార్పొరేట్ రంగంలోని దిగ్గజాలు కూడా సాలుసరి అమ్మకాల వృద్ధి రేటును 6.2 శాతానికి మించి పెంచుకోలేకపోవడం ఇక్కడ గమనార్హం. ఇది కేవలం చిన్న అలాగే మధ్యతరహా సంస్థల సమస్య మాత్రమే కాదు, పెద్ద సంస్థలు కూడా వృద్ధి ప్రతిస్పందనను కోల్పోతున్నాయని సూచిస్తుంది. దేశంలోని 3,035 కంపెనీలు, బ్యాంకులు, ఇతర ఆర్థిక సంస్థల సగటు వృద్ధి రేటు కేవలం 4.9 శాతం మాత్రమే నమోదైంది. ఇది జనాభా వృద్ధికి దగ్గరగా ఉండటం విశేషం.

ఆందోళనకలిగించే విషయమేమిటంటే

ఇంకా ఆందోళనకలిగించే విషయమేమిటంటే, వేతనాలపై పెట్టే ఖర్చు కేవలం 7 శాతం మాత్రమే పెరిగింది, ఇది గత నాలుగేళ్లలో అత్యల్ప పెరుగుదల. ఈ సంఖ్యలు కేవలం గణాంకాలు కాదు, అసంఖ్యాక మంది భారతీయుల ఉపాధి అవకాశాలు, జీవన ప్రమాణాలు మరియు ఆర్థిక భద్రతను ప్రత్యక్షంగా ప్రభావితం చేసే సూచికలు. తక్కువ వేతన వృద్ధి అంటే కొనుగోలు శక్తి తగ్గుదల, ఇది ఆర్థిక వ్యవస్థపై ద్విగుణీకృత ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది. రూపాయి విలువలో సంభవిస్తున్న పతనం మరో ప్రధాన ఆందోళన కలిగిస్తోంది. గత మూడు నెలల్లో రూపాయి విలువ అత్యంత వేగంగా పడిపోయింది, ఆసియాలోనే ఏకైక కరెన్సీగా ఈ దురదృష్టకరమైన స్థానంలో ఉంది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చేస్తున్న ప్రయత్నాలు ఫలితం ఇవ్వడం లేదు. ఐడీఎఫ్సీ ఫస్ట్ బ్యాంక్ నివేదిక ప్రకారం, ఆర్బీఐ ప్రస్తుత స్థాయిలో డాలర్ల కొనుగోలు కొనసాగిస్తే, 2025 డిసెంబర్ నాటికి ఒక డాలర్ 86.5 రూపాయల స్థాయిని తాకవచ్చు. ఇది దేశ ఆర్థిక స్థిరత్వంపై గంభీరమైన ప్రశ్నలను లేవనెత్తుతోంది.

విదేశీ నిలువల స్థితి కూడా భయపెట్టేలా

విదేశీ నిలువల స్థితి కూడా భయపెట్టేలా ఉంది. 2024 సెప్టెంబర్లో 705 బిలియన్ డాలర్లుగా ఉన్న విదేశీ మారకం విలువ 2025 మే 23 నాటికి 693 బిలియన్ డాలర్లకు పడిపోయింది. ఆర్బీఐ చెల్లింపుల స్థితి కూడా ఆశాజనకంగా లేదు ఈ సంవత్సరం ఏప్రిల్ నాటికి 73 బిలియన్ డాలర్ల చెల్లింపులు చేయాల్సి ఉంది. ఇది 2025 ఫిబ్రవరిలో చేసిన 88.8 బిలియన్ డాలర్ల చెల్లింపులకు తగ్గింది. ఈ తగ్గుదల ఆర్థిక కార్యకలాపాలలో మందగింపును సూచిస్తుంది. ఈ పరిస్థితులలో, కంపెనీలు తమ రోజువారీ ఖర్చులు తగ్గించుకోవడానికి ప్రయత్నిస్తున్నాయి, కానీ, లాభాల రేటు పతనాన్ని నిలువరించలేకపోతున్నాయి. ఇటీవలే చాలా కంపెనీలు తమ సిబ్బందిపై వేటు వేస్తున్నాయి, ఐటీ రంగంలో నియామకాలు ఆశాజనకంగా లేవు. ఈ పరిస్థితి కేవలం ఆర్థిక సూచికల పతనం మాత్రమే కాదు, సామాన్య భారతీయుల జీవితాలపై ప్రతికూల ప్రభావం చూపే సంకేతం కూడా. మందగించిన ఎగుమతులు ఈ సమస్యలకు మరొక కారణం. ప్రపంచ ఆర్థిక మందగింపు, జియోపాలిటికల్ టెన్షన్లు, అంతర్జాతీయ వాణిజ్యంలో మార్పులు భారత ఎగుమతులను ప్రతికూలంగా ప్రభావితం చేస్తున్నాయి. ఎగుమతులు పడిపోవడం వలన నాణ్యత ఉపాధి అవకాశాలు కోల్పోతున్నాము, ఇది దేశంలోని ఆర్థిక అసమానతలను మరింత తీవ్రతరం చేస్తుంది.



మందగించిన ఎగుమతులు

ఆర్థిక వ్యవస్థ మూలుగుతోందనేది ఇప్పుడు రహస్యం కాదు. మందగించిన ఎగుమతులు, కార్పొరేట్ లాభాల పతనం, రూపాయి బలహీనత, మరియు ఉపాధి అవకాశాల క్షీణత వంటి అనేక కారణాలు ఈ ఆర్థిక మాంద్యానికి దారితీస్తున్నాయి. ప్రభుత్వం మరియు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఈ పరిస్థితిని నివారించడానికి సమగ్రమైన వ్యూహాన్ని రూపొందించాల్సిన అవసరం ఉంది. ఆర్థిక వ్యవస్థను పునరుద్ధరించడానికి అత్యవసరం అవసరమైన చర్యలు: 1. ఉపాధి సృష్టికి ప్రాధాన్యత ఇవ్వడం, 2. ఎగుమతులను ప్రోత్సహించడానికి విధానాలు రూపొందించడం, 3. కార్పొరేట్ రంగానికి అనుకూలమైన వాతావరణం సృష్టించడం, 4. రూపాయి స్థిరత్వాన్ని నిర్ధారించడం 5. విదేశీ నిలువలను బలోపేతం చేయడం, లేకుంటే, ఈ ఆర్థిక మాంద్యం దేశ అభివృద్ధి పథాన్ని చీకటిలో కూపంలో పడేసే ప్రమాదం ఉంది. భారత ఆర్థిక వ్యవస్థ అనేక సవాళ్లను ఎదుర్కొంది, కానీ సరైన విధానాలు మరియు నిర్ణయాత్మక చర్యల ద్వారా ఈ సంక్షోభాన్ని అధిగమించవచ్చు. ప్రస్తుత స్థితి గంభీరమైనది, కానీ నిరాశ పడితే విభాగం లేదు. సమయోచితమైన, ప్రభావవంతమైన జోక్యం ద్వారా ఆర్థిక వ్యవస్థను మరలా పటిష్టపరచవచ్చు.

(వ్యాస రచయిత సామాజిక విశ్లేషకులు)

బానిసత్వం లేని రేపటి కోసం ఓ పిలుపు




చిటికెన కిరణ్ కుమార్
9490841284

డిసెంబర్ రెండో తేదీ వస్తే ప్రపంచం ఓ క్షణం ఆగి మనుషుల దుఃఖాన్ని తలచుకుంటుంది. అదే రోజు 'అంతర్జాతీయ బానిసత్వ నిర్మూలన దినం' ఆధునిక విజ్ఞాన యుగంలో కూడా లక్షలాది మంది స్వేచ్ఛ లేని జీవితం గడుపుతున్న వాస్తవం మన మనస్సును కదిలిస్తుంది. శరీరానికి సంకెళ్లు లేకపోయినా, భయం, బలవంతం, మోసం, ఆర్థిక అసహాయత వంటి అదృశ్య సంకెళ్లలో చిక్కుకున్న జీవితాలు ఇవి. ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది ఆధునిక బానిసత్వంలో వివిధ రూపాలలో జీవిస్తున్నారు. ఎవరో ఇంటి పనులలో రోజుకు ఇరవై నాలుగు గంటల పాటు పనిచేస్తూ విశ్రాంతి లేని జీవితం గడుపుతున్నారు. మరికొందరు నిర్మాణ రంగంలో, వ్యవసాయ కూలీ పనులలో, వస్త్ర పరిశ్రమలో తమ బాల్యం లేదా యవ్వనాన్ని కరిగించుకుంటున్నారు. ఇంకొందరు మానవ అక్రమ రవాణా ఉచ్చులో పడి అనిష్ట జీవితం అనుభవిస్తున్నారు. ఈ రోజులలో బానిసత్వం గొలుసులతో కనిపించదు. అది అప్పు రూపంలో ఉండొచ్చు, ఉపాధి ఆశ రూపంలో ఉండొచ్చు, లేదా భద్రతలేని పరిస్థితుల రూపంలోనూ ఉండొచ్చు. ముఖ్యంగా నిరుపేద కుటుంబాల పిల్లలు, వలస కూలీలు, ఒంటరిగా ఉన్న మహిళలు, వికలాంగులు - వీరంతా ఈ దోపిడీ వలలో సులభంగా చిక్కిపోతున్నారు. పనివేళలు లేకుండా పనిచేయించడం, వేతనం ఇవ్వకపోవడం, స్వేచ్ఛగా తిరగనివ్వకపోవడం, చదువుకు దూరం చేయడం - ఇవన్నీ ఆధునిక బానిసత్వ లక్షణాలే.

మిగిలిపోయిన ఓ మానవ విషాదం

బాలకార్మిక వ్యవస్థ నేటికీ మిగిలిపోయిన ఓ మానవ విషాదం. బడిలో ఉండాల్సిన పసిపిల్లలు కర్మాగారాలలో, ఇటుక బట్టీల్లో, టీ స్టాళ్లలో, పొలాలలో పని చేస్తూ తమ చిన్న వయసును మోసుకుంటున్నారు. చదువు లేని జీవితం వాళ్లకు శాశ్వత పరిమితుల గీతను గీస్తోంది. సమాజంలో బాల్యం కోల్పోయిన ప్రతి బిడ్డ బానిసత్వానికి ఓ మౌన సాక్షిగానే మారిపోతున్నాడు. మరోవైపు మానవ అక్రమ రవాణా అనేది ప్రపంచవ్యాప్తంగా భయంకర వ్యాపారంగా మారింది. ఉపాధి పేరుతో, మెరుగైన జీవితం పేరుతో అమాయకులను వలలో పడేసి వారిని దూర ప్రాంతాలకు పంపించడం, బలవంతపు పనులకు దించడం, లైంగిక దోపిడికి గురిచేయడం జరుగుతూనే ఉంది. ఇది కేవలం ఒక కుటుంబానికి చెందిన విషాదం కాదు - మొత్తం సమాజానికి పడిన మచ్చ. బానిసత్వం అనేది కేవలం శారీరక శ్రమ దోపిడీ మాత్రమే కాదు. అది ఒక వ్యక్తి ఆత్మగౌరవాన్ని హరించే వ్యవస్థ. తాను కోరినట్లు జీవించే స్వేచ్ఛ లేకపోవడమే అసలైన బానిసత్వం.



మనిషిని మనిషిగా కాకుండా ఒక సాధనంగా మాత్రమే చూడటం ఈ వ్యవస్థలో అత్యంత వేదనకరమైన అంశం.

ఆశను నింపే అంశమూ ఉంది

ఇంతటి సమస్య ఉన్నప్పటికీ, ఆశను నింపే అంశమూ ఉంది. అనేక స్వచ్ఛంద సంస్థల వారు, సామాజిక కార్యకర్తలు, విద్యావేత్తలు ఎప్పటికప్పుడు బానిసత్వ నిర్మూలనకు శ్రమిస్తున్నారు. చదువు, నైపుణ్య శిక్షణ, ఉపాధి అవకాశాలు, ఇవన్నీ బానిసత్వం నుంచి బయటపడేందుకు బలమైన మార్గాలుగా మారుతున్నాయి. ఒక వ్యక్తికి ఆర్థిక స్వావలంబన కలిగితే, అతడు మళ్లీ ఆ సంకెళ్లలో పడిపోని స్థాయికి చేరుకోగలుగుతాడు. బానిసత్వంపై అవగాహన కల్పించడంలో విద్యాలయాల పాత్ర అత్యంత కీలకం. పాఠ్యాంశాల ద్వారా మాత్రమే కాదు, కవితలు, వ్యాసాలు, నాటకాలు, డిబేట్, చిత్ర ప్రదర్శనలు ద్వారా కూడా ఈ విషయంలో పిల్లలకు స్పష్టమైన అవగాహన కల్పించవచ్చు. రేపటి పౌరులు ఈ రోజు నుంచే మానవ విలువలకు కాపలాగా మారితే, భవిష్యత్తులో ఈ దురాచారం తాను తానే కరుగుతుంది. మన నిత్య జీవితంలో కూడా మనం ఈ ఉద్యమంలో భాగస్వాములమవచ్చు. ఇంటిపనికి తీసుకునే పిల్లల గురించి, పని చేసే వారి పరిస్థితుల గురించి గమనించడం, అనుమానం వచ్చిన చోట సంబంధిత సహాయక వ్యవస్థలకు సమాచారం ఇవ్వడం, బానిస శ్రమతో తయారైన వస్తువులను ఉపయోగించకుండా ఉండటం, ఇవన్నీ చిన్న చర్యలే అయినా పెద్ద మార్పుకు నాంది అవుతాయి.

జీవితాన్ని నూతనంగా ప్రారంభించి

బానిసత్వ సంకెళ్లను తెంచుకుని మళ్లీ జీవితాన్ని నూతనంగా ప్రారంభించిన అనేక మంది మన మధ్య ఉన్నారు. వారి ప్రయాణాలు మనకు ప్రేరణ. వారు దాటిన చీకటి దారులు మనకు హెచ్చరిక. వారి గెలుపు మనకు ఆశ. అలాంటి వారిని గౌరవించడం, వారి కథలను సమాజానికి చెప్పడం ద్వారా మరొకరికి వెలుగు చూపించవచ్చు. డిసెంబర్ రెండో తేదీ ఒక క్యాలెండర్ తేదీ మాత్రమే కాదు. మనిషి స్వేచ్ఛకు ఇచ్చే విలువను గుర్తు చేసే రోజు. ఒక రోజుకే పరిమితం కాకుండా, ప్రతి రోజూ మన ఆలోచనలలో, మన చర్యలలో, మన బాధ్యతలలో బానిసత్వ నిర్మూలన భావన నిలిచిపోతే, ఆ రోజు నిజమైన మానవ విజయంగా మారుతుంది. స్వేచ్ఛ అనేది కొందరికి మాత్రమే దక్కే వరం కాకూడదు. అది ప్రతి మనిషికి జన్మ హక్కు. ఆహారం వంటి ప్రాథమిక అవసరంలా స్వేచ్ఛ కూడా ప్రతి ఒక్కరికి అందిన రోజే, నిజమైన అర్థంలో బానిసత్వం ఈ భూమి మీద మాయమవుతుంది.

(నేడు అంతర్జాతీయ బానిసత్వ నిర్మూలన దినోత్సవం)

(వ్యాస రచయిత ప్రముఖ సాహితీవేత్త, సామాజిక విశ్లేషకులు తెలంగాణ సాహితీ సంఘం అధ్యక్షులు)

లేఖ



భూముల పేరుతో వ్యాపారం

నేటి సమాజంలో సగటు వేతన జీవులకు, విశ్రాంత ఉద్యోగులకు తమకు వచ్చిన ఆదాయంలో పొదుపు చేసుకోవాలని, తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందవచ్చని బంగారం, మ్యూచువల్ ఫండ్స్, రియల్ ఎస్టేట్ లో పెట్టుబడులు పెడుతున్నారు. ముఖ్యంగా రిటైర్డ్ ఉద్యోగులు పదవీ విరమణతో వచ్చిన పీఎఫ్, గ్రాట్యుటీ డబ్బుతో భూమి కొని తమ వారసులకు బహుమానం ఇవ్వడం మంచి రిటర్న్స్ వస్తాయని నమ్ముతున్నారు. ఉద్యోగస్తులు భూమిపై ఉన్న మోజుతో బ్యాంకులో అప్పు చేస్తున్నారు. ప్రజల బలహీనతలు ఆసరా చేసుకున్న బడా పారిశ్రామికవేత్తలు, హైదరాబాద్ చుట్టూ వంద కిలోమీటర్ల పరిధిలో వికారాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి జిల్లాలో వేల ఎకరాల వ్యవసాయ భూములను రైతుల వద్ద తక్కువ ధరలో కొనుగోలు చేసి, ఫార్మ్ ల్యాండ్స్ ఏర్పాటు చేస్తున్నారు. వెంచర్లలలో గంధం చెట్లు, పండ్ల మొక్కలు నాటుతామని, రిసార్ట్, చిల్డ్రన్ పార్క్, కాటేజ్, గృహాలు నిర్మిస్తామని భారీ ఎత్తున రంగుల బ్రోచర్లు ప్రచురించి, ఏజంట్లను నియమించుకుంటున్నారు. ప్రతి ఆదివారం సైట్ విజిట్ అని కార్లలో తీసుకొని వెళ్లి, అక్కడ భోజన ఏర్పాట్లు బ్రోచర్లను చూసి ఏజంట్ల మాటలు నమ్మి అమాయక ప్రజలు భూమిపై లక్షలాది రూపాయాలు పెట్టుబడి పెడుతున్నారు.

చట్టాలను ఖచ్చితంగా అమలు పరిచాలి

భూమి కొనుగోలు చేసిన వారికి 'బై బ్యాక్ స్కీం' పేరుతో ప్రతి నెల బ్యాంక్ లో కొంత డబ్బు కొన్ని సంవత్సరాలు బ్యాంక్ ఖాతాలో వేస్తామని, సంవత్సరాలు గడిచిన తరువాత పెరిగిన గంధం చెట్లకు ఒక కోటి రూపాయలు వస్తాయని చెప్పడం. అమ్మిన భూములను అధికారుల వద్ద రిజిస్ట్రేషన్ చేసి రైతు పాస్ బుక్, ఖాతా నంబర్ కూడా ఇస్తున్నారు. కొన్ని నెలలు ప్రతి నెల లీజ్ అమౌంట్ కొనుగోలుదారుని ఖాతాలో జమ చేయడం జరిగిన తరువాత రాను రాను లీజ్ అమౌంట్ జమ చేయక పోవడం, యేండ్లు గడిచినను మొక్కలు నాటక పోవడం, కేవలం కాగితాలకే పరిమితమైన భూమి ఉండటం, కొన్న భూమి ఎక్కడ ఉందో? భూమికి సరిహద్దులు చూపించకపోవడం జరుతుంది. ఫార్మ్ ల్యాండ్ ఆఫీసులకు వినియోగదారులు వెళితే తాళాలు వేసి ఉంచడం తరచుగా కనబడే వ్యవహారం. ఈలాంటి కోట్లాది రూపాయల కుంభకోణాలకు తెర దించాలని భూ భారతి లాంటి చట్టాలను ఖచ్చితంగా అమలు పరిచి, ఫార్మ్ ల్యాండ్ వ్యాపారాన్ని నిషేదించి మోసపోయిన బాధితులను ఆదుకోవాలని కోరుతున్నారు.



- ఆళవందార్ వేణు మాధవ్
8686051752, హైదరాబాద్

రచయితలకు మనవి

ప్రతిపక్షం ఎడిట్ పేజీ 'ఓపెన్ వాయిస్'కు, సాహిత్య పేజీ 'బహుళ'కు తమ రచనలు పంపగోరువారు ఈ కింది చిరునామాకు పంపించగలరు. వీలును బట్టి ప్రచురించగలము. పుస్తక సమీక్షకులు మా చిరునామాకు పోస్టు ద్వారా గానీ, కొరియర్ ద్వారా గానీ రెండు పుస్తకములు తప్పక పంపించగలరు.

రచనలు పంపాల్సిన చిరునామా

ppbahula@gmail.com

ప్రాంతీయం





పడమటి ఆంజనేయ స్వామి దేవాలయంలో సీఎం ప్రత్యేక పూజలు

ప్రతిపక్షం ప్రతినిధి, నారాయణపేట్, డిసెంబర్ 1: నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణంలోని పడమటి ఆంజనేయ స్వామి దేవాలయంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం మక్తల్ పట్టణంలోని వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయడానికి హాజరైన సీఎం ఇక్కడి శ్రీశ్రీశ్రీ పడమటి ఆంజనేయ స్వామి ఆలయంలో స్వామిని దర్శించుకున్నారు. ఆలయంలో సీఎం పేరిట అర్చన చేసిన అర్చకులు ఆయనను వేదమంత్రాలతో ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అంతకు ముందు సీఎం ఎ .రేవంత్ రెడ్డికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మంత్రులు డాక్టర్ వాకాటి శ్రీహరి, జూపల్లి కృష్ణారావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జిల్లా ఇంచార్జీ మంత్రి దామోదర రాజనర్సింహ, తో పాటు ఉమ్మడి పాలమూరు జిల్లా ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



ప్రభుత్వ భూముల కబ్జాకు ప్రయత్నాలు

- కేసులుండగానే అమ్మకాలు.. నిర్మాణాలు
- హైడ్రా ప్రజావాణిలో 47 ఫిర్యాదులు

ప్రతిపక్షం, సిటీబ్యూరో, డిసెంబర్ 1: ప్రభుత్వ భూమి ఎక్కడ ఉంది.. లిటిగేషన్ భూములు, వివాదాలు ఎక్కడెక్కడ ఉన్నాయి.. ఇలా వివరాలు తెలుసుకోవడం అక్కడ కబ్జాలకు పాల్పడడం బడాబాబులకు పరిపాటిగా మారింది. కేసులు, వివాదాలంటూ దశాబ్దాలుగా పరిష్కారం కాకుండా జాగ్రత్త పడడం.. తర్వాత వాటిని గుట్టు చప్పుడు కాకుండా సొంతం చేసుకోవడం జరిగిపోతోందంటూ పలువురు హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ స్థలాలు, పార్కులు, రహదారుల పక్కనే ఉన్న ప్లాట్లు కొనడం.. తర్వాత ఇష్టానుసారం జరిగి నిర్మాణాలు చేపట్టడంపై ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. ఎల్ ఆర్ ఎస్ లేకపోవడంతో అలా కబ్జా చేసిన భూములను సొంతం చేసుకోలేకపోతున్నారు కాని.. లేని పక్షంలో ఖాళీ స్థలాలు మిగిలేవి కాదని పలువురు పేర్కొన్నారు. కబ్జాలకు ఏది అనర్హం అనేట్టు చెరువులను, నాలాలు, రహదారులను కూడా వదలడం లేదని ఫిర్యాదు చేస్తున్నారు. సోమవారం హైడ్రా ప్రజావాణికి 47 ఫిర్యాదులందాయి. వీటిని హైడ్రా అడిషనల్ డైరెక్టర్ వర్ల పాపయ్య పరిశీలించి.. పరిష్కార బాధ్యతలను సంబంధిత అధికారులకు అప్పగించారు.



జర్నలిస్టుల మహా ధర్నాను విజయవంతం చేయండి

- టీయూడబ్ల్యూజే (ఐజేయు)

ప్రతిపక్షం ప్రతినిధి, మేడ్చల్, డిసంబర్ 1: జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ టీయూడబ్ల్యూజే ఐజేయు ఆధ్వర్యంలో డిసెంబర్ 3న రాష్ట్ర సమాచార శాఖ ఐజేయుకమిషనర్ కార్యాలయం ముందు చేపట్టనున్న జర్నలిస్టుల మహా ధర్నాను విజయవంతం చేయాలని టియుడబ్ల్యూజే మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గడ్డమీది బాలరాజ్, దొంతుల వెంకట్రాంరెడ్డిలు పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో డిసెంబర్ 3న తలపెట్టిన మహా ధర్నా కు సంబంధించిన పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతం నుంచి మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయానికి జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టులు అత్యంత నిరాధారణకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో జర్నలిస్టులకు అమలైన సంక్షేమ పథకాలను సైతం తెలంగాణ రాష్ట్రం వచ్చాక అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులకు గుర్తింపు కార్డులకు సంబంధించి అక్రిడేషన్ పాలసీ తీసుకురావడంలో , ఆరోగ్య బీమా పథకం, వృత్తి కమిటీల పునరుద్ధరణ, జర్నలిస్టుల భద్రత ఇండ్లు ఇండ్ల స్థలాల మంజూరు, చిన్న మధ్యతరగతి పత్రికలను ఆదుకునే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచినా నిర్లక్ష్యం వహించడంపై జర్నలిస్టులను ఆందోళనకు గురి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర కోశాధికారి మోతె వెంకట్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు, కార్యదర్శి వెంకట్ రామ్ రెడ్డి, జాతీయ కౌన్సిల్ సభ్యులు నాగేంద్ర చారి, జిల్లా స్టాఫర్లు కృష్ణ, రవి, రామారావు, రచ్చ శ్రీనివాస్, రవికిరణ్ రెడ్డి, రామకృష్ణ, యాదగిరి, జిల్లా కమిటీ నాయకులు వెంకట్ రెడ్డి, నర్సింగ్ రావు, గిరి బాబు, రవి, శ్రీధర్, మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి
ప్రజావాణి

ప్రతిపక్షం, సంగారెడ్డి ప్రతినిధి , డిసెంబర్ 1: జిల్లా ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు, సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజావాణి / గ్రీవెన్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపిఎస్. ఈ సందర్భంగా ఫిర్యాదుదారుల నుండి నేరుగా ఫిర్యాదులను స్వీకరించి, వారి సమస్యలను ఓపికగా విని, సమస్యలు తలెత్తడానికి గల కారణాలపై సంబంధిత ఎస్హెచ్ఓలతో ప్రత్యక్షంగా ఫోన్ ద్వారా మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఫిర్యాది సమస్యను ఓపీగా విని, సమస్యల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని, ప్రతి కేసును పారదర్శకంగా దర్యాప్తు చేస్తూ.. బాధితులకు బాసటగా నిలవాలని ఎస్. హెచ్.ఓ లకు సూచనలు చేశారు. ప్రజావాణి కార్యక్రమం ద్వారా వచ్చిన ప్రతి ఫిర్యాదు పురోగతిని నిరంతరం సమీక్షిస్తూ, సత్వర పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు.



బ్రిడ్జి పనులను పర్యవేక్షించిన ఎమ్మెల్యే వివేకానంద్

ప్రతిపక్షం, కుత్బుల్లాపూర్, డిసెంబర్ 1: సుభాష్ నగర్ పైప్లైన్ రోడ్డులో నూతనంగా చేపడుతున్న స్టీల్ బ్రిడ్జి నిర్మాణ పనులను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ సోమవారం వివిధ శాఖల అధికారులతో క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉండే ఈ స్టీల్ బ్రిడ్జి నిర్మాణ పనులను దాదాపు 56 కోట్ల రూపాయలతో చేపడుతున్నామని తెలిపారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. ఈ బ్రిడ్జి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయడం ద్వారా ట్రాఫిక్ రద్దీని తగ్గించడంతో పాటు ప్రజలకు సౌకర్యంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పేట్ బషీరాబాద్ ఏసిపి వెంకట్ రాంరెడ్డి, మేడ్చల్ ట్రాఫిక్ సీఐ మధుసూదన్, జీహెచ్ఎంసీ ప్రాజెక్ట్స్ ఈఈ శ్రీనాథ్ రెడ్డి, డీఈఈ వెంకట రమణ, ఏఈఈ శోభన్ జిహెచ్ఎంసి ఈఈ లక్ష్మీ గణేష్, డీఈ పాపమ్మ తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం

ప్రతిపక్షం ప్రతినిధి, మేడ్చల్, డిసెంబర్ 1: మేడ్చల్ నియోజకవర్గం నాగారం మున్సిపాలిటీలోని 5వ వార్డ్ శ్రీనివాస్ నగర్ కాలనీలో నిర్మితమైన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ పూజా కార్యక్రమాలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేడ్చల్, మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ హాజరై ప్రత్యేక పూజలు చేసి, లబ్ధిదారుల ఇళ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద కుటుంబాలకు మరిన్ని ఇండ్లు అందేలా కృషి చేస్తామని తెలిపారు. అనంతరం లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగారం మున్సిపాలిటీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, నాగారం మున్సిపాలిటీ మాజీ వైస్ ఛైర్మెన్ మల్లేష్ యాదవ్, మాజీ కౌన్సిలర్లు స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, మహిళా సంఘాలు, గ్రామ పెద్దలు, లబ్ధిదారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



డబుల్ బెడ్రూం ఇండ్ల కోసం డిప్యూటీ మేయర్‌కు వినతిపత్రం

ప్రతిపక్షం, హైదరాబాద్, డిసెంబర్ 1 : బాగ్‌లింగంపల్లి శ్యామ్ ప్రసాద్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు సోమవారం గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) ప్రధాన కార్యాలయంలో డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. శ్యామ్ ప్రసాద్ నగర్‌లో సుమారు 30 ఏళ్లుగా ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకుని వందలాది కుటుంబాలు నివసిస్తున్నాయని వివరించారు. గత దశాబ్దాలుగా పలువురు ప్రజాప్రతినిధులు పక్కా ఇళ్లు అందజేస్తామని హామీలు ఇచ్చినా ఇప్పటివరకు ఎటువంటి చర్యలు లేవని బస్తీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. తమ కుటుంబాల భవిష్యత్తు కోసం ఎన్నో కష్టాలు పడుతున్నప్పటికీ ప్రభుత్వ సహాయం అందకపోవడం తీవ్ర నిరాశ కలిగిస్తున్నదని వారు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో, శ్యామ్ ప్రసాద్ నగర్‌లోనే డబుల్ బెడ్‌రూం ఇండ్లు కేటాయించాలేని పక్షంలో ప్రభుత్వం తరఫున ఇతర అనుకూల ప్రదేశంలో డబుల్ బెడ్‌రూం గృహాలు కట్టించి కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి మాట్లాడుతూ, బస్తీవాసుల సమస్యలను ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, వారికి తగిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.



ఉత్తమ పోలీస్ స్టేషన్‌గా శామీర్‌పేట్ పోలీస్ స్టేషన్

- దేశంలో ఏడో ర్యాంక్ తెలంగాణలో మొదటి స్థానం

ప్రతిపక్షం ప్రతినిధి, మేడ్చల్, డిసంబర్ 1: దేశవ్యాప్తంగా మినిస్ట్రీ ఆఫ్ హోమ్ అఫైర్స్ ఎంపిక చేసిన ఉత్తమ పోలీస్ స్టేషన్లలో శామీర్పేట్ పోలీస్ స్టేషన్ ఏడో స్థానాన్ని, తెలంగాణలో మొదటి స్థానాన్ని సాధించింది. పోలీస్ స్టేషన్ పనితీరు, రికార్డుల నిర్వహణ, బాధితులతో మర్యాద పూర్వకంగా వ్యవహరించడం, ఫిర్యాదులకు సమయానుకూల పరిష్కారం చూపించడం వంటి అంశాలను ఎంహెచ్ఏ పరిగణనలోకి తీసుకుంది. అలాగే స్టేషన్ పరిసరాల పరిశుభ్రత, గార్డెనింగ్, సిబ్బంది నైపుణ్యం వంటి అంశాలు కూడా పరిశీలనలో ఉన్నాయి. ప్రతి సంవత్సరం దేశవ్యాప్తంగా 10 ఉత్తమ పోలీస్ స్టేషన్లను ఎంపిక చేసే ఈ ప్రక్రియలో, సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌కు చెందిన శామీర్పేట్ పోలీస్ స్టేషన్ రాష్ట్రంలో అగ్రస్థానాన్ని, దేశంలో ప్రతిష్టాత్మకమైన ఏడో ర్యాంకును సాధించడం విశేషం. ఈ సందర్భంగా మేడ్చల్ డీసీపీ కోటిరెడ్డి, ఏడీసీపీ మేడ్చల్ పురుషోత్తం, ఏసీపీ మేడ్చల్ బాలగంగిరెడ్డి, శామీర్పేట్ ఇన్స్పెక్టర్ శ్రీనాథ్‌తో పాటు సిబ్బందిని అభినందించారు.

జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికై 3 న మహా ధర్నా

ప్రతిపక్షం, చేవెళ్ల, డిసెంబర్1: జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం తీవ్రమైన నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శిస్తున్నదని టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు ఎండీ సలీమ్ పాషా అన్నారు.సోమవారం చేవెళ్ల నియోజకవర్గ పరిధిలోని షాబాద్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డిసెంబర్ 3 న జరిగే మహా ధర్నా పోస్టర్ ను శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొండా విజయ్ కుమార్ తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సలీమ్ పాషా మాట్లాడుతూ... పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో గత అనేక సంవత్సరాలుగా అత్యంత నిరాదరణకు గురైన వర్గం జర్నలిస్టులేననడంలో ఎంత మాత్రం సందేహం లేదన్నారు. తెలంగాణ ఉద్యమంలో కీలక భూమిక పోషించిన జర్నలిస్టుల జీవితాలు గత పుష్కర కాలంలో ఏ మాత్రం మెరుగుపడలేదని ఉమ్మడి రాష్ట్రంలో పొందిన ఆరోగ్య బీమా వంటి సౌకర్యాలు సైతం అందకుండా పోయాయన్నారు. నాడు పోరాటాల ద్వారా సాధించుకున్న అనేక వృత్తి సౌకర్యాలు సైతం మాయమైపోయాయన్నారు.. ఉద్యమ కాలంలోనూ ఆ తర్వాత పదేళ్ల పాలనలోనూ బీఆర్ఎస్ ఇచ్చిన హామీలు కాగితాలకే పరిమితమైపోయాయని ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సైతం అదే బాటలో



పయనిస్తున్నది ఆవేదన వ్యక్తం చేశారు. నూతన పాలసీని రూపొందించి అక్రెడిటేషన్లు జారీ చేయడం ఆరోగ్య భద్రత కల్పించడం ఇళ్ల స్థలాలు మంజూరు చేయడం అనేక వృత్తి కమిటీలను పునరుద్ధరించడం వంటి కనీస సౌకర్యాలు కల్పనలో ప్రభుత్వం తీవ్రమైన అలక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నదని మండిపడ్డారు.మీడియా విషయాలను పట్టించుకోవాల్సిన సమాచార శాఖ కమిషనర్లను తరచూ మార్చడం ఆ శాఖను నిర్వహిస్తున్న మంత్రి దాని మీద దృష్టి సారించకపోవడం జర్నలిస్టులలో ఆందోళన కలిగిస్తుందన్నారు.. శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొండా విజయ్ కుమార్ మాట్లాడుతూ కొత్త ప్రభుత్వం కదా అని ఇన్నాళ్లు ఓపిక పట్టామని ప్రభుత్వం పాతది అయిపోయిన కనీసం కొత్త అక్రిడేషన్ లు కూడా పొందలేక పోయాం అని ఆవేదన వ్యక్తం చేశారు.మన జిల్లాలోనే కాకా రాష్ట్ర వ్యాప్తంగా తీవ్రమైన పని వత్తిడి కారణంగా మన జర్నలిస్టులు కుటుంబ సభ్యులు పిట్టల్ల రాలుతున్నారని,హెల్త్ కార్డులు రాక ఖరీదైనా వైద్యం చేయించుకోలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డిసెంబర్ 3 న జరిగే ధర్నాకు శేరిలింగంపల్లి నుండి పెద్ద ఎత్తున జర్నలిస్టులు తరలి రావాలని,పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు రాంచంద్రయ్య గోపాల్ రవీందర్ గౌడ్ రమేష్ యాదవ్ మల్లికార్జున్ శ్రీనివాస్ వెంకటేష్ కరుణాకర్ చారి లక్ష్మణ్ శ్రవణ్ రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.



నామినేషన్ కేంద్రాన్ని సందర్శించిన డీసీపీ

ప్రతిపక్షం, మొయినాబాద్, డిసెంబర్ 1 : మండల పరిధిలోని బాకారం నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని సోమవారం రాజేంద్రనగర్ డీసీపీ యోగేష్ గౌతమ్ సందర్శించారు. ఎన్నికల కోడ్ అమలు ఉన్న కారణంగా అందుకనుగుణంగా అధికారులు వ్యవహరించాలని సూచించారు.లోటుపాట్లకు తావు లేకుండా పర్యవేక్షించాలన్నారు. ఆయనతో పాటు చేవెళ్ల ఏసీపీ కిషన్, మొయినాబాద్ సీఐ పవన్ కుమార్ రెడ్డి, పోలీస్ సిబ్బంది తదితరులున్నారు.

“



2030 నాటికి హెచ్ఐవీ రహిత రాష్ట్రమే లక్ష్యంగా కృషి చేస్తున్నాం. హెచ్ఐవీ పాజిటివిటీ రేటు 0.10 శాతం నుంచి 0.04 శాతానికి తగ్గింది. కొత్త కేసుల్లో ఐటీ ఉద్యోగులు ఉండటం ఆందోళనకరం. సేఫ్ సెక్స్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి. దాదాపు 42వేల మంది హెచ్ఐవీ బాధితులకు పెన్షన్లు ఇస్తున్నాం. త్వరలో మిగిలిన అర్హులైన వారికీ పెన్షన్ల మంజూరుకు చర్యలు తీసుకుంటున్నాం.

- ఏపీ మంత్రి సత్యకుమార్ యాదవ్

ప్రాంతీయం

జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలు

- జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్



ప్రతిపక్షం, సంగారెడ్డి ప్రతినిధి, డిసెంబర్ 1: శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల పాటు అనగా డిసెంబర్ 1వ తేది నుండి 31 వరకు సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా 30, 30(ఎ) పోలీసు యాక్ట్ 1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఒక ప్రకటనలో తెలియజేశారు. కావున సంగారెడ్డి జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు పోలీసుల ముందస్తు అనుమతి లేనిది ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్స్, సభలు, సమావేశాలు నిర్వహించరాదని, శాంతి భద్రతలకు భంగం కలిగే విధంగా, ప్రజాధనానికి నష్టం కల్గించే, ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేపట్టకూడదన్నారు. జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు ఇట్టి విషయంలో పోలీసు వారికి సహకరించవలసిందిగా ఎస్పీ సూచించారు. అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరిత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా స్థానిక సంస్థలకు సంబంధించి ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున, ఇతర వ్యక్తులను గానికి, రాజకీయ పార్టీలను గానికించపరిచే విధంగా వ్యాఖ్యలు చేసినా, సామాజిక మాధ్యమాలలో పోస్టులు పేటిన చట్ట రిత్య కఠిన చర్యలు తప్పవని, జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి కఠినంగా అమలు చేయడం జరుగుతుందని ఎస్పీ అన్నారు.



క్రీడల ద్వారా శారీరక దారుఢ్యం, మానసిక స్థైర్యం

- విద్యార్థి దశ నుండే క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలి
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- బీరంగూడలో ఘనంగా ముగిసిన 4వ వరల్డ్ పవర్ లిఫ్టింగ్ కాంగ్రెస్ రాష్ట్ర స్థాయి ఓపెన్ ఛాంపియన్షిప్ పోటీలు
- విజేతలకు సొంత నిధులచే రెండు లక్షల రూపాయల నగదు బహుమతులు అందజేత

ప్రతిపక్షం, సంగారెడ్డి ప్రతినిధి, డిసెంబర్ 1: ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు చదువుతోపాటు క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలని, ఇందుకు తల్లిదండ్రులు సంపూర్ణ సహకారం అందించాలని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం సాయంత్రం అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని బీరంగూడ బాలాజీ ఫంక్షన్ హాలులో వరల్డ్ పవర్ లిఫ్టింగ్ కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 4వ ఓపెన్ స్టేట్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్ పోటీల ముగింపు కార్యక్రమానికి ఎమ్మెల్యే జీఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం విజేతలకు రెండు లక్షల రూపాయల సొంత నగదు తో నగదు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి పోటీలకు పటాన్చెరు వేదికగా నిలవడం సంతోషకరమన్నారు. నేటితరం యువత మొబైల్ ఫోన్లు, డ్రగ్స్, బెట్టింగ్లు, రీల్స్ అంటూ తమ విలువైన యవ్వనాన్ని కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బాల్యం నుండే పిల్లలకు క్రీడలపై ఆసక్తి పెంపొందించేలా తల్లిదండ్రులు సంపూర్ణ సహకారం అందించాలన్నారు. నియోజకవర్గంలో క్రీడల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందించడంతోపాటు నిరుపేద క్రీడాకారులకు ఆర్థిక సహకారం అందిస్తున్నామని తెలిపారు. నియోజకవర్గం వ్యాప్తంగా ఐదు మినీ స్టేడియాలు నిర్మిస్తున్నామని పటాన్చెరులో ఏడు కోట్ల యాభై లక్షల రూపాయలతో మైత్రి స్టేడియం ఆధునికరించడం జరిగిందని గుర్తుచేశారు. స్వతహాగా క్రీడాకారుడైన తాను క్రీడల అభివృద్ధికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని తెలిపారు. క్రీడ పోటీల నిర్వాహకురాలు ఇంటూరి రేఖను ప్రత్యేకంగా అభినందించారు.



బీఆర్ఎస్ లో చేరిన సర్పంచ్ అభ్యర్థి నీల వెంకటేశం

ప్రతిపక్షం, చిట్యాల, డిసెంబర్ 1: రామన్నపేట మండలం, సర్నేనిగూడెం గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన నీల వెంకటేష్‌కు నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య బీఆర్ఎస్ పార్టీ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా వెంకటేశం కు నార్కెట్పల్లి లోని తన నివాసంలో సోమవారం గులాబీ కండువా కప్పి, అభినందనలు తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పార్టీ నాయకులు సమిష్టిగా పనిచేసి వెంకటేశం విజయానికి కృషి చేయాలన్నారు.



రేషన్ డీలర్ షిప్ నియామకాన్ని రద్దు చేయాలి

- ఇన్చార్జి తహశీల్దార్ కు వినతి

ప్రతిపక్షం, చిట్యాల, డిసెంబర్ 1: నిబంధనలకు విరుద్ధంగా స్థానికేతర మహిళకు రేషన్ (షాప్ నెంబర్, 31) డీలర్ షిప్ ను ఇవ్వడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేస్తూ... బీజేపీ నాయకుడు, తెలంగాణ మలిదశ ఉద్యమ నేత కూనూరు సంజయ్ దాస్, బీజేపీ చిట్యాల పట్టణ అధ్యక్షుడు గుండాల నరేష్‌గౌడ్ సోమవారం ఇన్చార్జి తహశీల్దారు విజయకు వినతిని అందించారు. కనీసం నోటిఫికేషన్ కూడా ఇవ్వకుండా నియామకం జరిపారని తెలిపారు. వెంటనే డీలర్ షిప్ నియామకాన్ని రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. గత కొన్నేళ్లుగా రేషన్ షాప్ నెంబర్: 4, డీలర్ షిప్ ఖాళీగా ఉందని, 3వ షాపు డీలర్ రెండు షాపులను నిర్వహిస్తున్నందున, 4వ షాపుకు డీలర్ ను నియమించాలని వారు వినతిపత్రంలో పేర్కొన్నారు.

గ్లోబల్ సమ్మిట్ పనులు వేగవంతం చేయాలి

- ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ కమిషనర్ శశాంక్



ప్రతిపక్షం ప్రతినిధి, రంగారెడ్డి, డిసెంబర్ 1: రంగారెడ్డి జిల్లా కందుకూర్ మండలం ఫ్యూచర్ సిటీలో నిర్వహించే గ్లోబల్ సమ్మిట్ కు సంబంధించి పూర్తి కానీ పనులను వేగవంతగా పూర్తి చేయాలని, అధికారులు సమన్వయంతో పని చేయాలని ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ కమిషనర్ శశాంక సంబంధిత అధికారులకు సూచించారు. సోమవారం రంగారెడ్డి జిల్లా కందుకూర్ మండలం ఫ్యూచర్ సిటీలో డిసెంబర్ 8,9 తేదీలలో నిర్వహించే గ్లోబల్ సమ్మిట్ పై ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ కమిషనర్ శశాంక, రాచకొండ పోలీసు కమిషనర్ సుధీర్ బాబు, అడిషనల్ డీజీ డీఎస్ చౌహాన్లతో కలిసి అన్ని విభాగాల జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్లోబల్ సమ్మిట్ పనులు వేగవంతంగా పూర్తి చేసేలా అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని, అధికారుల నిరంతర పర్యవేక్షణ ఉండాలని సూచించారు. వివిధ దేశాల నుండి, రాష్ట్రాల నుండి వచ్చే అతిథులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా అన్నీ రకాల సదుపాయాలను కల్పించాలని సూచించారు. విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా చూడాలని, ఇంటర్నెట్ సౌకర్యంలో అంతరాయం లేకుండా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. రవాణా సౌకర్యం, త్రాగునీరు, మరుగుదొడ్లు, హెలిప్యాడ్లు, పార్కింగ్ స్థలాల ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను కోరారు. మెడికల్ సిబ్బందితో అవసరమైన వద్ద శిబిరాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి ఒక్కరూ తమ విధులని బాధ్యతో నిర్వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో ప్రోటోకాల్ సెక్రటరీ నర్సింహా రెడ్డి, అధికారులు ప్రేమ్ రాజ్, హైదరాబాద్ మెట్రోపాలిటన్ నీటి సరఫరా బోర్డు ఎండి కె.అశోక్ రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రా రెడ్డి, ఆర్ అండ్ బి, ఫైర్ సేఫ్టీ, ట్రాన్స్పోర్ట్, ఆర్టీసీ, టిజిఎస్పీడిసిఎల్, టూరిజం, ఆరోగ్య శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

నేషనల్ హైవే65 పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ ప్రావీణ్య
- NH-65 పనుల పురోగతిపై కలెక్టర్ సమీక్ష



ప్రతిపక్షం, సంగారెడ్డి ప్రతినిధి, డిసెంబర్ 1: జిల్లాలో ఎన్ హెచ్ 65 పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సంబంధిత అధికారులకు ఆదేశించారు. సంగారెడ్డి జిల్లా పరిధిలో జరుగుతున్న జాతీయ రహదారి-65 విస్తరణ, అభివృద్ధి పనుల పురోగతిని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో నేషనల్ హైవే అథారిటీ విభాగం, విద్యుత్, ట్రాఫిక్, పోలీసు , తదితర అనుబంధ శాఖల అధికారులతో నిర్వహించిన సమావేశంలో సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ రహదారి పనులు జిల్లాలో కీలకమైనవని, ఏవిధమైన జాప్యం లేకుండా పనులను వేగవంతం చేయాలని సూచించారు. ప్రాజెక్టు పనులను ముందుగానే సమగ్ర ప్రణాళికతో అమలు చేయాలని, ఆయా శాఖల మధ్య సమన్వయం అవసరమని తెలిపారు. హైవే పనుల కారణంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా లైన్ డిపార్ట్మెంట్స్ అన్ని సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. హైవే పనులను త్వరిత గతిన పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు సూచించారు. అధికారులు ఈ సందర్భంగా చేపట్టిన పనుల పురోగతి, పెండింగ్‌లో ఉన్న పనులు, భూ సేకరణ, యుటిలిటీల మార్పిడి వంటి అంశాలను కలెక్టర్‌కు వివరించారు. ఆయా అంశాలకు సంబంధించి కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులకుపలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ (రెవిన్యూ) మాధురి, అడిషనల్ ఎస్పీ రఘునందన్ రావు, నేషనల్ హైవే అథారిటీ ఎస్ ఈ ధర్మారెడ్డి, ఈఈ రమేష్, ఎగ్జిక్యూటివ్ కన్సల్టెంట్ శాస్త్రి, సంగారెడ్డి ఆర్ డి ఓ రాజేందర్,వక్ఫ్ బోర్డ్, దేవాదాయ, విద్యుత్, ట్రాన్స్పోర్ట్ తదితర విభాగాల అధికారులు,సంబంధిత మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దార్లు పాల్గొన్నారు.

జర్నలిస్టుల మహా ధర్నాను జయప్రదం చేయాలి

ప్రతిపక్షం, చిట్యాల, డిసెంబర్ 1: దీర్ఘకాలికంగా పెండింగులో ఉన్న జర్నలిస్టుల ప్రధాన సమస్యల పరిష్కారానికై డిసెంబర్ 3న, మసాబ్ ట్యాంక్, సమాచార కమిషనర్ కార్యాలయం ముందు టీయూడబ్ల్యూజే (ఐజేయూ) ఆధ్వర్యంలో జరిగే మహా ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు ఏళ్ల బయన్న విజ్ఞప్తి చేశారు. అక్రిడేషన్, హెల్త్ కార్డులు, ఇండ్ల స్థలాల వంటి కీలకమైన విషయాల్లో ప్రభుత్వం ఎటువంటి నిర్ణయాలు తీసుకోకపోవడం పట్ల ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. ధర్నా శాంతియుతంగా ఉ. 10:30 నుండి మ. 1:30 వరకు కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు. జర్నలిస్టు సోదరులందరూ సకాలమునకు విచ్చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

అంబేద్కర్ భవన్ నిర్మాణం పూర్తి చేస్తా

- చిత్తశుద్ధి లేని పార్టీల వల్ల పనులు నిలిచిపోయాయి.
- అవకాశం ఇవ్వండి, నిర్మాణం పూర్తి చేసి చూపిస్తా..
- సర్పంచ్ అభ్యర్థి పూనెం ప్రదీప్ కుమార్ హామీ



భద్రాచలం, ప్రతిపక్షం: భద్రాచలం పట్టణంలోని భగవాన్ దాస్ కాలనీ నందు గత 25 సంవత్సరాల నుండి ఎటువంటి పురోగతి లేకుండా ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ నిర్మాణాన్ని ఒక్క సంవత్సరంలోపు పూర్తి చేసి భద్రాచలం ప్రజలకు అందజేస్తానని భద్రాచలం స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి పూనెం ప్రదీప్ కుమార్ అన్నారు. సుమారు 25 సంవత్సరాల క్రితం నుండి ఖాళీగా ఉన్న స్థలంలో సున్నం రాజయ్య భద్రాచలం శాసనసభ్యులుగా ఉన్న సమయంలో పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ నందు మూడు రోజులు నేను, అల్లాడి పౌల్ రాజు, కొంతమంది మిత్రులం కలిసి నిరాహార దీక్ష చేసి సున్నం రాజయ్యకు వినతిపత్రం అందించడం జరిగిందని, దానికి స్పందించిన సున్నం రాజయ్య అసెంబ్లీ లో ప్రస్తావించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆడిటోరియం అండ్ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం నిధులు తీసుకురావడం జరిగిందన్నారు. అప్పటినుండి అనేక ఆటుపోట్ల మధ్య కమ్యూనిటీ హాల్ నిర్మాణం అసంపూర్తిగా నిలిచిపోయి ఉండడం బాధాకరమన్నారు. అనేకమంది అంబేద్కర్ అభిమానులు అంబేద్కర్ భవన్ ను పూర్తి చేయమని ఎన్నో వినతి పత్రాలు ఇచ్చిన పట్టించుకున్న నాథుడే లేకుండా పోయాడని ఆవేదన వ్యక్తం చేశారు. జరగనున్న సర్పంచ్ ఎన్నికలలో నాకు ఓటు వేసి గెలిపించినట్లయితే ఒక సంవత్సరంలో అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ ని పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకు వస్తానని ఆయన హామీ ఇచ్చారు. టిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు చిత్తశుద్ధితో వ్యవహరించకపోవడంతోనే కమ్యూనిటీ హాల్ నిర్మాణం అసంపూర్తిగా ఉండి భారతరత్న, బాబాసాహెబ్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు అవమానం కలిగేలా ఉందన్నారు. ఓటు వేయండి. ఒక్క అవకాశం ఇవ్వండి అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ మీకు అందుబాటులోకి తీసుకువచ్చి అతి తక్కువ ఖర్చులో అన్ని కార్యక్రమాలు నిర్వహించుకునే విధంగా కార్యాచరణ రూపొందిస్తామని ఆయన తెలిపారు.

ఏసీబీ అధికారి ముసుగులో వసూళ్లు

- ఐదుగురి ముఠా అరెస్ట్
- పరారీలో ముగ్గురు నిందితులు
- ప్రధాన నిందితుడిపై 19 కేసులు



ప్రతిపక్షం, వరంగల్ బ్యూరో, డిసెంబర్ 1: ఏసీబీ డీఎస్పీ అధికారిగా నటిస్తూ ప్రభుత్వ అధికారులను బెదిరించి బలవంతపు వసూళ్లకు పాల్పడుతున్న ఘరానా మోసగాడితో సహా ఐదుగురు సభ్యుల ముఠాను వరంగల్ పోలీస్ కమిషనరేట్ టాస్క్ ఫోర్స్ మరియు మిల్స్ కాలనీ పోలీసులు సంయుక్తంగా అరెస్టు చేశారు. ఈ ముఠాలోని మరో ముగ్గురు నిందితులు ప్రస్తుతం పరారీలో ఉన్నారు. పోలీసులు అరెస్టు చేసిన నిందితుల నుంచి ఐదు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిపి సన్‌ప్రీత్ సింగ్ నిందితుల వివరాలను వెల్లడించారు. వేలమద్ది గ్రామం, నల్లమాడ మండలం, సత్యసాయి పుట్టపర్తి జిల్లా, ఆంధ్రప్రదేశ్ కు చెందిన ప్రధాన నిందితుడు రాచంపల్లి శ్రీనివాస్ ఆలియాస్ మంగళ శీను ఆలియాస్ వాసు (45), నవీన్, హారోహళ్లీ తాలూకా, రాంనగర్ జిల్లా, కర్ణాటక, మంగళ రవీందర్, యశ్వంతపూర్, బెంగళూరు, కర్ణాటక. మురళి బెంగళూరు, కర్ణాటక, ప్రసన్న బెంగళూరు, కర్ణాటక రాష్ట్రానికి చెందిన ఐదుగురిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించాము. మరో ముగ్గురు నిందితులు సూర్యప్రకాశ్, తాటిమర్రి వేణు, కొత్తకోట రమణ పరారీలో ఉన్నారు. ప్రధాన నిందితుడు రాచంపల్లి శ్రీనివాస్ ప్రభుత్వ శాఖల్లో ఉన్నత పదవుల్లో ఉన్న అధికారులు, పదవీ విరమణకు దగ్గరగా ఉన్న ఉద్యోగులను లక్ష్యంగా చేసుకునేవాడు. వారికి ఏసీబీ డీఎస్పీనంటూ ఫోన్ చేసి, "మీపై అవినీతి ఆరోపణలు వచ్చాయి, కేసు నమోదు చేయడం జరిగింది. ఈ కేసు నుంచి బయటపడాలంటే డబ్బులు ఇవ్వాల్సి ఉంటుంది" అని బెదిరించి సులభంగా డబ్బు సంపాదించాలని పన్నాగం పన్నాడు. ఈ క్రమంలో వరంగల్ జిల్లా రోడ్డు రవాణా శాఖలో మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న తుమ్మల జైపాల్ రెడ్డిని బెదిరించి వివిధ మార్గాల్లో సుమారు ₹9,96,000 (తొమ్మిది లక్షల తొంభై ఆరు వేల రూపాయలు) దోచుకున్నాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు మిల్స్ కాలనీ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ప్రధాన నిందితుడితో పాటు అతనికి సహకరించిన నలుగురిని అదుపులోకి తీసుకున్నారు.



మరో రెండు నెలల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వర్సిటీని ప్రారంభించనున్నాం. సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు, ఇంజినీరింగ్ చదువులు పూర్తిచేసే విద్యార్థులకు దీని ద్వారా నూతన నైపుణ్యాల్లో శిక్షణ అందిస్తాం. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతిక దూకుడుతో వారంతా నైపుణ్యాలను పెంచుకోక తప్పని పరిస్థితి ఏర్పడింది.

- రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు

ప్రాంతీయం

మూడో విడత కు అధికారులు సిద్ధంగా ఉండాలి

- **జిల్లా కలెక్టర్ హైమవతి**



ప్రతిపక్షం బ్యూరో సిద్దిపేట డిసెంబర్ 1: డిసెంబర్ 3 నుండి మూడో విడత నామినేషన్ ప్రక్రియకు అన్ని ఏర్పాట్లు చేసుకుని సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ హైమవతి అధికారులను ఆదేశించారు.సోమవారం సాయంత్రం సమీకృత జిల్లా కార్యాలయం లో కాన్ఫరెన్స్ హాల్లో గ్రామ పంచాయతీ ఎలక్షన్ సంబంధించి ఎంపిడిఓ, ఎంపీఓ, అర్ఓ, ఏఅర్ఓ ఇతర అధికారుల తో జిల్లా కలెక్టర్ కే. హైమావతి జూమ్ సమావేశం నిర్వహించి అధికారులకు ఎలక్షన్ ప్రక్రియ గురించి దిశా నిర్దేశం చేశారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...మొదటి విడత స్క్రూటినీ ప్రక్రియ గూర్చి ఆరా తీశారు. స్టేట్ ఎలక్షన్ కమిషన్ మార్గదర్శకాల ప్రకారం స్క్రూటినీ ప్రక్రియ మిగతా ప్రక్రియలు జరపాలని తెలిపారు.రెండవ విడత నామినేషన్ లో మంగళవారం ఆఖరు రోజు కావున ఎక్కువ మంది అభ్యర్థులు వచ్చే ఆస్కారం ఉంది కావున అర్ఓ, ఏఅర్ఓ లు వేరు వేరుగా కౌంటర్ లు పెట్టి నామినేషన్లు స్వీకరించాలని నామిని అభ్యర్థులు క్యూ లైన్ లో ఎక్కువ సేపు ఉండకుండా త్వరగా నామినేషన్ స్వీకరించి అప్లికేషన్ క్షుణ్ణంగా పరిశీలించాకే రిసీవ్డ్ స్లిప్ అందజేయాలని ఆదేశించారు. సాయంత్రం 5 గంటల వరకు క్యూ లైన్ లో ఉన్న అభ్యర్థులకు టోకెన్ లు అందజేసి నామినేషన్ లు తీసుకోవాలని సాయంత్రం 5 గంటల తర్వాత వచ్చిన వారికి అనుమతించవదని తెలిపారు. క్లస్టర్ కి 100 మీటర్ల లోపు మార్కింగ్ చేసి నామిని అభ్యర్థితో పాటు ఇద్దరిని మాత్రమే లోపలికి అనుమతించాలని ఎక్కువ మంది గుమిగూడకుండ చూసుకోవాలని తెలిపారు. ఈ రోజు సర్పంచ్, వార్డు సభ్యులకు ఎన్ని నామినేషన్ లు వచ్చాయని ఆరా తీసి అన్నింటిని టి పోల్ అప్లోడ్ పూర్తి చేశాకే ఇంటికెళ్ళలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని మిగిలిన 9 మండలాల్లో డిసెంబర్ 3 నుండి మూడో విడత నామినేషన్ ప్రక్రియకు అన్ని ఏర్పాట్లు చేసుకుని సిద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ రవీందర్, జడ్పిసిఈఓ రమేష్, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, డిఎల్పిఓ లు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో
జరిగేలా కృషి చేయాలి

- **ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఎన్నికల ప్రవర్తన నియమావళి పాటించాలి**
- **జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు**



ప్రతిపక్షం, మెదక్ టౌన్, డిసెంబర్ 1: పంచాయతీ ఎన్నికలను శాంతియుతంగా, ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా నిర్వహించేందుకు ప్రతి ఓటరు, ప్రతి పౌరుడు తప్పనిసరిగా ఎన్నికల నిబంధనలు పాటించాలని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు సూచించారు. సోమవారం మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం లో ఎస్పీ మాట్లాడుతూ..గ్రామాల్లో గొడవలు, గుంపుల తగాదాలు, ఉద్రిక్తతలకు దారితీసే చర్యలు పూర్తిగా నివారించాల్సిన అవసరం ఉందన్నారు. అభ్యర్థులు, పార్టీ చిహ్నాలపై వాదనలు, ప్రేరేపించే వ్యాఖ్యలు చేయరాదని తెలిపారు. ఎవరినైనా బెదిరించి ఓటు వేయమని ఒత్తిడి చేయడం నేరమని, డబ్బు, మద్యం, ఉచితాలు ఇచ్చి ఓటర్లను ప్రభావితం చేస్తే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఎన్నికల సమయంలో మద్యం నిల్వ, పంపిణీ, వినియోగం కనిపిస్తే వెంటనే కేసులు నమోదు చేయబడుతాయని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద ప్రాణహాని కలిగించే ఆయుధాలు తీసుకురావడం పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు.మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ప్రకారం అనుమతి లేకుండా లౌడ్‌స్పీకర్ల వినియోగం,గోడలపై పోస్టర్లు అతికించడం, ప్రభుత్వ లేదా ప్రజల ఆస్తుల ధ్వంసం చేయడం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.పోలింగ్ రోజు ఓటర్లు క్యూలో ప్రశాంతంగా నిలబడి ఓటు వేయాలని, పోలింగ్ బూత్‌లో మొబైల్ ఫోన్‌లు తీసుకురావడం పూర్తిగా నిషేధమని తెలిపారు. సోషల్ మీడియాలో పుకార్లు, నకిలీ వార్తలు షేర్ చేయడం ప్రమాదకరమని వారి నిఘా ఉంటుందని అన్నారు. ఏవైనా అక్రమ కార్యకలాపాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు.మీ ఓటు మీ హక్కు, స్వేచ్ఛగా,నిర్భయంగా ఓటు వేయలని ఎస్పీ ఈ సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



ఎన్నికల నిర్వహణలో
రిటర్నింగ్ అధికారుల పాత్ర కీలకం

- **జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

ప్రతిపక్షం, మెదక్ టౌన్. డిసెంబర్ 1: పంచాయతీ ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారుల పాత్ర అత్యంత కీలకమని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో స్టేజ్-2 రిటర్నింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని ముఖ్య సూచనలు అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...ఎన్నికల నిర్వహణలో లాజిస్టిక్స్, మాన్‌పవర్ వినియోగం, నామినేషన్ స్వీకరణ నుండి ఓట్ల లెక్కింపు వరకు ప్రతి దశలో రిటర్నింగ్ అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. నామినేషన్లు స్వీకరించే దశ నుండి గెలుపొందిన అభ్యర్థుల జాబితా ప్రకటన వరకు నిర్వర్తించే ప్రతి పని అత్యంత బాధ్యతాయుతమైందని పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా కొనసాగించేందుకు స్టేజ్-2 అధికారులు పర్యవేక్షణ, సమన్వయం, భద్రత, పోలింగ్ సిబ్బంది శిక్షణ, పోలింగ్ మెటీరియల్ పంపిణీ, తిరిగి స్వీకరణ వంటి ప్రక్రియలను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల కోసం ప్రతి పంచాయతీకి అవసరమైన స్టేజ్-2 సిబ్బంది ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.తదుపరి మాస్టర్ ట్రైనర్ జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి స్టేజ్-2 అధికారుల విధులు, బాధ్యతలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగహన కల్పించారు.ఈ సమావేశంలో డిపిఓ యాదయ్య, జడ్పీ సీఈఓ ఎల్లయ్య,డిఆర్డిఓ పిడి. శ్రీనివాస రావు, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, ఎంపీడీవోలు, స్టేజ్-2 అధికారులు, మండల ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.



మెదక్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడి గంగాధర్

ప్రతిపక్షం ప్రతినిధి, మెదక్, డిసెంబర్ 1: సీనియర్ దళిత నాయకులు ఎం. గంగాధర్ కాంగ్రెస్ మెదక్ పట్టణ అధ్యక్షుడిగా నియమింపబడ్డారు.ఈ విషయాన్ని టీపీసీసీ అధికారికంగా ప్రకటించడంతో కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గంగాధర్ మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు మైనంపల్లి హనుమంతరావు, స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు. మెదక్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసిన నని వచ్చే స్థానిక ఎన్నికలలో మెదక్ మున్సిపాలిటీ పై కాంగ్రెస్ జెండా ఎగురుతుందని అయన తెలియజేశారు ఈ సందర్భంగా మెదక్ పట్టణ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేశారు.



జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికై చలో హైదరాబాద్

- **మెదక్ లో కరపత్రం విడుదల**

ప్రతిపక్షం ప్రతినిధి, మెదక్, డిసెంబర్ 1: గత 12 సంవత్సరాలుగా జర్నలిస్టుల సమస్యలపై ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహించడంపై నిరసన వ్యక్తం చేస్తూ డిసెంబర్ 3న హైదరాబాద్ లోని మాసాబ్ ట్యాంక్ లోని రాష్ట్ర సమాచార శాఖ కార్యాలయం వద్ద టీయూడబ్ల్యూజే (ఐజేయూ) ఆధ్వర్యంలో మహా ధర్నా నిర్వహిస్తున్నట్లు యూనియన్ మెదక్ జిల్లా అధ్యక్షుడు శంకర్ దయాల్ చారి, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు బొందుగుల నాగరాజు పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా కేంద్రంలోని టిఎన్జీవో భవన్ లో కరపత్రం విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.రాష్ట్ర వ్యాప్తంగా పుష్కర కాలంగా జర్నలిస్ట్ లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు మాటలకే పరిమితమయ్యాయన్నారు. తాము అధికారంలోకి రాగానే జర్నలిస్ట్ ల సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని అధికారంలోకి వచ్చిన ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై రెండు సంవత్సరాలైనా కేవలం మాటలతో కాలం గడుపుతూ జర్నలిస్టుల సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. జర్నలిస్ ల సమస్యలు పరిష్కారం విషయంలో మాటలకే పరిమితం అయిందన్నారు. అక్రిడిటేషన్ కార్డుల మంజూరు, హెల్త్ కార్డుల పంపిణి, ఇంటి స్థలాలు కేటాయింపు సాధించుకొనేందుకు ఈ మహాధర్నాకు జిల్లాల నుండి అధిక సంఖ్యలో జర్నలిస్టులు హాజరు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర జర్నలిస్టు సంక్షేమ కమిటీ రాష్ట్ర కమిటీ సభ్యులు కంది శ్రీనివాస్ రెడ్డి, జిల్లా నాయకులు కామాటి కృష్ణ, రాజశేఖర్, చింతల రమేష్, ప్రకాష్, బోనగిరి చంద్రశేఖర్, నరసింహ చారి, ఖయ్యూం, రాజా గౌడ్, శ్రీనివాసచారి, శ్రీనివాస్, అల్లాడి శేఖర్, సందీప్, కృష్ణమూర్తి, మురళి, లక్ష్మీనారాయణ, అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.



నామినేషన్ ప్రక్రియ పరిశీలించిన కలెక్టర్

ప్రతిపక్షం, మెదక్ టౌన్, డిసెంబర్ 1: మెదక్ పట్టటంలోనీ ఎంపీడిఓ కార్యాలయలలో సర్పంచ్, వార్డ్ సభ్యుల రెండో విడత ఎన్నికల నామినేషన్ ప్రక్రియను సోమవారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు. నామినేషన్ స్వీకరణ, రికార్డు నమోదు సాంకేతిక సౌకర్యాలు, అభ్యర్థుల సౌకర్యాల ఏర్పాట్లను సమీక్షించారు. రిజిస్టర్ లో నామినేషన్ నమోదులు,తేదీ సమయము క్రమ సంఖ్యను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..స్థానిక సంస్థల్లో పోటీచేసే ఆభ్యర్థులు తప్పనిసరిగా నూతన బ్యాంక్ అకౌంట్ తీయాలనీ, నూతన బ్యాంక్ అకౌంట్ ద్వారానే ఎన్నికల లావాదేవీలు జరగాలని సూచించారు.నామినేషన్ పత్రాలు క్షుణ్ణంగా పరిశీలించాలనీ అధికారులకు సూచించారు. పాత కులం సర్టిఫికెట్ చెల్లుబాటు అవుతుందన్నారు.నామినేషన్ కేంద్రాల్లో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని ,ఏదైనా సమస్య ఉంటే హెల్ప్ డెస్క్ లో సంపాదించాలన్నారు. ఎన్నికల సంఘం నియమ నిబంధనలు అమలు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మి, ఎమ్మార్వో లక్ష్మణ్ బాబు, ఎన్నికల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



చేగుంట సర్పంచ్ గా మాసుల పుష్పలత నామినేషన్

చేగుంట, ప్రతిపక్షం, డిసెంబర్ 1: చేగుంట సర్పంచ్ గా మాసుల పుష్పలత శ్రీనివాస్ నామినేషన్ దాఖలా చేశారు. మాసుల పుష్పలత గతంలో చేగుంట ఎంపీటీసీగా కొనసాగారు. భర్త మాసుల శ్రీనివాస్ ఎంపీపీగా విధులు నిర్వహించారు. ప్రస్తుతం చేగుంట సర్పంచ్ స్థానం బీసీ మహిళ కావడంతో పుష్పలత పోటీ పడుతున్నారు.

చదువుకున్న యువకుడు సర్పంచిగా పోటీ

- **ప్రజలు ఆశీర్వదించాలని విన్నపం**



ప్రతిపక్షం ప్రతినిధి, మెదక్, డిసెంబర్ 1: గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశ అభివృద్ధికి నాంది పలుకుతుందని చదువుకున్న వారు యువకులు రాజకీయాలలో రావాలని గ్రామ అభివృద్ధికి తోడ్పడాలనే ఉద్దేశంతో గ్రామ సర్పంచ్ గా పోటీ చేస్తున్నానని విద్యార్థికుడు యువకుడు మర్కిలి వెంకట్ తెలిపారు హవేలీ ఘన్పూర్ మండలం మేజర్ గ్రామపంచాయతీ అయిన బూరుగుపల్లి గ్రామ పెద్దల సహకారంతో సర్పంచిగా పోటీ చేసేందుకు ఎందుకు రావడం జరిగిందని తెలిపారు. బూరుగుపల్లి గ్రామం ఎస్సీ రిజర్వు కావడంతో డిగ్రీ వరకు చదువుకొని గ్రామంలోని కిరాణా షాప్ నడుపుకుంటున్న వెంకట్ గ్రామ పెద్దల సహకారంతో సర్పంచ్గా పోటీ చేస్తున్నాడు. యువకుడు విద్యాధికుడు గ్రామంలో మంచిచెడులకు ముందుండి ఉండడంతో అతనితో నామినేషన్ వేయడం జరిగిందని గ్రామ పెద్దలు తెలిపారు. గ్రామస్తులతో గ్రామ సర్పంచ్ గా వార్డ్ మెంబర్లు రాజకీయాలలో చదువుకున్న యువకులు అయితే గ్రామ అభివృద్ధి జరుగుతుందని ఆ సిద్ధాంతాన్ని పాటించాలని తరచూ చెప్పడంతో బూరుగుపల్లి ఎస్సీ రిజర్వుడు కావడంతో గ్రామస్తులు అతడినే తో నామినేషన్ వేయడం జరిగిందని గ్రామస్తులు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ సైతం యువకుడు కావడంతో యువకులకు అవకాశం లభించాలని ఎలాంటి అవినీతి అక్రమాలకు పాల్పడకుండా గ్రామాలు కు అభివృద్ధి చేస్తారని అందుకే గ్రామ పెద్దలు యువకులు కలిసి బలపరిచిన ఏకైక అభ్యర్థిగా పోడి చేయడం జరుగుతుందని తెలిపారు.

ఇందిరమ్మ రాజ్యంలో మెదక్ అభివృద్ధి

- **గత పాలకులు అభివృద్ధి ని పూర్తిగా విస్మరించారు**
- **మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్**
- **పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన లు ప్రారంభోత్సవాలు చేసిన ఎమ్మెల్యే**



ప్రతిపక్షం ప్రతినిధి, మెదక్, డిసెంబర్ 1: రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ఇందిరమ్మ రాజ్యంలో మెదక్ అభివృద్ధి వైపు దూసుకెళ్తుందని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ తెలిపారు. సోమవారం మెదక్ పట్టణంలోని 7,8,20 వార్డులలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన లు ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మెదక్ పట్టణాన్ని సుందరనందనవనంగా తీర్చిదిద్దే బాధ్యత తనదేనన్నారు. గత పదేళ్ల లో బీఆర్ఎస్ సర్కార్ అభివృద్ధిని పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు. ఇటీవల పట్టణాభివృద్ధి కోసం టీయూఎఫ్ఐడీసీ ద్వారా రూ 55కోట్లు వచ్చాయని, వాటిని సైతం త్వరలోనే ప్రారంభిస్తామని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమం విషయంలో ఏలాంటి రాజీలేదని, నియోజకవర్గ అభివృద్ధియే తన ఆకాంక్ష అని ఎమ్మెల్యే తెలిపారు. రెండేళ్ల తమ ప్రభుత్వ పాలనలో నియోజకవర్గానికి కోట్లాది రూపాయల నిధులు తీసుకొచ్చామన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని నిధులు తెచ్చి మెదక్ నియోజకవర్గాన్ని అభివృద్ధి వైపు తీసుకెళ్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ మాజీ చైర్మన్ తొడుపునూరి చంద్రపాల్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మేడి మధుసూదన్ రావ్ మాజీ కౌన్సిలర్లు లక్ష్మీనారాయణ గౌడ్, మమత, శ్రీధర్ యాదవ్,దొంతి ముత్యం గౌడ్, లింగం కాంగ్రెస్ నాయకులు హంజాద్, గంగాధర్,శివరామ కృష్ణ, పురం వెంకట నారాయణ హరిత నర్సింగ్ రావ్, బట్టి సులోచన, గోదల జ్యోతి, స్వరూప, దయా సాగర్, భానీ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, డిఈ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

తపస్ నూతన కార్యవర్గం ఎన్నిక

- **నంగునూరు మండల అధ్యక్షునిగా కత్తుల రాంరెడ్డి**
- **ప్రధాన కార్యదర్శిగా బొజ్జ చంద్రకాంత్**




ప్రతిపక్షం, నంగునూరు, డిసెంబర్ 1: తపస్ నంగునూరు మండల శాఖ కార్యవర్గ ఎన్నికలు సిద్దిపేట లోని శిశు మందిర్ లో ఆదివారం రాత్రి నిర్వహించారు. సిద్దిపేట జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శుల ఆధ్వర్యంలో జరిగిన ఈ ఎన్నికలలో తపస్ నంగునూరు మండల శాఖ అధ్యక్షులుగా కత్తుల రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా బొజ్జ చంద్రకాంత్, కోశాధికారిగా గోవిందారం వెంకటేశం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నంగునూరు స్కూల్ కాంప్లెక్స్ కన్వీనర్ గా ఎస్.మహాదేవ్ కో కన్వీనర్ గా ఎస్.బాల కిషన్ ఎన్నికయ్యారు. పాలమాకుల స్కూల్ కాంప్లెక్స్ కన్వీనర్ గా పులగూర్ల రాజేశ్వర్ రెడ్డి, కో కన్వీనర్ గా వి.శ్రీనివాస్ రెడ్డి ఎన్నికయ్యారు. నర్మెట స్కూల్ కాంప్లెక్స్ కన్వీనర్ గా వెంకటేశ్, కో కన్వీనర్ గా లక్ష్మీ నరసయ్య ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా తపస్ నంగునూరు మండల నూతన అధ్యక్షుడు కత్తుల రాంరెడ్డి మాట్లాడుతూ జాతీయ వాద ఉపాధ్యాయ సంఘం తపస్ విద్యారంగ సమస్యల,ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తుందన్నారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కొరకు తపస్ లో సభ్యత్వం తీసుకోవాలని ఉపాధ్యాయులను కోరారు. ఈ కార్యక్రమంలో తపస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బీరకాయల తిరుపతి, తపస్ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు గడీల శ్రీకాంత్, సిద్దిపేట డివిజన్ ఇంఛార్జి అనుముల వీరేశం, దుద్దెడ పరశురాములు, సతీశ్, దీకొండ గోవర్ధన్, మురళి, నారాయణరెడ్డి, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

“



పాలమూరు నుంచి ఎంపీగా చేసిన మాజీ సీఎం కేసీఆర్ఈ జిల్లాకు ఏమీ చేయలేదు. తమ ప్రభుత్వం వచ్చాకే కొడంగల్, నారాయణపేట ప్రాజెక్టులను ప్రారంభించాం. రైతులు నష్టపోవద్దని ఎకరాకు రూ.20 వేల పరిహారం ఇస్తున్నాం. రెండేళ్లలో ప్రాజెక్టులను పూర్తి చేస్తాం. చదువు లేకపోవడం వల్లే మన ప్రాంతం వెనుకబడింది. అందుకే ట్రిపుల్ఐటీ మంజూరు చేశాం. ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు నిర్మిస్తున్నాం.

- మక్తల్ సభలో సీఎం రేవంత్

ప్రాంతీయం



ఘనంగా గీతాజయంతి ..

ప్రతిపక్షం, చేర్యాల, డిసెంబర్ 1: చేర్యాల పట్టణంలోని ప్రాచీవేదికయిన వేణుగోపాలస్వామి దేవాలయంలో గీతాజయంతి వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భం గా ఆలయ ప్రధాన అర్చకులు శేషాచార్యులు రాజస్వామి మాట్లాడుతూ "భగవద్గీత నిద్రాణమైన సామర్థ్యాలను మేల్కొలిపే గ్రంథం. ప్రతి మనిషిలో దాగి ఉన్న శక్తిని, కర్తవ్యాన్ని, జీవన ధర్మాన్ని తెలియజేసేది గీత. సక్రమ జీవన మార్గాన్ని చూపుతూ, సంస్కారమయమైన జీవితానికి పునాది వేయేది గీతా జ్ఞానం" అని అన్నారు. "భగవద్గీత శవాల దగ్గర ఉంచే పుస్తకం కాదు.. అది నిత్య పారాయణం చేయాల్సిన జీవన గ్రంథం. తనకోసం బతికితే శరీరం ఉన్నంతకాలం బతుకుతాం. కానీ ఇతరుల కోసం బతికితే లోకం ఉన్నంతకాలం మన పేరు నిలుస్తుంది. దేవుడు ఎల్లప్పుడూ ధర్మం వైపే ఉంటాడు కాబట్టి మనమంతా ధర్మం కోసమే జీవించాలి" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సరోజని, పద్మ, అనురాధ, లక్ష్మి, రామలక్ష్మి, భవాని, పుష్ప, ప్రమీల, రామమూర్తి తదితరులు పాల్గొన్నారు. భక్తులు భగవద్గీత 18 అధ్యాయాలను పారాయణం చేశారు. ఈ సందర్భంగా రాజస్వామి మాట్లాడుతూ "ప్రతి మనిషి నిత్యజీవితంలో ఎదురయ్యే సంఘర్షణలు, సమస్యలకు భగవద్గీతే పరిష్కారం చూపుతుంది. ప్రతి గడపలో గీతా పుస్తకం ఉండాలి" అని గీత వైశిష్ట్యాన్ని వివరించారు.



నామినేషన్ ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్

ప్రతిపక్షం బ్యూరో, సిద్దిపేట, డిసెంబర్ 1: గ్రామ పంచాయతీ ఎన్నికలు 2025 ప్రక్రియలో భాగంగా సోమవారం నంగూనూరు మండలంలోని పాలమాకుల, బద్దిపడగ క్లస్టర్లలో రెండో విడత నామినేషన్ స్వీకరణ ప్రక్రియను జిల్లా కలెక్టర్ కె. హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పాలమాకుల క్లస్టర్ లో పాలమాకుల, రాజ్ గోపాల్ పేట, ముండ్రాయి బద్దిపడగ క్లస్టర్ లో బద్దిపడగ, జెపి తండా, దర్గపల్లి గ్రామాల నామినేషన్ లు స్వీకరిస్తున్నట్లు అధికారులు కలెక్టర్ కు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో ఎన్నికల రెండవ దశలో 10 మండలాలు అక్బర్ పేట భూంపల్లి, తొగుట, మీరుదొడ్డి, దుబ్బాక, సిద్దిపేట అర్బన్, సిద్దిపేట రూరల్, నంగునూరు, చిన్నకోడూరు, నారాయణరావు పేట్, బెజ్జంకి మండలాల్లో నామినేషన్ స్వీకరించడం జరుగుతుందని ఉదయం 10:30 నుండి సాయంత్రం 5 వరకు 58 క్లస్టర్ లలో నామినేషన్ లు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. స్టేట్ ఎలక్షన్ కమిషన్ మార్గదర్శకాల ప్రకారం క్లస్టర్ లో నామిని అభ్యర్థులకు సహాయార్థం హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. స్టేజ్ 1, స్టేజ్ 2 ఆర్వోలు నామినీ అభ్యర్థుల అప్లికేషన్లను ఒక క్షుణ్ణంగా పరిశీలించి తర్వాతే స్లిప్ అందజేయాలని, ప్రతి రోజు నామిని పత్రాలను టి పోల్ యాప్ లో అప్లోడ్ చెయ్యాలని క్లస్టర్ చుట్టూ 100 మీటర్ల పరిధిలో నామిని అభ్యర్థితో పాటు ఇద్దరిని మాత్రమే లోనికి అనుమతించాలని 144 సెక్షన్ అమలుతో గట్టి బందోబస్తు నిర్వహించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు.



మండలంలో జోరుగా సర్పంచ్ ఎన్నికల ప్రక్రియ

ప్రతిపక్షం, మిడిదొడ్డి, డిసెంబర్ 1: సిద్దిపేట జిల్లా దుబ్బాక నియోజకవర్గంలో రెండో విడత సర్పంచ్ నామినేషన్లు జోరుగా కొనసాగింది. మిరుదొడ్డి, అక్బర్ పేట భూంపల్లి మండలాలలో సర్పంచ్ అభ్యర్థులు, వార్డ్ సభ్యులు పెద్ద ఎత్తున నామినేషన్లు దాఖలు చేశారు. మొదటిరోజు మందకోడిగా సాగిన నామినేషన్లు, రెండో రోజు ఊపు అందుకున్నాయి. నామినేషన్ల సెంటర్ల వద్ద ఎలాంటి ఆవాంఛనీయ ఘటనలు పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. మంగళవారం సాయంత్రం ఐదు గంటల లోపు నామినేషన్లు ముగుస్తాయని అధికారులు వెల్లడించారు. మిరుదొడ్డి మండల కేంద్రంలోని నామినేషన్ల సెంటర్ ను అబ్జర్వర్ హరిత పరిశీలించారు. స్థానిక సంస్థల ఎన్నికలను పటిష్టంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలని ఓటర్లకు సూచించారు. ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.



పోలీస్ కిష్టయ్య ఆత్మబలిదానంతోనే ఉద్యమం ఎగసింది

ప్రతిపక్షం సిద్దిపేట , డిసెంబర్ 1: పోలీస్ కిష్టయ్య ఆత్మ బలిదానంతోనే తెలంగాణ ఉద్యమం ఎగసి పడిందని కాంగ్రెస్ నాయకులు దరిపల్లి చంద్రం, పోలీస్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు శ్రీశైలం ముదిరాజ్ అన్నారు. తెలంగాణ అమరవీరుడు పోలీస్ కిష్టయ్య వర్ధంతిని సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.. కిష్టయ్య వర్ధంతి సందర్భంగా సిద్దిపేట జిల్లా కేంద్రంలోని తెలంగాణ అమరవీరుల స్తూపం నుండి పురవీధుల గుండా రూరల్ పోలీస్ స్టేషన్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడారు. తెలంగాణ ప్రజలపై జరుగుతున్న అన్యాయాన్ని తట్టుకోలేక డిసెంబరు ఒకటిన కామారెడ్డి జిల్లాలో తన సర్వీస్ తుపాకీతో కాల్చుకొని ఆత్మ బలిదానం చేసుకున్న కిష్టయ్య నిజమైన ఉద్యమకారుడు అన్నారు. త్వరలోనే సిద్దిపేటలో పోలీస్ క్రిష్టియన్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సూర్య వర్మ, సాకి ఆనంద్, పోలీస్ ఫోరమ్ నాయకులు పాల్గొన్నారు.

ఎయిడ్స్‌పై ఎలాంటి అపోహలు వద్దు



ప్రతిపక్షం, హనుమకొండ, డిసెంబర్ 1: ప్రజలలో హెచ్ఐవి గురించి నిరంతరంగా అవగాహన కలిగిస్తూ అపోహలు తొలగించడం, చైతన్యవంతులను చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని హనుమకొండ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి డాక్టర్ కె పట్టాభిరామారావు ఉద్బోధించారు. ప్రపంచ ఎయిడ్స్ దినం కార్యక్రమంలో భాగంగా సోమవారం హనుమకొండ జిల్లాలో ఉదయం భద్రకాళి ఆర్చి నుండి ఎన్నారై ఆడిటోరియం వరకు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, స్వచ్ఛంద సంస్థలు , నర్సింగ్ విద్యార్థులచేనిర్వహించిన అవగాహన ర్యాలీని డిఎంహెచ్వో డాక్టర్ ఏ అప్పయ్య గారితో కలిసి ఆయన జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం కాకతీయ మెడికల్ కాలేజ్ ఎన్నారై ఆడిటోరియంలో నిర్వహించిన సమావేశానికి ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి డాక్టర్ కె పట్టాభి రామారావు గారు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1988 నుండి కొంతకాలం హెచ్ఐవి గురించి మాట్లాడాలంటే భయపడే సమయంలో , హెచ్ఐవి కి మందు లేదని ,మానసికంగా కుంగుబాటు వల్ల తొందరగా చనిపోయేటువంటి ఆ దశలో నివారణ మాత్రమే దీనికి మందు అనే లక్ష్యంతో "నిశ్శబ్దాన్ని ఛేదిద్దాం "అనే నినాదంతో ఒక యుద్ధంలా అందరూ శ్రమించడం జరిగిందని అందువల్ల ఆ రోజు గుసగుసలాడే దశ నుండి నేడు ఒకరితో ఒకరు చర్చించుకోవడం, చికిత్సకు ముందుకు రావడం, ఒకవేళ పాజిటివ్ అయితే చికిత్స తీసుకోవడం, సమాజంలో హెచ్ఐవి పాజిటివ్ ఉన్న వారి పట్ల స్టిగ్మా తగ్గే దశకు చేరడంజరిగిందని , అందరి కృషి వల్ల నేటితరం హెచ్ఐవి బారిన పడకుండా జాగ్రత్తగా ఉంటున్నారని ఇందుకు కృషిచేసిన ప్రభుత్వం, వైద్య ఆరోగ్యశాఖ, వివిధ స్వచ్ఛంద సంస్థల కృషిని అభినందించాలన్నారు. హెచ్ఐవి సోకకుండా జాగ్రత్తగా ఉండడంతోపాటు, లక్షణములు ఉన్న వారిని తొందరగా గుర్తించడం ,వారికి త్వరితగతిన చికిత్స అందించడంతో వారి జీవిత కాలాన్ని పొడిగించవచ్చునన్నారు. వ్యాధి ప్రివలెన్స్ తగ్గుతుందని నిర్లక్ష్యంగా ఉండకుండా ఈ పోరాటం కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంజీఎం సూపరింటెండెంట్, డాక్టర్ హరీష్ చంద్రారెడ్డి, కేఎంసివైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రమేష్ చంద్ర, జిఎం హెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి, టీబీ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రవి, అడిషనల్ డీఎం హెచ్వో డాక్టర్ టి మదన్ మోహన్ రావు , టీబీ నియంత్రణ అధికారి డాక్టర్ హిమబిందు, డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ ప్రదీప్ రెడ్డి, డాక్టర్ ప్రభుదాస్, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ప్రోగ్రాం మేనేజర్ శ్రీ సిహెచ్ సుధాకర్ , రామకృష్ణ కమలాకర్ డెమో వి అశోక్ రెడ్డి, హెచ్ ఇ వోలు శ్రీ ఎస్ శ్రీనివాస్ చంద్రశేఖర్ , జి ప్రసన్నకుమార్ పాజిటివ్ నెట్వర్క్ నుండి శ్రీ రవీందర్, కరుణాలయం నుండి డాక్టర్ సుమన్, ఏఎన్ఎంలు ఆశాలు, ఐ సి టి సి కౌన్సిలర్లు టెక్నిషియన్లు నర్సింగ్ ఎన్సిసి ,ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మారి, వార్డ్ ట్రకర్స్, వార్డ్ మై గ్రాంట్స్, ఆర్డిఎంఎం, ఎల్ డబ్ల్యూ ఎస్, వన్ స్టాప్ సెంటర్, వేడి,అసుంత నిలయం, కే ఎం సి నర్సింగ్ విద్యార్థులు ,ఫాదర్ కొలంబో నర్సింగ్ విద్యార్థులు , కాకతీయ యూనివర్సిటీఎమ్మెస్ డబ్ల్యూ విద్యార్థులు, ఓరుగల్లు పారా మెడికల్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.



కష్టపడి ఇష్టంగా చదవండి

ప్రతిపక్షం, హనుమకొండచ, డిసెంబర్1: చదివి మంచి పౌరులుగా ఎదిగి సమాజ అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని ఎన్పిడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి అన్నారు. సోమవారం హంటర్ రోడ్ శాయంపేట లోని శ్రీ వ్యాస ఆవాసంలో సంతోష్ సులక్ష్య సేవా సమితి ఆధ్వర్యంలో పేద గిరిజన విద్యార్థులకు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి స్కూల్ యూనిఫామ్ పంపిణి చేశారు. అనంతరం సీఎండీ మాట్లాడుతూ రాబోయే తరానికి మీరే భావి భారత పౌరులు అన్నారు . భవిష్యత్తు మీచేతిలో ఉందని, తీర్చిద్దుకునే సత్తా కూడా మీ చేతిలోనే ఉందని, తల్లదండ్రులకు , గురువులకు మీరు ఇచ్చే ఆస్తి గొప్ప వ్యక్తులుగా ఎదగడం అని అన్నారు . ఈ కార్యక్రమంలో శ్రీ వ్యాస ఆవాసం అధ్యక్షురాలు వసుంధర, డాక్టర్ శివసుబ్రహ్మణ్యం , శ్రీనివాస్ కార్యదర్శి , హన్మకొండ టౌన్ డి .ఈ సాంబ రెడ్డి , డి .ఈ ఎమ్ ఆర్టి అనిల్ కుమార్ , ఏడీఈ ఇంద్రసేనా రెడ్డి, ఏ.ఈ అరుణ్ తదితరులు పాల్గొన్నారు.



సీఐటీయూ రాష్ట్ర 5 వ మహాసభలను జయప్రదం చేయండి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు సందబోయిన ఎల్లయ్య

ప్రతిపక్షం, సిద్దిపేట, డిసెంబర్ 1: డిసెంబర్ 7,8,9 తేదిలో మెదక్ పట్టణ కేంద్రంలో జరగనున్న సీఐటీయూ రాష్ట్ర 5వ జిల్లా మహాసభలు విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు సందబోయిన ఎల్లయ్య కోరారు. సిద్దిపేట పట్టణ కేంద్రంలోని కార్మిక దర్శక భవనంలో సిఐటియు రాష్ట్ర మహాసభల వాల్పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది ఈ సందర్భంగా ఎల్లయ్య మాట్లాడుతూ రాష్ట్ర మహాసభల సందర్భంగా డిసెంబర్ 7న ఉదయం 11.30 గంటలకు మెదక్ పట్టణంలోని చిల్డ్రన్ పార్కులో బహిరంగ సభ ఉంటుందన్నారు. ఈ బహిరంగ సభకు సిఐటియు ఉమ్మడి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ బి వి రాఘవులు ముఖ్యఅతిథిగా పాల్గొంటారని తెలిపారు. సిఐటియు అఖిలభారత అధ్యక్షులు డాక్టర్ కె హేమలత , సిఐటియు రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చుక్క రాములు , పాలడుగు భాస్కర్ , తదితర నాయకులు పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు. 1970 నుండి నేటి వరకు సిఐటియు కార్మిక వర్గాన్ని ఒకే వర్గంగా ఏకం చేస్తోంది. కార్మికుల హక్కులకై ఐక్య పోరాటాలను నిర్వహిస్తోందన్నారు. నయా ఉదారవాద , మత విధానాలు దూకుడుగా అమలు చేయబడుతున్న ఈ కాలంలో కార్మిక వర్గాన్ని మరింత ఐక్యపరిచి మరిన్ని పోరాటాలకి పదును పెట్టడానికి తగిన వేదిక రాష్ట్ర 5వ మహాసభలు కాబోతున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తూ 29 కార్మిక చట్టాలను రద్దుచేసి 4 లేబర్ కోడ్లను తెచ్చింది. ప్రజలకు, రైతులకు నష్టదాయకమైన విద్యుత్ సవరణ బిల్లును తీసుకొచ్చిందన్నారు.దేశ సహజ వనరులను కొద్ది మంది కార్పొరేట్ శక్తులకు అప్పగిస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకిస్తూ మరిన్ని సమరశీల పోరాటాలకు కార్మికవర్గాన్ని సన్నద్ధం చేయాల్సి ఉన్నది. సోషలిజం ప్రజాస్వామ్యం, కార్మిక వర్గ విస్తృత పోరాటం అనే నినాదంతో ముందుకు సాగుతున్న సిఐటియు రాష్ట్ర మహాసభలలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి గొడ్డు బర్ల భాస్కర్ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్ నాయకులు ఎండి సాదిక్,రాజు, ఎండి సాజిత్ తదితరులు పాల్గొన్నారు.



ఎన్సాన్‌పల్లిలో లిహారిక–కృష్ణమూర్తి దంపతుల నామినేషన్

ప్రతిపక్షం, సిద్దిపేట, డిసెంబర్ 1: సిద్దిపేట అర్బన్ మండలం ఎన్సాన్పల్లి గ్రామంలో రెండో విడత నామినేషన్‌లో భాగంగా లిహారిక-కృష్ణమూర్తి దంపతులు స్వతంత్ర అభ్యర్థులుగా గ్రామపంచాయతీలో నామినేషన్ దాఖలు చేశారు. గ్రామ అభివృద్ధి ఇప్పటివరకు నిలిచిపోయిందని, యువ నాయకత్వానికి అవకాశం ఇస్తే సమగ్రాభివృద్ధికి కృషి చేస్తామని వారు తెలిపారు. సమీపంలో మెడికల్ కాలేజ్ ఉన్నా స్థానిక యువతకు ఉపాధి దక్కకపోవడం విచారకరం అని పేర్కొంటూ, తమ విజయంతో యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని గ్రామస్థులను అభ్యర్థించారు.



పద్మశాలీలు ఆర్ఎంపీ వృత్తిలో రాణించాలి


ప్రతిపక్షం, సిద్దిపేట, డిసెంబర్ 1: సిద్దిపేట పట్టణ పద్మశాలి సమాజం ఆధ్వర్యంలో సోమవారం పద్మశాలి ఆర్ఎంపీ, పీఎంపీ వైద్యులకు చిరు సత్కారం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు కాముని రాజేశం మాట్లాడుతూ పద్మశాలి ఆర్ఎంపీలు తమ వృత్తిలో రాణించి పేద ప్రజలకు సేవలను మరింతగా అందించాలని ఆకాంక్షించారు. సమాజ అభివృద్ధికి వారు అందించే సేవలు అమూల్యమని పేర్కొన్నారు. సిద్దిపేట ఆర్ఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు ముదిగొండ శ్రీనివాస్ మాట్లాడుతూ పద్మశాలి ఆర్ఎంపీలు ఎల్లప్పుడూ సమాజానికి అనుబంధంగానే ఉంటారని, సమాజ అభివృద్ధి కోసం నిరంతరం అండగా నిలిచి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సిరిగాది బాల్ రాజు, ఉపాధ్యక్షుడు శ్రీహరి, కోశాధికారి సూరం ప్రసాద్, సహాయ కార్యదర్శులు రవితేజ, చిలుక ఆంజనేయులు, కార్యవర్గ సభ్యులు పెద్ద శ్రీనివాస్, ఆడేపు నాగరాజు, సిరిమల్లె సునిత తదితరులు పాల్గొన్నారు.

2030 నాటికి ఎయిడ్స్ నిర్మూలన లక్ష్యం

- సిద్దిపేటలో అవగాహన ర్యాలీ



ప్రతిపక్షం, సిద్దిపేట, డిసెంబర్ 1: అవగాహనతోనే ఎయిడ్స్ నిర్మూలన సాధ్యమని, 2030 నాటికి వ్యాధిని పూర్తిగా అధిగమించేందుకు సమాజం ముందుకు రావాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సి.హెచ్. ధనరాజ్ పిలుపునిచ్చారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా సోమవారం సిద్దిపేట ముస్తాబాద్ చౌరస్తాలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సి.హెచ్. ధనరాజ్ ర్యాలీకి జెండా ఊపి ప్రారంభించారు. ముస్తాబాద్ చౌరస్తా నుండి ప్రభుత్వ డిగ్రీ కళాశాల వరకు ర్యాలీ వెళ్లి ప్రజల్లో ఎయిడ్స్‌పై అవగాహన కల్పించారు. అనంతరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా మాట్లాడిన డాక్టర్ సి.హెచ్. ధనరాజ్ ఎయిడ్స్ నివారణకు అవగాహన ప్రధాన ఆయుధం అని పేర్కొన్నారు. యువతరం చెడు వ్యసనాలకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. 2030 నాటికి ఎయిడ్స్ నిర్మూలన లక్ష్యాన్ని సాధించేందుకు అందరూ కట్టుబడి పనిచేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ వినోద్ బాబ్జి జిల్లాలో హెచ్ఐవి/ఎయిడ్స్ పరిస్థితిపై వివరణ ఇచ్చారు. ఐసిటిసి, ఏ ఆర్ టి సెంటర్లు, ఎన్జీవోలు చేపడుతున్న సేవలను వివరించారు. చికిత్స పొంది ఆరోగ్యంగా జీవిస్తున్న హెచ్ఐవి పాజిటివ్ వ్యక్తులు తమ అనుభవాలను పంచుకున్నారు. నిర్మూలన కార్యక్రమంలో సేవలందించిన ఐ సిటీ సి , ఏ ఆర్ టి , డి ఎస్ ఆర్ సి , పీపీసీ టీసీ , సేవా సంఘం సిబ్బంది, లింక్ వర్కర్లు, విహాన్, టీబీ యూనిట్, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, వ్యాసరచన -చిత్రలేఖనం పోటీల్లో విజేతలైన విద్యార్థులు, ఎన్జీవోలు మరియు ఆశా కార్యకర్తలకు ప్రశంసాపత్రాలు, మెమెంటోలు అందజేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ వినోద్ బాబ్జి, డాక్టర్ శ్రీకాంత్ యాదవ్ (పి.ఓ), డాక్టర్ పి. అయోధ్య రెడ్డి (వైస్ ప్రిన్సిపాల్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల), డాక్టర్ మనోహర్ (ఏ.ఆర్.టి నోడల్ ఆఫీసర్), డాక్టర్ మనోహర్ (మెడికల్ ఆఫీసర్), డాక్టర్ శ్రద్ధానందం రెడ్ రిబ్బన్ క్లబ్ కన్వీనర్ , మోహన్ రెడ్డి (వొకేషనల్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్), డిపిఎమ్ఓ లక్ష్మణ్, డి ఈ ఎం వో నవీన్ రాజ్ కుమార్ పాల్గొన్నారు.



గత కొన్నినెలలుగా హీరో ధనుష్, తాజాగా క్రికెటర్ శ్రేయస్ అయ్యర్‌తో నేను రిలేషన్‌లో ఉన్నట్లు సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. ఇలాంటి రూమర్లు చూసినప్పుడు నవ్వు వస్తుంది. ఇలాంటి రూమర్ల వల్ల ఉచితంగా నాకు పీఆర్ జరుగుతోంది. ఇలాంటి ఫ్రీ స్టఫ్ నాకు ఇష్టం.

- నటి మృణాల్ ఠాకూర్

ప్రాంతీయం

పార్టీని మరింత ముందుకు తీసుకెళ్లాలి

- జిల్లా, నగర అధ్యక్షుల ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో పీసీసీ చీఫ్



ప్రతిపక్షం బ్యూరో, నిజామాబాద్, డిసెంబర్ 1: నిజామాబాద్ జిల్లా, నిజామాబాద్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేసిన కాంగ్రెస్ కొత్త అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీని మరింత ముందుకు తీసుకెళ్లాలని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ సూచించారు. స్థానిక అన్ని ఎన్నికలలో, జడ్పిటిసి మున్సిపల్ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీ తీసుకొస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు. సోమవారం ఆర్మూర్ రోడ్డు లక్ష్మీ కళ్యాణం మండపంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా కాటిపల్లి నాగేష్ రెడ్డి, నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా బొబ్బిలి రామకృష్ణల ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవీ ఎంతో గొప్పదన్నారు. పార్టీను క్రమ శిక్షణతో నడపటమే కాకుండా, జిల్లాలో అందరిని కలుపుకు పోయి పార్టీను ముందుకు తీసుకెళ్లాలని, ఇప్పటి వరకు డీసీసీ, సీసీసీ అధ్యక్షులుగా పనిచేసిన మోహన్ రెడ్డి, కేశ వేణులు కవలలుగా పనిచేశారని, కొత్త అధ్యక్షులు ఇదే రకంగా పనిచేయాలన్నారు. గతంలో తాను డీసీసీ పదవీ కొరకు ప్రయత్నం చేసినప్పటికి కొన్ని కారణాల వల్ల కాలేక పోయాను. డీసీసీ అధ్యక్షుడిని కాకుండానే పీసీసీ అధ్యక్షుడిని అయ్యాను. డీసీసీ కావాలనే కోరిక నేరవేరలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ చెప్పింది చేస్తుందన్న విశ్వాసం ప్రజల్లో ఉందన్నారు. కొన్ని గ్రామాలలో మెజారిటీ స్థాయిలో ఏకగ్రీవాలు అవుతున్నాయని, 80 శాతం కాంగ్రెస్ అభ్యర్థులు గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. కొన్ని ప్రాంతాలలో సర్పంచ్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ మద్దతు దారులు ఏకగ్రీవంగా ఎన్నికవుతున్నారంటే కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు ప్రజలకు బాగా ఉపయోగపడుతున్నాయని పేర్కొన్నారు. ఇటీవల జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గతంలో ఎన్నడు లేనంత మెజార్టీ వచ్చిందని దీనిని బట్టి కాంగ్రెస్ పార్టీ బలంగా ఉన్నట్లు నిరూపితం అయ్యిందన్నారు. ప్రస్తుతం మొదలైన సర్పంచ్ ఎన్నికల్లో, రేపు రానున్న అన్ని ఎన్నికలలో మీ ఐక్యతతో మంచి ఫలితాలు సాధించాలన్నారు. జిల్లాలో అర్గుల్ రాజారాం, డి శ్రీనివాస్, శనిగరం సంతోష్రెడ్డి, దాసరి నర్సింలు, తాహెర్ బిన్ హందాన్, ఆకుల లలిత, మండవ వెంకటేశ్వర్ రావులు అందరూ సుధీర్ఘంగా వారి వారి రీతిలో రాజకీయాలు నడిపి జిల్లాకు సేవలందించారు. ఈ జిల్లాకు పీసీసీ అధ్యక్ష పదవీ మూడుసార్లు వచ్చిందన్నారు. పీసీసీ అధ్యక్షుడి స్వంత జిల్లా కాబట్టి ఈ జిల్లాను అన్నిరంగాల్లో అభివృద్ధి చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి కృత నిశ్చయంతో ఉన్నారని వెల్లడించారు. 2023లో పార్టీ అధికారంలోకి వస్తుందని అనుకోలేదు అందరు సమిష్టికృషితో వచ్చిందన్నారు. నిన్న బీఆర్ఎస్ చేసిన దీక్షా దివాస్ సందర్భంగా తాను చేసిన వ్యాఖ్యలకు కట్టుబడి ఉన్నట్లు తెలిపారు.

దేశంలోనే రికార్డు ....

నిజామాబాద్ నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా 15 సంవత్సరాలు పనిచేసిన కేశ వేణు దేశంలోనే కాంగ్రెస్ పార్టీలో కొత్త రికార్డు నెలకొల్పారని కితాబు ఇచ్చారు. అధిష్టానం ఇన్ని సంవత్సరాలు పాటు పని చేసేందుకు ఎవరికి అవకాశం ఇవ్వలేదు అన్నారు. పార్టీ ఏ కార్యక్రమాలు ఇచ్చిన విజయవంతంగా చక్కగా నడిపారని అభినందించారు. ఇప్పుడు కొత్త అధ్యక్షుడు ఈయన బాటలో ఈయన సూచించిన మార్గంలో నడవాలని సూచించారు. నూతన డీసీసీ అధ్యక్షుడు కే నగేష్ రెడ్డి మాట్లాడుతూ 1988 నుంచి సర్పంచ్ గా 1995 వరకు సర్పంచ్ గా పని చేశానని, డీ శ్రీనివాస్ తనను మండల పార్టీ అధ్యక్షుడిగా, నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుడిగా మూడుసార్లు అవకాశం కల్పించారని తెలిపారు. సర్పంచ్ ఎన్నికలో అత్యధిక స్థానాలలో కాంగ్రెస్ పార్టీ మద్దతు దారులను గెలిపించుకుంటామన్నారు. డిసిసి అధ్యక్షుడిగా అందరికీ అందుబాటులో ఉంటూ ప్రతి గ్రామము విసిట్ చేస్తా, అందరం కలిసి ఐక్యంగాపార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. కాంగ్రెస్ పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్లామన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, మాజీ మంత్రి మండవ వెంకటేశ్వర రావు, మాజీ ఎమ్మెల్సీలు ఆకుల లలిత, అరికేలా నర్సారెడ్డి, మాజీ మేయర్ డి సంజయ్, బాల్కొండ, ఆర్మూర్ ఇన్చార్జి లు సునీల్ రెడ్డి, వినయ్ రెడ్డి, డీ సీ సీ బీ చైర్మన్ కుంట రమేష్ రెడ్డి, జావిద్ అక్రమ్ తదితరులు పాల్గొన్నారు.



స్వచ్ఛ హరిత విద్యాలయాలకు ప్రశంసా పత్రాలు

- అభినందించిన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

ప్రతిపక్షం ప్రతినిధి, రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 1: జిల్లాలోని స్వచ్ఛ హరిత విద్యాలయాలకు ఎంపికైన హెచ్ఎంలు, బాధ్యులకు ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రశంసా పత్రాలు సోమవారం అందజేశారు. స్వచ్ఛ హరిత విద్యాలయాల కోసం సర్వే నిర్వహించగా, జిల్లాలోని 650 స్కూల్స్ సర్వేలో పాల్గొన్నాయి. ఇందులో నుంచి అత్యధిక స్కోర్ పొందిన 8 పాఠశాలలు ఎంపిక అయ్యాయి. కేటగిరి 1 (1 నుంచి 8వ తరగతి వరకు) ఎంపీపీఎస్ నేరేళ్ల, యూ పీ ఎస్ శ్రీ వాణి పోతుగల్, ఎంపీపీఎస్ మర్రిగడ్డ, ఎంపీపీఎస్ సిరిసిల్ల నెహ్రూ నగర్, కేటగిరి 2 కింద (9 నుంచి 12వ తరగతి వరకు) జడ్పీ హై స్కూల్ జిల్లెల్ల, జడ్పీ హై స్కూల్ వెల్జిపూర్, కేజీబీవీ ముస్తాబాద్, వివేకానంద హైస్కూల్ వేములవాడ ఎంపికకాగా, ఆయా విద్యా సంస్థల హెచ్ఎంలు, బాధ్యులను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం కార్యక్రమాన్ని నిర్వహించి, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రశంసా పత్రాలు అందజేసి, వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా విద్యాధికారి వినోద్ కుమార్, అధికారి సతీష్. తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ మద్యంపై నిషేధాజ్ఞలు కొనసాగింపు

- అనుమతి లేని డ్రోన్, డీజె సౌండ్స్ పై చర్యలు
- పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



ప్రతిపక్షం ప్రతినిధి, గోదావరిఖని, డిసెంబర్ 1: సాధారణ పౌరులు ప్రధానంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని రామగుండం కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం పై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను పొడిగిస్తున్నామని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఒక ప్రకటనలో తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మద్యం ప్రియుల ఆగడాలపై పలు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఈ నిషేధాజ్ఞలు డిసెంబర్ 1 నుండి జనవరి 12026 వరకు కొనసాగు తాయని తెలిపారు. పరిస్థితుల ప్రభావం దృష్ట్యా ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్లలో డీజే సౌండ్ వినియోగంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలు పొడిగించామని సీపీ తెలిపారు. అయితే వివిధ కార్యక్రమాల నిర్వహణకు మైక్ సెట్ వినియోగం తప్పనిసరి అని అనిపిస్తే సంబంధిత డివిజన్ ఏసీపీల అనుమతి పొందాలని సూచించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ ల పరిధిలో రామగుండం పోలీస్ కమిషనరేట్ 30 పోలీస్ యాక్టు 1861 ప్రకారం డిసెంబర్ 1 నుండి జనవరి 12026 వరకుఆమలులో వుంటుందని రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. రామగుండంకమిషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించకూడదన్నారు.



పోలీస్ ప్రజావాణి కి 11 ఫిర్యాదులు

ప్రతిపక్షం బ్యూరో, నిజామాబాద్, డిసెంబర్ 1 : నిజామాబాద్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 11 ఫిర్యాదులు వచ్చాయి. సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు సీపీ పలు సూచనలు చేశారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత పోలీస్ స్టేషన్ ల ఎస్.ఐ, సి.ఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని పరిష్కారానికి సూచనలు చేశారు. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకునేలా, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య తెలిపారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నామని తెలిపారు.



పోలీసుల కళాబృందంచే గ్రామాల్లో అవగాహన

ప్రతిపక్షం ప్రతినిధి, కామారెడ్డి, డిసెంబర్ 1: ప్రజల అవగాహన, భద్రత మరియు శాంతియుత ఎన్నికల నిర్వహణను లక్ష్యంగా పెట్టుకొని జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పోలీస్ కళాబృందం సోమవారం రెండు పోలీస్ స్టేషన్ల పరిధిలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించింది. జిల్లాలోని తాడ్వాయి పోలీస్ స్టేషన్ పరిధిలో తాడ్వాయి గ్రామంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమం సబ్ఇన్స్పెక్టర్ నరేష్ పర్యవేక్షణలో జరిగింది. ఎన్నికల సమయంలో ఎటువంటి ప్రలోభాలకు లోనకాకుండా, పాత కక్షల వల్ల వివాదాలు తలెత్తకుండా గ్రామంలో శాంతియుత వాతావరణం నెలకొనేలా ప్రజలకు సూచనలు అందించారు. విలువైన ఓటు హక్కును బాధ్యతతో వినియోగించుకోవాలని, అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 సేవలను ఉపయోగించవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాబృందం రోడ్డు భద్రత, సైబర్ మోసాలు, డ్రగ్స్ దుష్ప్రభావాలు, బాల్యవివాహాలు మహిళల భద్రత వంటి అంశాలను నాటక రూపంలో సులభంగా అర్థమయ్యేలా ప్రదర్శించింది. గ్రామ భద్రతను బలోపేతం చేయడంలో సీసీ కెమెరాల ప్రాధాన్యంను వివరించి, ప్రతి కాలనీ-గ్రామం స్వీయ భద్రత కోసం కెమెరాల ఏర్పాటు తప్పనిసరి అవుతుందని తెలిపారు. ఇదేరోజు, ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎల్లారెడ్డి మోడల్ & జూనియర్ కళాశాలలో కూడా కళాబృందం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం సబ్ఇన్స్పెక్టర్ మహేష్ పర్యవేక్షణలో జరిగింది. ఈ కార్యక్రమాల్లో తాడ్వాయి, షీ టీమ్ సభ్యులు, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి

- పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

ప్రతిపక్షం ప్రతినిధి, గోదావరిఖని, డిసెంబర్ 1: రాబోయే గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో సోమవారం రామగుండం పోలీస్ కమిషనర్ మంథని పోలీస్ స్టేషన్ పరిధిలోని గుంజపడుగు, రచ్చపల్లి గ్రామాల లోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను ప్రత్యక్షంగా సందర్శించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పరిశీలించి, అక్కడి పరిసరాలను సమీక్షించి శాంతిభద్రతల పరంగా తీసుకోవా ల్సిన పలు సూచనలను గుర్తించి సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికల సమయంలో ఎలాంటి ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడకుండా అవసరమైన అదనపు బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రజలు భయభ్రాంతి లేకుండా తమ ఓటు హక్కును వినియోగించే వాతావరణం కల్పించడానికి, పోలింగ్ రోజు ఎలాంటి అక్రమాలు, ఉద్రిక్తతలు చోటుచేసుకోకుండా పోలీసులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో శాంతి భద్రతలు కట్టుదిట్టంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి ఓటరు భయ భ్రాంతులు లేకుండా ఓటు హక్కు ను స్వేచ్ఛ గా వినియోగించుకునే లా పోలీస్ తరుపున అన్ని భద్రత ఏర్పాట్లు చేయడం జరుగుతుందని చట్టవ్యతిరేక చర్యలు ఎవరు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం అని కమిషనర్ తెలిపారు. స్థానిక ప్రజలకు, అన్ని పార్టీల కార్యకర్తల కు శాంతి భద్రతలు, చట్టపరమైన నిబంధనలు, ప్రవర్తనా నియమావళిని పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, మంథని సీఐ బి. రాజు, మంథని ఎస్ఐ రమేష్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.



బీజేపీలో చేరికలు

ప్రతిపక్షం ప్రతినిధి, నిర్మల్, డిసెంబర్ 1: లక్ష్మణ్ చాంద మండలం తీర్ పల్లి గ్రామానికి చెందిన తాజా మాజీ ఉప సర్పంచ్ సుంచు లింగన్న, తాజా మాజీ వార్డు మెంబర్ లు బొమ్మెన రవి, దేవోళ్ల సురేష్, పలువురు నాయకులు మోహన్, సుధాకర్, రాజేశ్వర్, రవి, సురేష్, రజినీకాంత్, గంగాధర్, లింగన్న , లు నేడు బీ ఆర్ ఎస్ పార్టీకి రాజీనామా చేసి బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి సమక్షంలో భారతీయ జనతా పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి వారికి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చిన్నయ్య, నాయకులు భూపాల్ రెడ్డి, అడ్వాల రమేష్, ముత్యం రెడ్డి, గంగన్న, సాయన్న, తో పాటు తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా పోలీస్ కిష్టయ్య వర్ధంతి

- ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి
- ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు శంకర్ ముదిరాజ్

ప్రతిపక్షం ప్రతినిధి, గోదావరిఖని, డిసెంబర్1: తెలంగాణ రాష్ట్ర ఉద్యమ తొలి అమరుడు పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ వర్ధంతిని సోమవారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు, సమన్వయ కమిటీ సభ్యులు డాక్టర్ చొప్పరి శంకర్ ముదిరాజ్ పాల్గొని పోలీస్ కిష్టయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగుస్తున్న సమయంలో స్వరాష్ట్ర సహకారం కావాడానికి తాను సమిధ నవుతానని, 1డిసెంబర్ 2009న కామారెడ్డి పట్టణం నడుబొడ్డున తుపాకీతో కాల్చుకుని, పుట్టకొక్కుల(పోలీసు) కిష్టయ్య ముదిరాజ్ తెలంగాణ మలిదశ ఉద్యమంలో ప్రత్యేక రాష్ట్ర కోసం అమరుడయ్యాడని అన్నారు. ఆయన బలిదానంతో ఉద్యమం మరింత ఉధృతమై తెలంగాణ రాష్ట్ర సాకారం అయ్యిందని శంకర్ ముదిరాజ్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర తొలి అమరుడిగా రాష్ట్రప్రభుత్వం గుర్తించాలని కోరారు. అలాగే ప్రతి సంవత్సరం పోలీస్ కృష్ణయ్య వర్ధంతిని అధికారికంగా నిర్వహించాలని, హైదరాబాదులోని ట్యాంక్ బండ్ పై కృష్ణయ్య విగ్రహం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రామగుండం ముదిరాజ్ సంఘం నాయకులు దబ్బెట శంకర్ ముదిరాజ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం లో రాష్ట్ర నాయకులు సబ్బు మల్లయ్య ముదిరాజ్, సాగంటి శంకర్ ముదిరాజ్, పిడుగు కృష్ణ ముదిరాజ్, తూడి రాజయ్య ముదిరాజ్, శీలం శ్రీనివాస్ ముదిరాజ్, బర్ల మల్లయ్య ముదిరాజ్, పిట్టల అంజయ్య ముదిరాజ్, కేశవేని బిక్షపతి ముదిరాజ్, గుర్రం సురేష్ ముదిరాజ్, చంద్రమౌళి ముదిరాజ్, మహేందర్ ముదిరాజ్, నీలం కుమార్ ముదిరాజ్, మబ్బు వంశీ ముదిరాజ్, గుర్రం ప్రణీత్ ముదిరాజ్, శివ ముదిరాజ్, చింతల రాజు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఈసీ నిబంధనలకు అనుగుణంగా విధులు నిర్వర్తించాలి

- పోలింగ్ కేంద్రాలను పరిశీలించాలి
- మౌలిక సదుపాయాలు తనిఖీ చేయాలి
- ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్
- గ్రామ పంచాయతీ ఎన్నికల ఆర్ఓలకు శిక్షణ



ప్రతిపక్షం ప్రతినిధి, రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 1: రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ ఈ సీ) నిబంధనలకు అనుగుణంగా విధులు నిర్వర్తించాలని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ ఆదేశించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని రిటర్నింగ్ అధికారులు(ఆర్ ఓ) లకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ఎన్నికల నిర్వహణ, ఓట్ల లెక్కింపు వివిధ అంశాలపై సోమవారం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు రవి కుమార్ తో కలిసి శిక్షణ ఇచ్చారు. పీపీటీ ప్రదర్శన ఇచ్చి ప్రతి అంశంపై వివరించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ మాట్లాడారు. ఎస్ ఈ సీ ఆదేశాల ప్రకారం విధులు నిర్వర్తించాలని సూచించారు. ప్రతి ఆర్ ఓ తమ పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాలను పరిశీలించాలని, విద్యుత్ సరఫరా, నీటి వసతి తదితర సదుపాయాలు తనిఖీ చేయాలని, సంబంధిత ఎంపీడీఓలు, అధికారులతో ఆ సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు, ఇంక ఇతర సామగ్రి సరిచూసుకోనేలా పీఓ లు, ఇతర పోలింగ్ సిబ్బందికి శిక్షణ ఇవ్వాలని సూచించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుంచి పోలింగ్ కేంద్రాలకు కేటాయించిన వాహనాల్లోనే ఎన్నికల సామగ్రి తరలించాలని స్పష్టం చేశారు. ఓట్ల లెక్కింపు, పోస్టల్ బ్యాలెట్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం ఆర్ ఓలకు లేవనెత్తిన సందేహాలను నివృత్తి చేశారు. శిక్షణలో డీఆర్డీఓ శేషాద్రి, జడ్పీ సీఈవో వినోద్ కుమార్, డీపీఓ షరీఫుద్దిన్, నోడల్ అధికారి భారతి, ట్రైనర్లు తదితరులు పాల్గొన్నారు.



సినిమా షూటింగ్‌లకు అత్యంత అనుకూలమైన రాష్ట్రంగా ఏపీని నిలుపుతాం. త్వరలో కొత్త ఫిల్మ్ టూరిజం పాలసీని ఆవిష్కరిస్తాం. మీడియా, ఎంటర్టైన్‌మెంట్ రంగంలో పెట్టుబడులు పెడితే ప్రోత్సాహం కల్పిస్తాం. కలిసి పనిచేసి తెలుగు సినీ పరిశ్రమలో నూతన అధ్యాయం సృష్టిద్దాం. నంది అవార్డుల ప్రదానోత్సవం, నాటకోత్సవాలను త్వరలోనే నిర్వహిస్తాం.
-ఏపీ మంత్రి దుర్గేశ్

ప్రాంతీయం



నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్

ప్రతిపక్షం, హనుమకొండ, డిసెంబర్ 1: ధర్మసాగర్ క్లస్టర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ పరిశీలించారు. నామినేషన్ల స్వీకరణ సందర్భంగా ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ను కలెక్టర్ పరిశీలించారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో ధర్మసాగర్, రాపాకపల్లి గ్రామాలకు సంబంధించి సర్పంచ్, వార్డు స్థానాలకు నామినేషన్లను స్వీకరిస్తున్న కౌంటర్లను కలెక్టర్ పరిశీలించి ఇప్పటివరకు ఎన్ని నామినేషన్లు వచ్చాయని, నిన్న ఆదివారం రోజున సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్ని నామినేషన్లు వచ్చాయని రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఎలక్షన్ నోటీసు, ఎలక్టోరల్, రిజర్వేషన్ల జాబితాను గ్రామపంచాయతీ కార్యాలయంలో పెట్టారా అని ఎంపీడీవో అనిల్ కుమార్ ను అడిగి తెలుసుకున్నారు. గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద అతికించిన ఎలక్షన్ నోటీసు, ఎలక్టోరల్ రోల్ ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారులు, ఎంపీడీవో అనిల్ కుమార్ లతో కలెక్టర్ మాట్లాడుతూ సర్పంచ్, వార్డు స్థానాలకు వచ్చిన నామినేషన్లకు విడివిడిగా ఫైళ్ళను పెట్టాలన్నారు. ప్రతి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద పెట్టిన ఎలక్షన్ నోటీసు, ఎలక్టోరల్ జాబితాను పెట్టారా లేదా అని ఎంపీడీవో పర్యవేక్షించాలన్నారు. హెల్ప్ డెస్కుల ద్వారా నామినేషన్ వేసే అభ్యర్థులకు కావాల్సిన సమాచారాన్ని తెలియజేయాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, స్థానిక తహసిల్దార్ సదానందం, ఎంపీవో సయ్యద్ అఫ్జల్ , రిటర్నింగ్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు పాల్గొన్నారు.

ఒలింపిక్స్‌కు ప్రాతినిధ్యం వహించడమే లక్ష్యం కావాలి

- విద్యార్థులకు ప్రేరణ కల్పించిన కలెక్టర్
- క్రీడల్లో రాణిస్తే భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని హితవు



ప్రతిపక్షం బ్యూరో, నిజామాబాద్, డిసెంబర్ 1: ఒలింపిక్స్ క్రీడా పోటీలలో ప్రాతినిధ్యం దక్కేలా స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకుని, ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి విద్యార్థిని, విద్యార్థులకు ఉద్బోధించారు. అంకిత భావంతో కఠోర సాధన చేస్తే ఒలింపిక్స్ లక్ష్యం సాధించవచ్చని ప్రేరణ కల్పించారు. జక్రాన్పల్లి మండలం పడకల్ గ్రామంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న పలువురు విద్యార్థిని, విద్యార్థులు వాలీబాల్ క్రీడలో జాతీయ స్థాయి పోటీలలో పాల్గొని ప్రతిభను చాటడం, పూర్వ విద్యార్థులు స్పోర్ట్స్ కోటాలో వివిధ శాఖలలో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన విషయాలను గమనించిన కలెక్టర్, విద్యార్థులతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. క్రీడల్లో రాణించడం వల్ల సమకూరే ప్రయోజనాల గురించి వారికి సవివరంగా తెలియజేశారు. విద్య, ఉద్యోగావకాశాల్లో ప్రత్యేక రిజర్వేషన్ తో పాటు, ఎంతో పేరు, ప్రఖ్యాతులు వస్తాయన్నారు. రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలకే పరిమితం కాకుండా ఒలింపిక్స్ క్రీడలలో పాల్గొనే స్థాయికి చేరుకునేలా నిరంతర సాధన ద్వారా ప్రతిభను మెరుగుపర్చుకోవాలని సూచించారు. ఒకే పాఠశాల నుండి వంద మందికి పైగా జాతీయ స్థాయి వాలీబాల్ క్రీడా పోటీలలో పాల్గొనే అవకాశం లభించడం గొప్ప విషయమని, గ్రామాభివృద్ధి కమిటీ తనవంతు తోడ్పాటును అందిస్తుండడం అభినందనీయమని అన్నారు. విద్యార్థులు మరింత పట్టుదలతో కృషి చేస్తే ఒలింపిక్స్ స్థాయికి చేరడం కష్టమేమీ కాదన్నారు. ఈ దిశగా స్పష్టమైన ప్రణాళికను రూపొందించుకుని విద్యార్థులకు నాణ్యమైన తర్ఫీదును అందించాలని కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి వ్యాయామ ఉపాధ్యాయుడు, వాలీబాల్ కోచ్ శ్రీనివాస్ ను ఆదేశించారు. అంతకుముందు పాఠశాలలో విద్యార్థులు కోసం వండిన మధ్యాహ్న భోజనం నాణ్యతను కలెక్టర్ తనిఖీ చేశారు. మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని, సరుకుల నాణ్యత విషయంలో రాజీ పడకూడదని, వంట గ్యాస్ పైనే భోజనం వండాలని సూచించారు. పాఠశాలలో మిషన్ భగీరథ మంచినీటి వసతి, బాలబాలికలకు వేర్వేరు టాయిలెట్స్, గ్రంథాలయంలో అందుబాటులో ఉన్న పుస్తకాలు తదితర వసతులను పరిశీలించారు. కిచెన్ గార్డెన్ నిర్వహణ గురించి అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట పాఠశాల ఉపాధ్యాయులు, స్థానిక అధికారులు ఉన్నారు.



అటు నామినేషన్.. ఇటు కాంగ్రెస్ లో చేరిక

ప్రతిపక్షం ప్రతినిధి, నిర్మల్, డిసెంబర్ 1: మామడ మండలం బూరుగుపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి నాగుల భూమన్న, వార్డు అభ్యర్థులు సోమవారం కాంగ్రెస్ పార్టీ నిర్మల్ నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీహరి రావు సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు. గ్రామస్తులు తీర్మానంతో సర్పంచ్ కు నాగుల భూమన్న, వార్డు సభ్యులుగా ఒకే ఒక్క నామినేషన్ దాఖలు చేశారు. వీరందరూ ఏకగ్రీవంగా ఎన్నికయ్యే అవకాశం ఉంది. ఇందులో మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ లింగారెడ్డి, మాజీ జడ్పిటిసి రఫీ, సంతోష్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేలా బోధన చేయాలి

ప్రతిపక్షం ప్రతినిధి, నిర్మల్, డిసెంబర్ 1: వరంగల్ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు సత్యనారాయణ రెడ్డి నిర్మల్ అర్బన్‌లోని శాంతినగర్ ప్రాథమిక పాఠశాల, కస్బా ఉన్నత పాఠశాలను సందర్శించారు. నిర్మల్ లోని శాంతినగర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల తొలి మెట్టు సామర్థ్యాలను పరిశీలించారు. మూడవ తరగతి వారి త్వరలో జరిగే ఫౌండేషన్ లెర్నింగ్ స్టడీ పై వివరించి, అందుకు తగిన విధంగా సంసిద్ధులు కావాలని ఉపాధ్యాయులకు, విద్యార్థులకు సూచించారు. విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించి వారిని అభినందించారు. నిర్మల్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల కస్బా ను సోమవారం సందర్శించి ఉపాధ్యాయులు మరియు ప్రధానోపాధ్యాయులతో సమావేశం జరిపి, రికార్డ్ లను పరిశీలించారు. అక్కడ జరుగుతున్న విద్య కార్యక్రమాల అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా భోజన పథకం ను కూడా పరిశీలించి, భోజన నాణ్యత గురించి విద్యార్థుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఉపాధ్యాయులందరూ విద్యాశాఖ సూచించే అన్ని కార్యక్రమాలను వంద శాతం అమలు చేసి విద్యార్థుల్లో విద్యా ప్రమాణాలు సాధించేలా భోధన చేసి, అందుకు తగిన విధంగా కృషి చేయాలని వారికి సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



ధాన్యం కొనుగోళ్లు వేగవంతం కావాలి

- హనుమకొండ కలెక్టర్ స్నేహ శబరీష్

ప్రతిపక్షం, హనుమకొండ, డిసెంబర్1: ధాన్యం కొనుగోళ్లు మరింత వేగవంతం కావాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ నిర్వాహకులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలోని ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ధాన్యం కొనుగోలు కేంద్రం ద్వారా ఇప్పటివరకు ఎంత ధాన్యాన్ని కొనుగోలు చేశారని, ఎన్ని ట్రక్కులు మిల్లులకు వెళ్లాయని, ఓపీఎంఎస్ ద్వారా ఎంతమంది రైతుల వివరాలను ఎంట్రీ చేశారని, గత సీజన్లో ఎంత ధాన్యం కొనుగోలు చేశారని, ప్రస్తుత సీజన్లో ఇప్పటివరకు ఎంత కొనుగోలు చేశారని, ధాన్యానికి సంబంధించిన ఇతర వివరాలను జిల్లా కలెక్టర్ ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులు, సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ట్రక్ సీట్లను కలెక్టర్ పరిశీలించారు. అక్కడ ఉన్న రైతులతో కలెక్టర్ మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, స్థానిక తహసిల్దార్ గుత్తికొండ సదానందం, ఎంపీడీవో అనిల్ కుమార్, డిపిఎం రాజేంద్రప్రసాద్, ఏపీఎం దేవానంద్, సీసీ శ్రీనివాస్, దాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులు ,రైతులు పాల్గొన్నారు.



నామినేషన్ల ప్రక్రియను లోటుపాట్లు లేకుండా పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

ప్రతిపక్షం ప్రతినిధి, నిర్మల్, డిసెంబర్ 1: గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల ప్రక్రియను లోటుపాట్లు లేకుండా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్మల్ గ్రామీణ మండలంలోని కొండాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలోని పంచాయితీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. నామినేషన్ల ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇక్కడ ఏర్పాటు చేసిన వసతులను పరిశీలించారు. నామినేషన్లు దాఖలు చేయడానికి వచ్చిన వారితో మాట్లాడుతూ, నామినేషన్ కేంద్రంలో అన్ని వసతులు ఉన్నాయో లేవో వారిని అడిగి తెలుసుకున్నారు. నామినేషన్లు దాఖలు చేసే వారికి కుల ధ్రువపత్రాల జారీ, బ్యాంకు ఖాతాలు తెరవడంలో ఏవైనా ఇబ్బందులు ఉన్నాయేమో అడిగారు. అభ్యర్థుల సహాయార్థం హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని అన్నారు. సిబ్బందితో మాట్లాడుతూ, హెల్ప్ డెస్క్ లో అందుబాటులో ఉంటూ, అభ్యర్థులకు సమాచారం ఇవ్వడంలో సహాయపడాలన్నారు. అధికారులు ఖచ్చితంగా సమయపాలన పాటించాలని పేర్కొన్నారు. క్లస్టర్ లో ఇప్పటి వరకు దాఖలు అయిన సర్పంచ్, వార్డు సభ్యుల నామినేషన్ ల వివరాలు వారి నుంచి అడిగి తెలుసుకున్నారు. నామినేషన్ల ప్రక్రియ మొత్తం పారదర్శకంగా, ప్రశాంతంగా పూర్తి చేయాలని వివరించారు. నామినేషన్ల ప్రక్రియకు సంబంధించి అన్ని రకముల ఫారములను తగినన్ని అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. అన్ని రిజిస్టర్లను పకడ్బందీగా నమోదు చేయాలన్నారు. రోజువారీగా నామినేషన్లకు సంబంధించి వివరాలన్నింటినీ తమకు అందజేయాలని వివరించారు. ప్రతిరోజు దాఖలు అయిన నామినేషన్ల పత్రాలను జాగ్రత్తగా భద్రపరచాలని తెలిపారు. నామినేషన్ల ప్రక్రియ పూర్తి అయ్యేవరకు పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు సిబ్బందిని ఆదేశించారు.ఈ తనిఖీలో డిపిఓ శ్రీనివాస్, తహసిల్దార్ ప్రభాకర్, ఎంపీడీవో ఎంపీడీవో గజానన్, ఎన్నికల అధికారులు, సిబ్బంది, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



జర్నలిస్టుల పోరుబాట పుష్కర కాలం నిర్లక్ష్యంపై ఉక్కుపాదం!

- డిసెంబర్ 3న హైదరాబాద్‌లో మహా ధర్నా:
- ప్రభుత్వాల హామీల మోసంపై టీయూడబ్ల్యూజే (ఐజేయూ)జిల్లా ప్రధాన కార్యదర్శి వెంక గారి భూమయ్య ఆగ్రహం


ప్రతిపక్షం, నిర్మల్, డిసెంబర్ 1: రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో గత, ప్రస్తుత ప్రభుత్వాలు చూపిస్తున్న నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఐజేయూ) ఉద్యమబాట పట్టిందని టీయూడబ్ల్యూజే, ఐజేయూ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంక గారి భూమయ్య అన్నారు. సుదీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్న తమ డిమాండ్ల సాధన కోసం డిసెంబర్ 3వ తేదీన హైదరాబాద్‌లోని మాసబ్ ట్యాంక్ వద్ద గల రాష్ట్ర సమాచార శాఖ కార్యాలయం ముందు మహా ధర్నా ను విజయవంతం చేయాలన్నారు. స్థానిక ఆర్ అండ్ బి కార్యాలయంలో కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులు దాదాపు పన్నెండేళ్లుగా అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వాలు మాత్రం ఏమాత్రం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం కేవలం మాటలకే పరిమితమై, వారికి మొండిచేయి చూపించిందన్నారు. ఇక ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు "తమ ప్రభుత్వం ఏర్పడితే సమస్యలను తక్షణమే పరిష్కరిస్తాం" అని గట్టి హామీ ఇచ్చినా, రెండు సంవత్సరాలు గడుస్తున్నా ఆ హామీలు ఆచరణకు నోచుకోలేదని, కేవలం మాటలతోనే కాలం వెళ్లబుచ్చుతోందని తీవ్ర విమర్శలు చేశారు. ప్రభుత్వాలు కేవలం హామీలకు పరిమితం కావడాన్ని నిరసిస్తూనే ఈ మహా ధర్నాకు పిలుపునిచ్చామని స్పష్టం చేశారు.ఈ ధర్నా ద్వారా జర్నలిస్టులు ప్రభుత్వాన్ని కోరుతున్న ప్రధాన డిమాండ్లు వారి సంక్షేమానికి, అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కార్డులు వెంటనే మంజూరు చేయాలి. ఉద్యోగులకు అందించే తరహాలో జర్నలిస్టులకు కూడా మెరుగైన హెల్త్ కార్డుల పంపిణీని చేపట్టాలి.ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ఇంటి స్థలాల కేటాయింపు ప్రక్రియను తక్షణమే ప్రారంభించాలి. ఈ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం జిల్లా నుండి జర్నలిస్టులందరూ భారీ సంఖ్యలో తరలి వచ్చి, ఈ మహా ధర్నాను విజయవంతం చేయాలని వెంక గారి భూమయ్య విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్పెషల్ మీడియా కన్వీనర్ టి. యోగేష్ కుమార్, జిల్లా సంయుక్త కార్యదర్శులు జల్దా మనోజ్, సట్ల హనుమాన్లు, సభ్యులు జహీర్ హైమద్, బి. భాను చందర్, డి.ఎస్. మధు, ప్రసాద్, నరేష్, రాజేశ్వర్, ఇంతియాజ్ అలీ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి

- కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి



ప్రతిపక్షం బ్యూరో, నిజామాబాద్, డిసెంబర్ 1: నిజామాబాద్ నగర పాలక సంస్థ పరిధిలో సదుపాయాల మెరుగుదల కోసం చేపట్టిన అభివృద్ధి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన నగర పాలక సంస్థ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఇంజినీరింగ్ విభాగం అధికారులతో అభివృద్ధి పనుల ప్రగతిపై సమీక్ష జరిపారు. ఒక్కో జోన్ వారీగా మంజూరైన పనుల గురించి ప్రస్తావిస్తూ, ప్రస్తుతం అవి ఏ దశలో ఉన్నాయి, ఏ మేరకు నిధులు ఖర్చు చేశారు, ఎక్కడెక్కడ సదుపాయాల పునరుద్ధరణ జరిగింది తదితర వివరాలను ఆరా తీశారు. ఈ సందర్భంగా పలు డివిజన్లలో సీ.సీ, బీ.టీ రోడ్ల ప్యాచ్ వర్క్ పనులు, రోడ్ల నిర్మాణాలు ఇంకనూ ప్రారంభం కాకపోవడం పట్ల కలెక్టర్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. సకాలంలో పనులు చేపట్టి, నిర్ణీత గడువు లోపు పూర్తి చేయాలని కాంట్రాక్టర్లతో ఒప్పందం ఉన్నప్పటికీ, పనులను ఎందుకు ప్రారంభించలేదని నిలదీశారు. మైల్ స్టోన్ ప్రకారం నిర్ణీత గడువు లోపు పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని, పనులు చేపట్టకపోతే అగ్రిమెంట్ రద్దు చేసుకుని సదరు కాంట్రాక్టర్ ను బ్లాక్ లిస్టులో పెట్టాలని ఆదేశించారు. ప్రజలకు సౌకర్యాల కల్పన విషయంలో ఎంతమాత్రం రాజీ పడకూడదని, కాంట్రాక్టర్లకు వత్తాసు పలికే ధోరణిని అవలంభిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రోడ్ల నిర్మాణం, మరమ్మతులు, వీధి దీపాల ఏర్పాటు తదితర అన్ని రకాల పనుల ప్రగతి గురించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. జాప్యానికి తావు లేకుండా ఆయా విభాగాల వారీగా పనులను విభజించుకుని, ఏకకాలంలో జరిగేలా చిత్తశుద్ధితో కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. గడువు లోపు పనులన్నీ పూర్తయ్యేలా ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్లాలని అన్నారు. ఏ చిన్న పని కూడా పెండింగ్ లో ఉండకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, నాణ్యతతో పనులు జరిగేలా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. తదుపరి సమీక్ష జరిపే సమయానికి అన్ని పనులు ప్రారంభమై, స్పష్టమైన పురోగతి కనిపించాలని అన్నారు. సమీక్షలో అదనపు కలెక్టర్ అంకిత్, నగర పాలక సంస్థ సహాయ రవీంద్రసాగర్, ఇంజినీరింగ్ విభాగం అధికారులు పాల్గొన్నారు.



విధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్నిర్మించే పనిలో ఉన్నాం. 94 శాతం స్ట్రైక్ రేట్‌తో గెలిపించారు. ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నాం. ఏడాదికి 3 సిలిండర్లు ఇస్తున్నాం. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నాం. ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా తల్లికి వందనం అమలు చేస్తున్నాం.

- ఏలూరు సభలో సీఎం చంద్రబాబు

శ్రీలంకకు భారత్ భారీ సాయం



- ఆ దేశ అధ్యక్షుడికి ఫోన్ చేసిన ప్రధాని మోడీ..'ఆపరేషన్ సాగర్ బంధు' తో మరింత సాయం

ప్రతిపక్షం నేషనల్ బ్యూరో, న్యూఢిల్లీ, డిసెంబర్ 1: ఇటీవల సంభవించిన దిత్వా తుఫాన్ కారణంగా భారీగా ఆస్తి, ప్రాణ నష్టం చవిచూసిన శ్రీలంకకు భారత ప్రభుత్వం ఆపన్నహస్తం అందిస్తోంది. ఇప్పటికే సహాయక బృందాలను పంపిన భారత్ పొరుగు దేశానికి మరింత సాయం చేసేందుకు సిద్ధమైంది. సోమవారం లంక అధ్యక్షుడు అరుణ కుమర్ దిస్సనాయకే తో ప్రధాని నరేంద్ర మోడీ ఫోన్‌లో మాట్లాడారు. 'ఆపరేషన్ సాగర్ బంధు' కింద శ్రీలంకకు మరింత సాయం అందిస్తామని మోడీ హామీ ఇచ్చారు. తుఫాన్ ధాటికి సంభవించిన వరదల్లో ప్రాణాలు కోల్పోయిన వారికి సంతాపం తెలిపారు భారత ప్రధాని. దిత్వా తుఫాన్ సృష్టించిన విలయం అంతాఇంతా కాదు. ఈ విపత్కర పరిస్థితుల్లో శ్రీలంకకు భారత ప్రభుత్వం అన్నివిధాలా సాయం చేస్తోంది. సోమవారం లంక అధ్యక్షుడు అరుణ కుమర్ దిస్సనాయకేతో ఫోన్‌లో మాట్లాడిన.. ప్రధాని నరేంద్ర మోడీ ఆ దేశంలోని తాజా పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఆపరేషన్ సాగర్ బంధు కింద సాయం చేస్తామని చెప్పిన మోడీకి లంక నాయకుడు దిస్సనాయకే కృతజ్ఞతలు తెలిపారు. ఇటీవల బీభత్సం సృష్టించిన దిత్వా తుఫాన్ ఇప్పటివరకూ శ్రీలంకలో 200 మందిని బలిగొన్నది.. వేలాదిమందిని నిరాశ్రయులను చేసింది. వరద గుప్పిట చిక్కుకున్న శ్రీలంక ప్రజలను కాపాడేందుకు భారత వాయుసేన వెంటనే రంగంలోకి దిగింది. కొండచరియలు విరిగిపడిన కొటమలే ప్రాంతం నుంచి పలువురిని సురక్షిత ప్రాంతాలకు తరలించింది. అంతేకాదు ఇప్పటికే 21 టన్నుల సామగ్రిని లంకకు పంపింది భారత్.

విశ్వ వీక్షణం









హెల్దీ అనుకొని తింటున్నారా..?

మనం తీసుకునే ఆహారం కారణంగానే మన ఆరోగ్యం ఆధారపడి ఉంటుంది. మనం మంచి ఫుడ్స్ తింటే హెల్దీగా ఉంటాం. అదే విధంగా, కొన్ని ఫుడ్స్‌ని ఆరోగ్య సమస్యల్ని తీసుకొస్తాయి. అందులో ముఖ్యంగా, కొన్ని ఫుడ్స్ క్యాన్సర్‌కి కారణమవుతాయి.

హెల్దీ ఫుడ్స్ అనగానే మనకి మిల్లెట్స్, నెయ్యి, కూరగాయలు, తాజా పండ్లు, పప్పులే మన ఊహలోకి కనిపిస్తాయి. ఇవి శరీరానికి బలాన్నిచ్చి ఆరోగ్య సమస్యలకి దూరంగా ఉంచుతాయి. ఇవి ఓ వైపు. మరోవైపు కొన్ని ఫుడ్స్, డ్రింక్స్ మన ఆరోగ్యానికి అస్సలు మంచివి కావు. ఇవి మన శరీరంలోని రక్తనాళాలు, ఇతర ఆరోగ్యాన్ని పెంచే గొట్టాల్ని ఇరుగ్గా చేస్తాయి. ఈ నాళాలు, గొట్టాల గుండా రక్తం, శ్వాస, ఇతర ద్రవాలు సరఫరా అవుతాయి. అయితే, అన్‌హెల్దీ ఫుడ్ తినడం వల్ల కొలెస్ట్రాల్ పెరుగుతుంది. దీంతో షుగర్ లెవల్స్, టాక్సిన్స్ పెరుగుతాయి. దీంతోపాటు వ్యర్థపదార్థాలు కూడా పేరుకుపోతాయి. ఈ పరిస్థితి కారణంగా షుగర్, గుండె జబ్బులు, ఊబకాయం, క్యాన్సర్ వంటి సమస్యలొస్తాయి. అందుకే, అలాంటి ఫుడ్స్ తినకపోవడమే మంచివి.





కల్తీ నెయ్యి

నెయ్యి ఎంత ఆరోగ్యకరమో అందరికీ తెలిసిందే. అందుకే, అందరూ నెయ్యిని డైట్‌లో యాడ్ చేస్తారు. ఈ నేపథ్యంలోనే చాలా మంది నెయ్యిని కల్తీ చేస్తున్నారు. ఇలాంటి కల్తీ నెయ్యి తినడం వల్ల శరీరంలో చాలా సమస్యలొస్తాయి. కారణం కల్తీ నెయ్యిలో కెమికల్స్, సింథటిక్ కలర్స్ వేస్తారు. వీటివల్ల క్యాన్సర్స్ లాంటి ప్రమాద సమస్యలొస్తాయి.

రసాయనాలు వేసి పండించిన పండ్లు

పండ్లు మంచివే. కానీ, కెమికల్స్ వేసి పండించిన పండ్లు ఆరోగ్యానికి అస్సలు మంచివి కావు. ఈ మధ్యకాలంలో చాలా రకాల పండ్లని అలానే తయారుచేస్తున్నారు. వీటిని తినడం వల్ల ప్రమాదకర సమస్యలొస్తున్నాయి. ఆపిల్స్ లాంటి పండ్లు చూడ్డానికి ఎర్రగా అందంగా కనిపించేందుకు మైనం వాడతున్నారు. ఇలాంటి పండ్లు తింటే గుండె జబ్బులు, ఫుడ్ పాయిజనింగ్, కొలొరెక్టల్ క్యాన్సర్స్ వస్తాయి.

చిప్స్

చిప్స్, ఫ్రెంచ్ ఫ్రైస్ వంటివి తినడానికి చాలా టేస్టీగా ఉంటాయి. కానీ, వీటిలో ఎక్కువగా కొవ్వు ఉంటుంది. వీటిని తీసుకోవడం వల్ల చెడు కొలెస్ట్రాల్ పెరుగుతుంది. ఈ కొలెస్ట్రాల్ గుండె ధమనుల్లో పేరుకుపోయి గుండె పోటుకి కారణమవుతుంది. కారణం ఎక్కువ వేడిపై చిప్స్‌ని వేయించడమే. ఇలా వేయించడం వల్లే క్యాన్సర్‌కి కారణమయ్యే రసాయనాలు విడుదలై సమస్యల్ని తీసుకొస్తాయి.

ప్యాకేజ్డ్ జ్యూస్‌లు

పండ్ల రసాలు తాగడం వల్ల శరీరానికి ఎనర్జీ వస్తుంది. అయితే, ప్యాకేజ్డ్ జ్యూస్ తాగితే మాత్రం అస్సలు మంచిది కాదు. ఇందులో ఆర్టిఫీషియల్ కలర్స్, షుగర్స్ కలుస్తాయి. వీటి వల్ల డయాబెటిస్ వంటి ప్రమాదకర సమస్యలొస్తాయి. ఇవి ఆరోగ్యానికి అంత మంచిది కాదు.

ఎనర్జీ డ్రింక్స్

ప్యాకేజ్ చేసిన ఎనర్జీ డ్రింక్స్ మనకి అప్పటికప్పుడు శక్తిని అందించినప్పటికీ ఆరోగ్యానికి మాత్రం అస్సలు మంచివి కావు. ఎందుకంటే ఇవి ఎక్కువ పంచదార, కెఫిన్‌తో తయారు చేస్తారు. వీటిని తీసుకోవడం వల్ల రక్తంలో షుగర్ లెవల్స్ పెరిగి, బ్రెయిన్ హెల్త్ కూడా తగ్గుతుంది.

వీటితో పాటు

కేక్స్, బిస్కెట్స్వైట్ బ్రెడ్ప్రాసెస్డ్, ఫ్రోజెన్ మీట్పిజా, బర్గర్సాఫ్ట్ ఫుడ్ఆల్కహాల్, స్మోకింగ్. ఇవన్నీ కూడా ఆరోగ్య సమస్యలకి కారణమవుతాయి. కాబట్టి, వీటిని తీసుకోకపోవడమే మంచిది.





మరో కేసులో షేక్ హసీనాకు ఐదేళ్ల జైలు

ఢాకా, డిసెంబర్ 1: బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాకు మరో అవినీతి కేసులో ఎదురుదెబ్బ తగిలింది. పూర్బాచల్ న్యూ టౌన్ ప్రాజెక్టు భూముల కేటాయింపులో అక్రమాలకు పాల్పడ్డారన్న ఆరోపణలపై ఢాకాలోని ప్రత్యేక కోర్టు ఆమెకు ఐదేళ్ల జైలు శిక్ష విధించింది. సోమవారం ఈ సంచలన తీర్పును వెలువరించింది. ఇదే కేసులో హసీనా సోదరి షేక్ రెహానాకు ఏడేళ్లు, ఆమె మేనకోడలు, బ్రిటిష్ ఎంపీ తులిప్ సిద్ధిఖీకి రెండేళ్ల జైలుశిక్షను కోర్టు ఖరారు చేసింది. ఢాకా స్పెషల్ కోర్టు న్యాయమూర్తి ఎండీ రబియుల్ ఆలం ఈ తీర్పును ప్రకటించారు. విచారణ సందర్భంగా నిందితులు ముగ్గురూ కోర్టుకు హాజరుకాలేదు. కేసులో మరో 14 మంది నిందితులకు కూడా తలా ఐదేళ్ల జైలు శిక్షపడింది. దోషులైన 17 మందికి లక్ష బంగ్లాదేశ్ టాకాల చొప్పున జరిమానా విధించారు. జరిమానా చెల్లించకపోతే అదనంగా మరో ఆరు నెలలు జైలుశిక్ష అనుభవించాలని ఆదేశించారు. బంగ్లాదేశ్ అవినీతి నిరోధక కమిషన్ ఈ భూ కేటాయింపుల వ్యవహారంపై మొత్తం ఆరు కేసులు దాఖలు చేసింది. కాగా, ఇదే తరహా అవినీతి ఆరోపణలపై గత నవంబర్ 27న కూడా మరో కోర్టు హసీనాకు 21 ఏళ్ల జైలు శిక్ష విధించింది. అదేవిధంగా అల్లర్ల సందర్భంగా మానవత్వానికి వ్యతిరేకంగా ఆదేశాలు ఇచ్చి వందలాది మరణాలకు కారణమయ్యారన్న కేసులో ఆమెకు మరణశిక్ష కూడా విధించారు. తాజా తీర్పుపై షేక్ హసీనా కుటుంబ సభ్యులు తీవ్రంగా స్పందించారు. తమపై మోపిన అవినీతి ఆరోపణలన్నీ నిరాధారమైనవని, రాజకీయ దురుద్దేశంతో కూడుకున్నవని ఓ ప్రకటనలో ఖండించారు. మహమ్మద్ యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం ఏసీసీని నియంత్రిస్తోందని ఆరోపించారు.

రైతులను నిందించడం సరికాదు

- ఢిల్లీ వాయు కాలుష్యంపై సుప్రీం విచారణ

ప్రతిపక్షం నేషనల్ బ్యూరో, న్యూఢిల్లీ, డిసెంబర్ 1: ఢిల్లీతో పాటు పరిసర ప్రాంతాల్లో వాయు కాలుష్యం తీవ్రస్థాయిలో ఉంటోంది. ఈ నేపథ్యంలో సోమవారం ఢిల్లీ వాయు కాలుష్యంపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఈ సందర్భంగా సర్వోన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. దేశరాజధానిలో పెరుగుతున్న వాయు కాలుష్యానికి రైతులను నిందించడం సరికాదని పేర్కొంది. పంట వ్యర్థాల దహనాన్ని రాజకీయం చేయవద్దని, దాన్ని అహంకారానికి సంబంధించిన విషయంగా పరిగణించకూడదని వ్యాఖ్యానించింది. పంట దహనం చేయకూడదంటే వ్యర్థాలను తొలగించడానికి వారి వద్ద యంత్రాలు కూడా ఉండాలని పేర్కొంది. ఢిల్లీ కాలుష్యం అంశాన్ని కాలానుగుణమైన అంశంగా పరిగణించలేమని తెలిపింది. కాలుష్య నివారణకు శాస్త్రీయ పరిష్కారాల కోసం ప్రయత్నాలు చేయాలని కమిషన్ ఫర్ ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ , కేంద్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు సూచించింది. కాలుష్య నివారణకు ఇప్పటివరకు ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ తీసుకున్న చర్యలవల్ల గాలి నాణ్యత ఎంతమేరకు మెరుగుపడిందనే విషయంపై వారంలోపు నివేదిక సమర్పించాలని ఆదేశించింది. వారి కార్యాచరణ ప్రణాళిక అసమర్థంగా ఉంటే ప్రత్యామ్నాయాల గురించి ఆలోచించాల్సి ఉంటుందని అభిప్రాయం వ్యక్తంచేసింది. కాలుష్యం విషయంలో ప్రతిసారి పంట వ్యర్థాల దహనాన్ని కారణంగా చూపడం సరైన చర్య కాదని సుప్రీంకోర్టు మందలించింది. రైతులపై నింద వేయడం అలవాటుగా మారిపోయిందని అసహనం వ్యక్తంచేసింది. కాలుష్యానికి గల ప్రధాన కారణం ఏదనే విషయాన్ని గుర్తించాలని కేంద్ర ప్రభుత్వానికి సూచించింది.





అల్ ఫలాహ్ వర్సిటీ వ్యవస్థాపకుడు

సిద్దీఖ్ కు 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ

ప్రతిపక్షం నేషనల్ బ్యూరో, న్యూఢిల్లీ, డిసెంబర్ 1: అల్ ఫలాహ్ యూనివర్సిటీ వ్యవస్థాపకుడు జావద్ అహ్మద్ సిద్ధిక్‌ను ఢిల్లీ హైకోర్టు 14 రోజుల జుడిషియల్ కస్టడీ విధించింది. ఢిల్లీలోని ఎర్రకోట వద్ద జరిగిన కారు పేలుడు ఉగ్ర ఘటనతో లింకున్న మనీల్యాండరింగ్ కేసులో జావద్ అహ్మద్‌ను అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే. నవంబర్ 19వ తేదీన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ సిద్ధిక్‌ను 13 రోజుల కస్టడీలోకి పంపిన విషయం తెలిసిందే. కస్టడీ సమయంలో తనకు మెడిసిన్, కంటి అద్దాలు ఇవ్వాలని కోరుతూ సిద్ధిక్ తరపున న్యాయవాది కోర్టులో పిటీషన్ దాఖలు చేశారు. అయితే ఆయన రిక్వెస్ట్‌కు జడ్జి అనుమతి ఇచ్చారు.


తీవ్రమైన సమస్యలపై చర్చ కోరితే డ్రామా అంటారా?

- ప్రధానిపై మండిపడిన ప్రియాంక గాంధీ

ప్రతిపక్షం నేషనల్ బ్యూరో, న్యూఢిల్లీ, డిసెంబర్ 1: చట్టసభల్లో డ్రామాలు ఆడవద్దని, టిప్స్ ఇస్తానని ప్రధాని నరేంద్ర మోదీ విసిరిన వ్యంగ్యాస్త్రాలపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకాగాంధీ వాద్రా స్పందించారు. సమావేశాల్లో భాగంగా ప్రత్యేక సమగ్ర సవరణ, ఢిల్లీ కాలుష్యం వంటి తీవ్రమైన అంశాలను లేవనెత్తడం డ్రామా ఎలా అవుతుందని ఆమె ప్రశ్నించారు. ఎన్నికల నిర్వహణలో అవకతవకలు, ఎస్ఐఆర్, కాలుష్యం వంటివి తీవ్రమైన అంశాలని, వాటిని చర్చిద్దామని ప్రియాంకాగాంధీ అన్నారు. సీరియస్ అంశాలపై చర్చ లేకపోతే పార్లమెంట్ దేనికి..? అని ఆమె ప్రశ్నించారు. ఆయా అంశాలపై మాట్లాడటమేమీ డ్రామా కాదని, ప్రజా సమస్యలపై ప్రజాస్వామ్య చర్చలకు అనుమతించకపోవడమే డ్రామా అని వ్యాఖ్యానించారు. ఇదిలావుంటే ప్రధాని మోదీ పార్లమెంట్ వేదికగా ప్రజాసమస్యలపై చర్చించడానికి బదులు మరోసారి నాటకీయ ప్రసంగం చేశారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శించారు. కాంగ్రెస్ రాజ్యాంగ విలువలకు కట్టుబడి ఉంటుందని చెప్పారు. సోమవారం శీతాకాల సమావేశాల ప్రారంభానికి ముందు పార్లమెంట్ ఆవరణలో ప్రధాని మోదీ మీడియాతో మాట్లాడారు.







హార్దిక్ ఈజ్ బ్యాక్

భారత క్రికెట్ అభిమానులకు గుడ్‌న్యూస్. టీ20 ప్రపంచకప్ హీరో హార్దిక్ పాండ్యా వచ్చేస్తున్నాడు. ఆసియా కప్‌లో గాయం కారణంగా రెండు నెలలకుపైగా జట్టుకు దూరమైన ఈ బరోడా క్రికెటర్‌కు బెంగళూరులోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దేశవాళీ క్రికెట్‌లో సత్తా చాటి జాతీయ జట్టులోకి పునరాగమనం చేయాలనుకుంటున్నాడు పాండ్యా. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో బరోడా తరఫున బరిలోకి దిగనున్నాడీ ఇండియన్ స్టార్. ఆసియా కప్‌లో ఎడమ కాలి తొడకండరాల గాయంతో బాధపడిన పాండ్యా ప్రస్తుతం కోలుకున్నాడు. ఆస్ట్రేలియాతో వన్డే సిరీస్.. స్వదేశంలో దక్షిణాఫ్రికాతో వన్డే సిరీస్‌కు దూరమైన అతడు.. తాజాగా అక్టోబర్ 14న సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో చేరాడు. నెలకుపైగా నిపుణుల సమక్షంలో బౌలింగ్ సాధన చేసిన అతడు పట్టు సాధించాడు. నవంబర్ 30న అక్కడ ఫిట్‌నెస్ నిరూపించుకున్న ఈ ఆల్‌రౌండర్ దేశవాళీలో ఆడేందుకు మార్గం సుగమమైంది.


సెలెక్టర్ రిపోర్టు తర్వాత..

సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో డిసెంబర్ 2న పంజాబ్‌తో, డిసెంబర్ 4న గుజరాత్‌తో బరోడా తలపడనుంది. ఈ రెండు మ్యాచ్‌ల తర్వాత పాండ్యా ఫిట్‌నెస్‌ను బట్టి మరో మ్యాచ్ ఆడిస్తామని బరోడా క్రికెట్ వెల్లడించింది. ఈ టోర్నీలో పాండ్యా బౌలింగ్, బ్యాటింగ్‌ను జాతీయ సెలెక్టర్ ప్రజ్ఞాన్ ఓజా పరిశీలించనున్నాడు. పాండ్యా ఫిట్‌నెస్, ప్రదర్శన గురించి చీఫ్ సెలెక్టర్‌కు అతడు రిపోర్టు ఇవ్వనున్నాడు. అప్పుడు అంతా ఒకే అనిపిస్తే.. సఫారీలతో టీ20 సిరీస్‌లో పాండ్యా ఆడినా ఆశ్చర్యం అక్కర్లేదు. డిసెంబర్ 9 నుంచి భారత్, దక్షిణాఫ్రికా మధ్య పొట్టి సిరీస్ మొదలవ్వనుంది. వచ్చే ఏడాది టీ20 ప్రపంచకప్ సన్నద్ధతలో ఉన్న టీమిండియాకు పాండ్యా పునరాగమనం బిగ్ బూస్ట్ కానుంది.



ఫిట్‌నెస్ టెస్టుకు శుభ్‌మన్ గిల్

భారత టెస్టు, వన్డే జట్ల సారథి శుభ్‌మన్ గిల్ సోమవారం బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (సీవోఈ)కు పయనమయ్యాడు. దక్షిణాఫ్రికాతో కోల్‌కతాలో జరిగిన తొలి టెస్టులో మెడ నొప్పితో రెండో టెస్టుకు దూరమైన అతడు.. వన్డేలూ ఆడటం లేదు. అయితే ఈనెల 9 నుంచి సఫారీలతో మొదలుకాబోయే టీ20 సిరీస్ ద్వారా రీఎంట్రీ ఇవ్వాలని భావిస్తున్న గిల్.. ఫిట్‌నెస్ నిరూపించుకునేందుకు సీవోఈకి వెళ్లినట్టు బీసీసీఐ వర్గాలు తెలిపాయి. సీవోఈలో నిపుణుల పర్యవేక్షణలో గిల్ బ్యాటింగ్, మ్యాచ్ ఫిట్‌నెస్‌పై నిర్ధారణకు వచ్చాక అతడు పూర్తిస్థాయిలో ఫిట్‌గా ఉంటేనే టీ20 జట్టులోకి తీసుకోనున్నట్టు తెలుస్తున్నది. అయితే ప్రస్తుతానికైతే సఫారీలతో టీ20 సిరీస్‌కు అతడు పాల్గొనే అవకాశాలు 5050గానే ఉన్నాయని తెలుస్తున్నది. ఆసియా కప్ సందర్భంగా గాయపడి సీవోఈలో పునరావాసం పొందిన ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా పూర్తిగా ఫిట్ అయ్యాడు. ప్రస్తుతం జరుగుతున్న సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో ఆడేందుకు అతడికి సీవోఈ నుంచి గ్రీన్‌సిగ్నల్ వచ్చింది. దీంతో అతడు మంగళవారం పంజాబ్‌తో జరుగబోయే మ్యాచ్‌లో బరోడా తరఫున బరిలోకి దిగనున్నాడు.



హరేంద్రసింగ్ రాజీనామా

- వ్యక్తిగత కారణాలతో తప్పకున్న మహిళల హాకీ కోచ్

భారత మహిళల హాకీ జట్టు చీఫ్ కోచ్ హరేందర్ సింగ్ తన బాధ్యతల నుంచి తప్పుకున్నాడు. వ్యక్తిగత కారణాలతో కోచ్ పదవికి రాజీనామా చేసినట్టు ఆయన సోమవారం ఒక ప్రకటనలో తెలిపాడు. నిరుడు ఏప్రిల్‌లో కోచ్‌గా బాధ్యతలు స్వీకరించిన ఆయన మార్గదర్శకత్వంలో భారత జట్టు గతేడాది నవంబర్‌లో ఆసియా చాంపియన్స్‌గా నిలిచింది. కానీ 202425 సీజన్‌లో ఎఫ్‌ఐహెచ్ ప్రో లీగ్‌లో మాత్రం భారత జట్టు ఆఖరి స్థానంతో ముగించడంతో ఆయనపై విమర్శలు వెల్లువెత్తాయి.



ఇరాన్ కు షాకిచ్చిన భారత అండర్ 17 ఫుట్ బాల్ జట్టు

మనకంటే అత్యంత తక్కువ ర్యాంకులు కల్గిన జట్ల చేతిలో సీనియర్ జట్టు ఓటములు, దేశీయంగా ఫుట్‌బాల్ ఆటపై నెలకొన్న స్తబ్ధత, ఇండియన్ సూపర్ లీగ్ (ఐఎస్ఎల్)పై కొనసాగుతున్న అనిశ్చితి వేళ భారత అండర్ 17 ఫుట్‌బాల్ జట్టు సంచలనమే చేసింది. ఏఎఫ్‌సీ అండర్ 17 ఆసియా కప్ క్వాలిఫయర్స్‌లో భాగంగా అహ్మదాబాద్ వేదికగా ఆదివారం అర్ధరాత్రి జరిగిన మ్యాచ్‌లో యువ భారత్.. 21తో ఆసియా దిగ్గజం, మాజీ చాంపియన్ ఇరాన్‌కు షాకిచ్చింది. వచ్చే ఏడాది టోర్నీకి అర్హత సాధించాలంటే తప్పక నెగ్గాల్సిన మ్యాచ్‌లో మన అబ్బాయిలు సత్తాచాటారు. 19వ నిమిషంలో అమీర్ రెజా గోల్ చేసి ఖాతా తెరవగా.. ప్రథమార్థం ముగియడానికి ముందు కెప్టెన్ పెనాల్టీని గోల్‌గా మలిచి భారత ఆధిక్యాన్ని రెట్టింపు చేశాడు. 52వ నిమిషంలో గోల్ చేసిన ఇరాన్.. మ్యాచ్‌ను డ్రా చేయడానికి యత్నించినా భారత కుర్రాళ్లు ఆ అవకాశమివ్వలేదు. ఈ టోర్నీలో అర్హత సాధించడం భారత్‌కు ఇది పదోసారి.

గంభీర్, అగార్కర్ తో బీసీసీఐ కీలక భేటీ

స్వదేశంలో దక్షిణాఫ్రికాతో వన్డే సిరీస్ ఆడుతున్న కీలక తరుణంలో భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ).. టీమ్ఇండియా హెడ్‌కోచ్ గౌతం గంభీర్‌తో పాటు చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్‌తో కీలక సమావేశం ఏర్పాటుచేసింది. బుధవారం రాయ్‌పూర్‌లో జరగాల్సిన రెండో వన్డేకు ముందు ఈ ఇద్దరితోనూ సమావేశమవనున్నట్టు బోర్డు వర్గాలు తెలిపాయి. ఏడాదికాలం వ్యవధిలో భారత టెస్టు జట్టుకు రెండు వైట్‌వాష్‌లు ఎదురవడం, డ్రెస్సింగ్ రూమ్‌లో విభేదాలకు తోడు సీనియర్లు రోహిత్, కోహ్లీతో గంభీర్ కమ్యూనికేషన్ గ్యాప్‌పై వదంతులు వ్యాపిస్తున్న వేళ ఈ సమావేశానికి ప్రాధాన్యత సంతరించుకుంది. బీసీసీఐ సెక్రటరీ దేవ్‌జిత్ సైకియా, సంయుక్త కార్యదర్శి ప్రభ్‌తేజ్ సింగ్ భాటియా ఈ మీటింగ్‌కు హాజరవనున్నారు. అయితే బీసీసీఐ అధ్యక్షుడు మిథున్ మన్హాస్ ఈ మీటింగ్‌కు హాజరవుతాడా? లేదా? అన్నదానిపై మాత్రం స్పష్టత లేదు. నిరుడు టీ20లకు వీడ్కోలు పలికిన రోహిత్, కోహ్లీ.. ఈ ఏడాది టెస్టులకూ గుడ్‌బై చెప్పారు. ఈ దిగ్గజాల రిటైర్మెంట్ వెనుక పరోక్షంగా గంభీర్ హస్తమున్నదని గతంలో పుకార్లు షికార్లు చేశాయి. అదీగాక ఒక్క ఫార్మాట్‌లోనే ఆడుతున్న రోకోతో గంభీర్‌కు విభేదాల కారణంగా డ్రెస్సింగ్ రూమ్‌లో వాతావరణం దెబ్బతింటున్నదన్న విమర్శలూ లేకపోలేదు. ఇది జట్టు ప్రదర్శనపై పడే ప్రభావం ఉండటంతో బీసీసీఐ తక్షణ చర్యలకు ఉపక్రమించినట్టు సమాచారం.



ఫిబ్రవరి 6, 2026న 'యుఫోరియా' రిలీజ్

బ్లాక్ బస్టర్ ఫిల్మ్ మేకర్ గుణ శేఖర్ రూపొందిస్తోన్న లేటెస్ట్ మూవీ 'యుఫోరియా'. నూతన నటీనటులతో గుణ శేఖర్ నేటి యూత్‌కి, ఫ్యామిలీ ఆడియెన్స్‌కి కనెక్ట్ అయ్యేలా వైవిధ్యమైన కాన్సెప్ట్‌తో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రంలో భూమిక చావ్లా, గౌతమ్ వాసుదేవ్ మీనన్, సారా అర్జున్, నాజర్, రోహిత్, విఘ్నేష్ గవిరెడ్డి, లిఖిత యలమంచలి, అడ్డాల పృధ్వీరాజ్, కల్ప లత, సాయి శ్రీనికా రెడ్డి, అశ్రిత వేముగంటి, మాథ్యూ వర్గీస్, ఆదర్శ్ బాలకృష్ణ, రవి ప్రకాష్, నవీనా రెడ్డి, లికిత్ నాయుడు వంటి వారు ముఖ్య పాత్రల్ని పోషించారు. ఇప్పటికే సినిమా నుంచి విడుదలైన గ్లింప్స్, ఫ్లై హై పాటకు సూపర్బ్ రెస్పాన్స్ వచ్చింది. తాజాగా కొత్త రిలీజ్ డేట్‌ను ప్రకటిస్తూనే టీజర్‌ను విడుదల చేశారు. టీజర్‌ను గమనిస్తే.. నేటి యూత్ డ్రగ్స్ మహమ్మారి వల్ల ఎలా పెడదారులు పడుతుందనే విషయాన్ని చూపిస్తూనే తల్లిదండ్రుల పెంపకం ఎలా ఉండాలనే విషయాన్ని భూమిక పాత్రతో పరిచయం చేశారు. టీజర్ చాలా ఇంట్రెస్టింగ్ గా ఉంది. యుఫోరియా చిత్రాన్ని ముందుగా ఈ ఏడాది క్రిస్మస్ సందర్భంగా డిసెంబర్ 25న విడుదల చేయాలని మేకర్స్ భావించారు. అయితే అనుకోకుండా చాలా సినిమాలు అదే రోజున రిలీజ్ అవుతున్నాయి. బాక్సాఫీస్ దగ్గర ఈ క్లాష్‌ను తగ్గించటానికి యుఫోరియా సినిమాను ఫిబ్రవరి 6, 2026న విడుదల చేయటానికి మేకర్స్ నిర్ణయించుకుని అధికారికంగా ప్రకటించారు. వైవిధ్యమైన కాన్సెప్ట్‌తో రాబోతున్న యుఫోరియాలో గుణ శేఖర్ అసలేం చూపించబోతున్నారో చూడటానికి అందరూ ఆసక్తిగా వెయిట్ చేస్తున్నారు.

'భర్త మహాశయులకు విజ్ఞప్తి' తొలి పాట విడుదలైంది...

మాస్ మహారాజా రవితేజ, కిషోర్ తిరుమల దర్శకత్వం వహిస్తున్న అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్ 'భర్త మహాశయులకు విజ్ఞప్తి'తో అలరించబోతున్నారు . SLV సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి ఈ చిత్రాన్ని హై ప్రొడక్షన్ వాల్యూస్ తో నిర్మిస్తున్నారు. జీ స్టూడియోస్ ఈ చిత్రాన్ని సమర్పిస్తోంది. ఇందులో రవితేజ సరసన ఆషికా రంగనాథ్ , డింపుల్ హయతి కథానాయికలుగా నటిస్తున్నారు. అద్భుతమైన టైటిల్ గ్లింప్స్ తర్వాత, మేకర్స్ ఇప్పుడు ఫుట్‌ట్యాపింగ్ ట్రాక్ బెల్లాబెల్లాతో మ్యూజిక్ ప్రమోషన్‌లను ప్రారంభించారు. మాస్‌ఆకట్టుకునే చార్ట్‌బస్టర్‌లను అందించడంలో పాపులరైన భీమ్స్ సిసిరోలియో, జానపద సంగీతంతో కూడిన ఫుట్‌ట్యాపింగ్ నంబర్‌తో ఆకట్టుకున్నారు. ఇన్‌స్ట్రుమెంటేషన్, విజువల్స్‌ను ఎలివేట్ చేసే సౌండ్‌స్కేప్‌ను క్రియేట్ చేసింది. ఇది ఇన్స్టంట్ గా హిట్ అయ్యింది. "స్పెయిన్ కే అందాలనిట్ట, అద్దిన ఓ పూలా బుట్టా...వీధుల్లో పోతుంటే అట్టా వార్తల్లోరాయాలి చిట్టా" అంటూ సురేష్ గంగుల రాసిన లిరిక్స్ లో వైబ్ అదిరిపోయింది. నకాష్ అజీజ్, రోహిణి సోర్రాట్ ఎనర్జిటిక్ వోకల్స్ తో జోష్‌ను తెచ్చారు. శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీ కట్టిపడేసింది. రవితేజ తన ట్రేడ్‌మార్క్ మాస్ మహారాజా స్వాగర్‌తో అదరగొట్టారు. రవితేజ, ఆషికా రంగనాథ్ ఆన్‌స్క్రీన్ కెమిస్ట్రీ రిఫ్రెషింగ్, ఎలక్ట్రిక్‌గా అనిపిస్తుంది. భర్త మహాశయులకు విజ్ఞప్తి సంగీత ప్రయాణానికి అద్భుతమైన ప్రారంభంగా నిలిచిన ఈ సాంగ్ జింతాక్ లీగ్‌లో మరో చార్ట్‌బస్టర్‌గా మారనుంది. టాప్ టెక్నికల్ టీం ఈ సినిమాకి పని చేస్తోంది. సినిమాటోగ్రఫీ ప్రసాద్ మురెళ్ల, జాతీయ అవార్డు గ్రహీత శ్రీకర్ ప్రసాద్ ఎడిటర్, ప్రొడక్షన్ డిజైనర్ ఏఎస్ ప్రకాష్. భర్త మహాశయులకు విజ్ఞప్తి 2026 సంక్రాంతికి విడుదల కానుంది.





ఘనంగా MB50 వేడుకలు

హాజరైన సినీ, రాజకీయ ప్రముఖులు

ప్రముఖ నటుడు, నిర్మాత, పద్మ శ్రీ డాక్టర్ ఎం. మోహన్ బాబు తన 50 ఏళ్ల సినీ ప్రయాణానికి సంబంధించిన కార్యక్రమంలో భారతీయ సినిమా, రాజకీయ ప్రముఖుల్ని ఒకే వేదికపైకి తీసుకు వచ్చారు. హైదరాబాద్‌లోని పార్క్ హయత్‌లో జరిగిన ఈ వేడుకలో తారలంతా సందడి చేశారు. సినీ ప్రముఖులు, రాజకీయ నేతలు, దిగ్గజ వ్యాపారవేత్తలు, సన్నిహితుల సమక్షంలో MB50 వేడుకలు ఘనంగా జరిగాయి. సూపర్ స్టార్ రజినీకాంత్ తో మోహన్ బాబుకు గత దశాబ్దాలుగా ఉన్న స్నేహం గురించి అందరికీ తెలిసిందే. ఆ ప్రేమకు, స్నేహానికి చిహ్నంగా MB50 వేడుకల్లో రజినీకాంత్ ప్రత్యేకంగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, భారత మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు, ఎందరో రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు. వీరందరూ కూడా మోహన్ బాబుకి శుభాకాంక్షలు తెలిపారు. మోహన్ బాబు కుమారుడు, డైనమిక్ స్టార్ విష్ణు మంచు ఈ కార్యక్రమాన్ని ఎంతో గ్రాండ్‌గా నిర్వహించారు. సినీ పరిశ్రమ నుంచి బ్రహ్మానందం, హరీష్ శంకర్, టీజీ విశ్వ ప్రసాద్, అల్లు అరవింద్, దిల్ రాజు, మైత్రి శశి, జయసుధ,నాని, నాజర్, ఆది సాయి కుమార్, సందీప్ కిషన్, వీకే నరేష్, గోపీచంద్, శ్రీకాంత్, శ్రీను వైట్ల, శ్రీకాంత్ ఓదెల వంటి వారు ఈ వేడుకలో పాల్గొన్నారు.



ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య

'ఎపిక్ - ఫస్ట్ సెమిస్టర్'

వైవిధ్యభరితమైన చిత్రాలతో ప్రేక్షకులను అలరిస్తున్న ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై ప్రొడక్షన్ నెం.32 గా రూపొందుతోన్న చిత్రానికి 'ఎపిక్ ఫస్ట్ సెమిస్టర్' అనే ఆసక్తికర టైటిల్ ను ఖరారు చేశారు. బేబీ వంటి సంచలన విజయం తరువాత ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య కలిసి నటిస్తున్న చిత్రమిది. '90s' వెబ్ సిరీస్‌తో అందరి మనసులు దోచుకున్న ఆదిత్య హాసన్, ఈ చిత్రంతో దర్శకుడిగా వెండితెరకు పరిచయమవుతున్నారు. హేషమ్ అబ్దుల్ వహాబ్ సంగీతం అందిస్తున్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ ఈ చిత్రాన్ని సమర్పిస్తోంది. ఛాయాగ్రాహకుడిగా అజీమ్ మహమ్మద్, కళా దర్శకుడిగా అవినాష్ కొల్లా వ్యవహరిస్తున్నారు. సోమవారం సాయంత్రం హైదరాబాద్ లోని ఆర్కే సినీప్లెక్స్ లో 'ఎపిక్ ఫస్ట్ సెమిస్టర్' టైటిల్ గ్లింప్స్ ఆవిష్కరణ వేడుక ఘనంగా జరిగింది. 'ఎపిక్' గ్లింప్స్ చిత్ర టైటిల్ కి తగ్గట్టుగానే అద్భుతంగా ఉంది. లండన్‌లో జరుగుతున్న విద్యార్థుల స్నాతకోత్సవం నేపథ్యంలో గ్లింప్స్ ప్రారంభమైంది. ఇందులో వైష్ణవి చైతన్య, తనకు కాబోయే భర్త ఎలా ఉండాలో మాట్లాడుతుంది. ఈ క్రమంలో ప్రజాకవి, గాయకుడు గద్దర్‌ను గుర్తు చేసే అవతారంలో కనిపించి ఆశ్చర్యపరుస్తారు ఆనంద్ దేవరకొండ. "శేఖర్ కమ్ముల సినిమాలో హీరో లాంటి అబ్బాయికి, సందీప్ రెడ్డి వంగా సినిమాలో హీరో లాంటి అమ్మాయికి మధ్య జరిగే ప్రేమ కథ" అనే సంభాషణ ఈ చిత్రం ఎంత వైవిధ్యంగా, ఎంత వినోదభరితంగా ఉండబోతుందో తెలిపింది. '90s' వెబ్ సిరీస్ లో రోహన్ పోషించిన ఆదిత్య పాత్ర ప్రేక్షకుల హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న విషయం తెలిసిందే. ఆ పాత్ర ప్రయాణాన్ని కొనసాగిస్తూ దర్శకుడు ఆదిత్య హాసన్ ఈ చిత్రాన్ని రూపొందిస్తుండటం విశేషం.

నెలరాజె..

'ద్రౌపది 2' నుంచి సాంగ్ రిలీజ్

నేతాజి ప్రొడక్షన్స్, జీఎం ఫిల్మ్ కార్పోరేషన్ బ్యానర్ల మీద రిచర్డ్ రిషి హీరోగా సోల చక్రవర్తి నిర్మిస్తున్న భారీ బడ్జెట్ చిత్రం 'ద్రౌపది 2'. ఈ మూవీని మోహన్. జి తెరకెక్కిస్తున్నారు.ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. త్వరలోనే అన్ని కార్యక్రమాల్ని పూర్తి చేసుకుని సినిమా రిలీజ్ డేట్‌ను ప్రకటించనున్నారు. ద్రౌపది పాత్రలోని రక్షణ చంద్రచూడన్ ఫస్ట్ లుక్‌ను మేకర్స్ రీసెంట్‌గానే విడుదల చేయగా సూపర్బ్ రెస్పాన్స్ వచ్చింది. తాజాగా ఈ సినిమా నుంచి 'నెలరాజె..' అనే పాటను మేకర్స్ విడుదల చేశారు. అమ్మాయి కాబోయే వరుడి మనసులో ఊహించుకుంటూ పాడే పాట అది. జిబ్రాన్ సంగీత సారథ్యం వహిస్తోన్న ఈ సినిమాలోని ఈ సాంగ్‌ను సామ్రాట్ రాయగా పద్మలత పాడారు.



Printed, Published and Owned by MOHAMMED AZIZ UR RAHAMAN, Printed at KRK PRINTERS, H.No. 2-3-703/7, Thirumalanagar Colony, Amberpet, Hyderabad, Telangana - 500013.
Published at H.No. 8-1-284/OU/521/7/9, OU Colony, Tolichowki, Golconda, Hyderabad, Telangana - 500008. Editor: FAZUL RAHAMAN MOHAMMED. 040-4390 2732, email: editor@prathipaksham.in, RNI No. APTEL/2007/19200